NEET - 2026
అన్ని కేటగిరీలలో
10 లోపు 7 ర్యాంకులు | 100 లోపు 45 ర్యాంకులు | 1000 లోపు 163 ర్యాంకులు
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

నారాయణ విద్యార్థుల్లో 33% మంది డాక్టర్లని దేశానికి అందిస్తున్న నారాయణ !
NEET - 2026
AIR 1 ARYAN GUPTA
AIR 9 GAURAV SINGH

శ్రీకాకుళం
: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

18-7-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 168 పేజీలు: 16 వెల: 6.50

47 YEARS OF EXCELLENCE
SRAMAYEVA JAYATHE
NARAYANA® EDUCATIONAL INSTITUTIONS
nLearn® Online learning app

NEET 2026లో తెలుగు రాష్ట్రాల నుండి 2135 వరకు డాక్టర్లను సృష్టించి

నారాయణ విద్యార్థులలో ప్రతి ముగ్గురిలో ఒకరిని డాక్టర్‌ని చేసి 33% మంది డాక్టర్లని దేశానికి అందిస్తున్న నారాయణ

ఆల్ ఇండియా అన్ని కేటగిరీలలో




ARYAN GUPTA
App. No. 260410023990
(CIP)

RANVEER KUMAR
App. No. 260410035204
nPrep (Gen EWS)

ADITYA SHARMA
App. No. 260410342685
nPrep (Gen EWS)

GAURAV SINGH
App. No. 260410079810
nPrep

ANUSHKA CHOUDHARY
App. No. 260410021314
nPrep (OBC-NCL)

ఓపెన్ కేటగిరీలో
ఆల్ ఇండియా టాప్ 10లో 2 ర్యాంకులు
ఆల్ ఇండియా టాప్ 50లో 10 ర్యాంకులు
ఆల్ ఇండియా టాప్ 100లో 18 ర్యాంకులు

nPrep : Narayana Digital Learning Programme
CIP : Coaching Integration Programme

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

## NEET 2026 ఓపెన్ కేటగిరీలో 500 లోపు టాప్ ర్యాంకులు

- AIR 15 Krish Gupta, App. No. 260411104787, nPrep
- AIR 16 Kartik Chaudhary, App. No. 260410189559, nPrep
- AIR 22 Harshil Gupta, App.No. 260410024522, nPrep
- AIR 30 Akshit K. Gaur, App.No. 260410850821, nPrep
- AIR 31 Prakhar Bansal, App.No. 260410156444, nPrep
- AIR 35 Sabyasachi Laskar, App.No. 260410945197, nPrep
- AIR 39 Ranveer Kumar, App.No. 260410035204, nPrep
- AIR 50 Arnav Jindal, App.No. 260410211081, nPrep
- AIR 56 Bhavika Gupta, App.No. 260410343476, nPrep
- AIR 58 Anushka Choudhary, App.No. 260410021314, nPrep
- AIR 71 Bhavyaa Gunwal, App.No. 260410001881, Classroom
- AIR 72 Krish Chauhan, App.No. 260410298589, nPrep
- AIR 76 Aditya Sharma, App.No. 260410342685, nPrep
- AIR 78 Thanth K Vijaybhai, App.No. 260410543156, nPrep
- AIR 79 Divit Jain, App.No. 260410146253, nPrep
- AIR 97 Vinayak Garg, App.No. 260410140823, nPrep
- AIR 125 Srinivasa Reddy. V, App.No. 260410246065, Classroom
- AIR 142 Chaithra Y, App.No. 260410013102, Classroom
- AIR 145 Nidhi Yadav., App.No. 260410255961, Classroom
- AIR 150 N Sai Shravya, App.No. 260411027019, Classroom
- AIR 188 R Jaswanth Ram., App.No. 260410271452, Classroom
- AIR 194 Lohith Kumar. Y, App.No. 260410511141, Classroom
- AIR 199 M B Vardhan Reddy., App.No. 260410262142, Classroom
- AIR 219 Shreya Kale., App.No. 260410028123, Classroom
- AIR 237 Tanush V, App.No. 260410280979, Classroom
- AIR 238 Eashan Jagdeep D, App.No. 260410100984, Classroom
- AIR 258 Nishita, App.No. 260410340507, Classroom
- AIR 316 S Rohith Raju. D, App.No. 260410723484, Classroom
- AIR 347 Vaibhav Jindal, App.No. 260411216433, nPrep
- AIR 357 Saisha Jain., App.No. 260410096340, Classroom
- AIR 371 Prashil Makwana., App.No. 260410346182, Classroom
- AIR 434 Guru Bala Akhil. A, App.No. 260411007179, Classroom
- AIR 486 M Yashika., App.No. 260410226839, Classroom

Disclaimer: Some students are featured more than once for securing both Open Category and Category ranks.

NEET 2026 ఆల్ ఇండియా అన్ని కేటగిరీలో టాప్ 10లో 7 ర్యాంకులు
NEET 2026 ఆల్ ఇండియా అన్ని కేటగిరీలో టాప్ 100లో 45 ర్యాంకులు
NEET 2026 ఆల్ ఇండియా అన్ని కేటగిరీలో టాప్ 1000లో 163 ర్యాంకులు

### NEET LONG TERM 2026-27 MERIT CONCESSION

| MARKS IN NEET-2026 | % ON CONCESSIONS | MARKS IN NEET-2026 | % ON CONCESSIONS |
|---|---|---|---|
| >370 | 90% | 330-339 | 40% |
| 360-369 | 75% | 320-329 | 30% |
| 350-359 | 60% | 300-319 | 20% |
| 340-349 | 50% | | |

nConnect Tech-enabled performance tracking

NEET LONGTERM 1st BATCH STARTS FROM 20-07-2026

#YourDreamsAreOurDreams
Toll Free: 1800 102 3344
www.narayanagroup.com

47 YEARS OF EXCELLENCE

SRAMAYEVA JAYATHE

NARAYANA®
EDUCATIONAL INSTITUTIONS

nLearn® Online learning app

# NEET-2026 ఫలితాల్లో 600 ఆపైన మార్కులు సాధించిన నారాయణ విద్యార్థులు




MARKS 715, 705, 705, 705, 700, 700

MARKS 700, 700, 700, 695, 695, 695

MARKS 695, 695, 695, 695, 695, 690

MARKS 690, 688, 688, 687, 685, 685

MARKS 685, 683, 681, 681, 681, 680, 676, 675, 672, 670, 669, 668

MARKS 667, 667, 666, 666, 665, 665, 665, 662, 661, 659, 658, 657

MARKS 657, 656, 654, 653, 652, 650, 650, 650, 648, 648, 647, 646

MARKS 646, 646, 646, 646, 646, 644, 643, 643, 643, 642, 642, 642

MARKS 641, 640, 640, 640, 639, 639, 638, 638, 637, 637, 637, 637

MARKS 637, 637, 637, 636, 636, 636, 635, 634, 633, 633, 632, 632

MARKS 632, 631, 630, 629, 629, 629, 628, 628, 627, 627, 627, 626

MARKS 626, 625, 625, 625, 625, 625, 624, 624, 624, 624, 622, 622

MARKS 622, 622, 622, 622, 622, 622, 621, 621, 621, 621, 621, 620

MARKS 619, 619, 619, 619, 618, 618, 618, 618, 618, 617, 617, 617

MARKS 617, 616, 615, 615, 615, 615, 614, 614, 614, 614, 613, 612

MARKS 612, 611, 611, 611, 610, 610, 610, 610, 610, 610, 609, 609

MARKS 609, 609, 608, 607, 607, 607, 605, 605, 604, 604, 604, 604

MARKS 604, 604, 604, 604, 604, 603, 603, 603, 602, 602, 601, 601

MARKS 601, 600, 600, 600, 600, 600

And Many More...

CIP : Coaching Integration Programme

nPrep : Narayana Digital Learning Programme

## EXTRAORDINARY PERFORMANCE FROM LONG TERM - VAIDYA 2025-26

| STUDENT NAME | NEET-2025 MARKS | NEET-2026 MARKS | MARKS DIFF | STUDENT NAME | NEET-2025 MARKS | NEET-2026 MARKS | MARKS DIFF |
|---|---|---|---|---|---|---|---|
| SHRIPARNA KADAM | 130 | 527 | 397 | UTTAKALLA SIRISHA | 242 | 521 | 279 |
| BHUKYA VASINI | 144 | 474 | 330 | ABDULLA SHAIK | 194 | 473 | 279 |
| JALTHARU PRANITHA | 145 | 473 | 328 | BATTULA MADHURI CH | 180 | 452 | 272 |
| KANUMURI VARUN TEJA | 143 | 465 | 322 | LIKHITHA SREE K | 214 | 485 | 271 |
| AKSHITHA | 143 | 459 | 316 | CHITTEM VENNELA | 162 | 433 | 271 |
| SINGANAMALA HARISH | 113 | 422 | 309 | G H RAMASWAMY NAI | 165 | 435 | 270 |
| SINDHU DORNADHULA | 158 | 465 | 307 | KOLEPAKA SMITHA | 155 | 424 | 269 |
| SOWMYA SREE PRATHAKOTA | 120 | 417 | 297 | SIVAKARTHIKEYAN I | 222 | 487 | 265 |
| YUVASRI V | 134 | 426 | 292 | MANNE DHANALAKSHMI | 162 | 425 | 263 |
| KARTHIK M | 154 | 444 | 290 | THARUNI NEELOTPALA K | 200 | 461 | 261 |
| TANISHA MANDLOI | 125 | 409 | 284 | KUMMARI AKHILA | 170 | 428 | 268 |

SCAN QR FOR ADMISSIONS

nConnect Tech-enabled performance tracking

## ADMISSIONS ARE IN PROGRESS
### FOR ALL COURSES 2026-27
JEE (MAIN+ADV.) | NEET | FOUNDATION | BOARDS

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

As per the information received at the time of publication

#YourDreamsAreOurDreams

Toll Free: 1800 102 3344 | www.narayanagroup.com

**Marks improvement in Long-term Students**

| Student Name | NEET 25 (Marks) | Re-NEET 26 (Marks) | Increase in marks |
|---|---|---|---|
| GOLLA SREESANTH | 170 | 557 | 387 |
| EDIGA AKSHITHA | 204 | 620 | 416 |
| J CHARAN KUMAR | 200 | 525 | 325 |
| J RAJ KRISHNA | 224 | 583 | 359 |



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital



Sri Chaitanya

NEET-LONG TERM

VAIDYAH 2027

ADMISSIONS OPEN



Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

18-7-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 168 పేజీలు: 16 వెల: 6.50







ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజ్



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

18-7-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 168 పేజీలు: 16 వెల: 6.50


విజయవాడ జిజిహెచ్‌లో కోవిడ్ ప్రత్యేక వార్డు 6లో

సాంస్కృతిక ప్రతిపాదనలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్: మంత్రి దుర్గేష్

# కూత పెట్టిన తొలి హైడ్రోజన్ రైలు

## హర్యానాలోని జింద్‌లో జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ

## పచ్చదనం పరిరక్షణ కోసం రైల్వేలో ఇది చరిత్రాత్మకం: ప్రధాని

## జపాన్, చైనా, అమెరికా తర్వాత భారత్‌లోనే హైడ్రోజన్ రైలు

**చండీగఢ్,జులై 17:** దేశంలోనే మొట్టమొదటి హైడ్రోజన్ పవర్డ్ రైలును ప్రధాని మోడీ శుక్రవారం హర్యానాలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు హర్యాలోని జింద్, సోనిపట్ మధ్య (89 కి.మీ) నడవనుంది. పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనాన్ని కాపాడుకోవడానికి రైల్వే వ్యవస్థలో ఇది ఒక చరిత్రాత్మక ముందడుగు అని ఈ సందర్భంగా ప్రధాని మోడీ అన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో దీన్ని తయారు చేయడం దేశ గర్వకారణమని >>6



శుక్రవారం హర్యానాలోని జింద్‌లో తొలి హైడ్రోజన్ రైలుకు జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

# దక్షిణాదిలో నం.1 రాష్ట్రంగా ఏపి

## మంగళగిరి అమృత్ భారత్ స్టేషన్ ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్

## వర్చువల్‌గా 75 స్టేషన్లను ప్రారంభించిన ప్రధాని మోడీ

**విజయవాడ,జులై 17,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ అభివృద్ధిలో రైల్వేలది కీలకపాత్ర అని, రైల్వే స్టేషన్ల ద్వారా ఆర్థికాభివృద్ధి జరగాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంకింద12.56 కోట్ల వ్యయంతో ఆధునీకరించిన మంగళగిరి రైల్వేస్టేషన్‌ను ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. రైల్వేస్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్రగ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల >>6



శుక్రవారం కమ్యూనికేషన్ అధికారులతో మాట్లాడుతున్న సిఇసి జ్ఞానేశ్ కుమార్

# 'సర్'తో పెరిగిన ఓట్ల శాతం

## బెంగాల్‌లో అత్యధికంగా 93.7% పోలింగ్

## మీనాక్షి నటరాజన్ నామినేషన్ నిర్ణయం ఆర్వోదే

## 'సర్' తర్వాత సిఎం రేవంత్‌కు రెండు ఓట్లుండవు

## మీడియా, కమ్యూనికేషన్ అధికారుల మీట్‌లో సిఇసి జ్ఞానేశ్ కుమార్

**హైదరాబాద్,జులై 17: ప్రభాతవార్త, ప్రధానప్రతినిధి:** దేశంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగేందుకు ఈప్రక్రియలో భాగస్వాములందరికీ కీలక బాధ్యతలుంటాయని ఎన్నికల కమిషన్ అందరినీ సమన్వయం చేసుకుంటూ సజావుగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు నిరంతరం కృషిచేస్తుందని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలోని ఎన్నికల సంఘం కార్యాలయంలో దేశవ్యాప్తంగా మీడియా, కమ్యూనికేషన్ అధికారులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన అనేక విషయాలను వెల్లడించారు. ఎన్నికలసంఘం ప్రతి ఒక్క కార్యాచరణ కూడా రాజ్యాంగానికి లోబడి ఉంటుందని, ఎన్నికల చట్టాలు, అందుకు సంబంధించిన మార్గదర్శకాలను ఎప్పటికప్పుడు పారదర్శకంగా జారీచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు, అభ్యర్థుల్లో అవగాహన పెంచేందుకుగాను >>6

# ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామికవేత్త





శుక్రవారం నరసరావుపేటలో జరిగిన రుణమేళాలో చెక్కులు పంపిణీ చేస్తున్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, సిఎం చంద్రబాబు తదితరులు

## వికసిత్ భారత్ ఎన్డీయే లక్ష్యం

## సంక్షోభంలో ఉన్న రాష్ట్రానికి సహకరిస్తున్నాం: కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్

## ప్రజల వద్దకే రుణాలు అసాధారణం: సిఎం చంద్రబాబు

## వివిధ వర్గాలకు రూ.3,216 కోట్ల రుణాలు పంపిణీ

**నరసరావుపేట, జులై 17 ప్రభాతవార్త :** ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం నరసరావుపేటలో భారీ రుణమేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ప్రజల వద్దకేవెళ్లి రుణాలు అందించటం గర్వకారణమని, బ్యాంకులు రుణాలిచ్చే సంస్థలేకాదని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములన్నారు. రైతు భవిష్యత్తు మార్చడానికి, యువత కలలు నెరవేర్చడానికి, పారిశ్రామికవేత్తల లక్ష్యం నెరవేరడానికి రుణాలు ఎంతో ఉపయోగపడతాయని వ్యాఖ్యానించారు. గత వైసీపీ పాలనంతా సమస్యల సుడిగుండమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రానికి తిప్పలు తెచ్చిందని, కూటమి అధికారంలోకి వచ్చాకే ఆ రుణాల్ని కేంద్ర సహకారంతో రీషెడ్యూలుచేసి రూ.1,538 కోట్లు ఆదా చేశామని అన్నారు. పలనాడు జిల్లా నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక శాఖ, ప్రభుత్వ రంగ బ్యాంకులు సంయుక్తంగా నిర్వహించిన మెగా రుణమేళా కార్యక్రమానికి (క్రెడిట్ అవుట్ రీచ్) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పలనాడు జిల్లాలో 1,03,246మంది లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలను అందజేశారు.ఇందులో భాగంగా 15వేల మంది డ్వాక్రా మహిళలకు,13,355 మంది పారిశ్రామికవేత్తలకురుణాలు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'పారిశ్రామికవేత్తలుగా మారడానికి పల్నాడు చిరునామా కావాలి. పలనాడు పౌరుషానికి శక్తివంతమైన ఆయుధం ఇస్తున్నాం. క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహిస్తున్న అందరికీ అభినందనలు. రైతులు, విద్యార్థులు, డ్వాక్రా సంఘాల మహిళలు ఇలా అర్హులైన వారందరికీ రుణం అందించటమే లక్ష్యం.మహిళా సాధికారతకు ఈ క్రెడిట్ అవుట్ రీచ్ ద్వారా >>6



# 'తల్లికి వందన'ం 22న ఖాతాల్లో జమ

## 1 నుంచి ఇంటర్ దాకా 67,47,190 మంది విద్యార్థులకు లబ్ధి

## గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్వాడీలకూ వర్తింపు: మంత్రి లోకేష్

**విజయవాడ.జులై 17,ప్రభాతవార్తప్రతినిధి:** తల్లికి వందనం అర్హుల వివరాలు మనమిత్ర, లీప్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చునని విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ తెలిపారు.ఒకటవ తరగతి నుంచి ఇంటర్ వరకూ 67,47,190 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని వివరించారు.తల్లికి వందనం నిధులు 22వ తేదీ నుంచి తల్లుల ఖాతాల్లో జమ చేసేలా ప్రభుత్వం జారీ చేసిన జీవోను విద్యామంత్రి నారా లోకేష్ విడుదల చేసారు.చదువుకునే ప్రతి చిన్నారికి తల్లికి వందనం పథకం అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టంచేశారు. ఏ మంచి పని చేపట్టాలన్నా తల్లిని తల చుకుని ప్రారంభిస్తారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.పిల్లల బంగారు భవిష్యత్తుకు భరోసానిచ్చేందుకు విద్యాశాఖను చేపట్టిన నారా లోకేష్..పిల్లల చదువులకు మూలధనంగా అందించే ఆర్థిక సాయం పథకానికి తల్లికి వందనంగా నామకరణం చేశారు. చదివే పిల్లలు అందరికీ వారి తల్లుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని ఎన్నికలకు ముందు యువగళంపాదయాత్రలో ఇచ్చిన మాట తూచా తప్పకుండా అమలుచేశారు. రెండో ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే తల్లికి వందనం నిధులు 22వ తేదీ నుంచి తల్లుల ఖాతాల్లో జమ చేసేలా జీవో విడుదల చేశారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రూపొందించేందుకు లోకేష్ ఒక బృహత్తర యజ్ఞం చేపట్టారు. తల్లికి వందనం దేశంలోనే విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, అతి ఎక్కువ మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చే పథకంగా నిలుస్తోంది. ఎటువంటి ఆంక్షల్లేకుండా..పిల్లలను చదివించడమే అర్హతగా రూపొందించిన తల్లికి వందనం పథకం నిధులు ఈనెల 22వతేదీ నుంచి 24వరకు తల్లుల ఖాతాలకు జమ అయ్యేలా ఏర్పాట్లు చేశారు. వరసగా రెండో ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే నిధులు విడుదల చేయడం పిల్లల >>6



# బ్రిటన్ కొత్త ప్రధానిగా ఆండీ బర్న్‌హామ్ ఎన్నిక

## 59వ పిఎంగా 20న బాధ్యతల స్వీకారం

**లండన్,జులై 17:** బ్రిటన్ అధికార లేబర్ పార్టీకి కొత్త నాయకుడిగా ఆండీబర్న్‌హామ్ ఎన్నికయ్యారు. దీంతో ఆయనసోమవారం అధికారికంగా యునైటెడ్ కింగ్‌డమ్ 59వ ప్రధానమంత్రిగా బాధ్య తలు చేపట్టనున్నారు. లండన్‌లో నిర్వహించిన లేబర్ పార్టీ ప్రత్యేకసమావేశంలో పార్టీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్‌పర్సన్ షబానా మహ్మూద్ అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా షబానా మహ్మూద్ మాట్లాడుతూ నామినేషన్ దాఖలు చేసిన ఎంపీ ఒక్కరే ఉన్నారు. అందువల్ల ఈ ఎన్నికలో ఎలాంటి ఉత్కంఠ నెలకొనలేదని వ్యాఖ్యానించారు. సోమవారం >>6

# రొయ్యల మేత ధరలు తగ్గించండి..

## పొగాకు రైతులను వెంటనే ఆదుకోండి: కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై 17,ప్రభాతవార్తప్రతినిధి:** రొయ్యల మేత తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలను స్థిరీకరించేందుకు కేంద్రం విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు. రొయ్యల మేతకు వినియోగించే ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరగటం ఆక్వా సాగుపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కారణంగా సముద్ర ఉత్పత్తుల ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడుతోందని స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం నిర్మలా సీతారామన్‌ను సీఎం చంద్రబాబు మర్యాదపూర్వకంగా తన ఇంటికి వచ్చినప్పుడు ఘనస్వాగతం పలికారు. ఈ క్రమంలోనే అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకొచ్చారు. లక్షలాది మంది రైతులు, కార్మికులు, ప్రాసెసింగ్ కేంద్రాలు, ఎగుమతి దారులు, హేచరీలు, మేత తయారీ దారులు ఇతర అనుబంధ రంగాలకు ఆక్వా పరిశ్రమ ఉపాధి కల్పిస్తోందని సీఎం వివరించారు. మేత లభ్యతలో చిన్న అంతరాయం కూడా ఆక్వా రైతుల మనుగడ, ఎగుమతులపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతోందని తెలిపారు. రొయ్య మేత తయారీదారుల >>6



# నేడు నింగిలోకి విక్రమ్-1రాకెట్

## ఉదయం 6 గంటల నుంచి కౌంట్ డౌన్

**సూళ్లూరుపేట, జులై 17 ప్రభాతవార్త :** ప్రథమంగా ఇస్రో, స్వదేశీ ప్రైవేట్ కీలక భాగస్వామ్యతో రూపొందించిన విక్రమ్ వన్ రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. శనివారం ఉదయం 6 గంటలకు కౌంట్ డౌన్ మొదలుపెట్టి 11గంటల 30నిమిషాలకు రాకెట్ను నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. శ్రీహరికోటలోని ప్రథమ లాంచ్‌ప్యాడ్ నుంచి ఈ ప్రయోగం జరుగునున్నది. చిన్నపాటి రాకెట్ కావడంతో కేవలం ఐదున్నర గంటల కౌంట్ డౌన్‌తో ఈ ప్రయోగాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఇస్రోశాస్త్రవేత్తలు పూర్తిచేశారు. హైదరాబాదుకు చెందిన స్పేస్ టెక్‌స్టార్ట్ అప్ సమస్థ రూపొందించిన విక్రమ్1 అనే ఈ రాకెట్ భారత అంతరిక్ష పితామహుడు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ జ్ఞాపకార్థం విక్రమ్ అని పేరు పెట్టారు. ఈ చారిత్రత్మకమైన ప్రయోగానికి మిషన్ ఆగమన్ అనే నామకరణం చేశారు. విక్రమ్ రాకెట్ 24మీటర్ల ఎత్తు గల మల్టీ స్టేజ్‌లు కలిగి ఉన్న రాకెట్.రాకెట్ బరువును తగ్గించి,ఎక్కువ బరువును మోసుకెళ్లే విధంగా ఆల్ కార్బన్ కాంపోజిట్ నిర్మాణంతో ఈ రాకెట్ ను తయారు చేశారు.ఈ రాకెట్ ప్రయోగంలో నాలుగు దశలు ఉంటాయి మూడుదశల్లో ఘన ఇంధనం నాలుగో దశలో కక్ష్యను కచ్చితంగా సర్దుబాటు చేయడం కోసం హైపర్ గోలిక్ ద్రవ ఇంధనాన్ని ఉపయోగిస్తారు. ఈ రాకెట్‌లో త్రీ డి ప్రింటెడ్ ఇంజన్లు ఉపయోగించడంతో ఇది 350 కేజీల బరువు గల చిన్న ఉపగ్రహాన్ని భూమికి 450కిలో మీటర్ల ఎత్తులో గల లియో ఆర్బిట్‌లోకి లేదా 250 కిలో మీటర్ల దూరంలోని సూర్య సమకాలిన కక్షలోనికి ప్రవేశ పెట్టేందుకువీలుగా ఈ రాకెట్ను రూపకల్పన చేశారు.ఈ రాకెట్ ద్వారా ఒకే ప్రయోగంలో బహుళ ఉపగ్రహాలు వేర్వేరు కక్షలోకి ప్రవేశపెట్టే సామర్థంతో ఈ రాకెట్ పనిచేస్తుంది.

# 26న రాష్ట్ర పండుగగా ప్రగడ కోటయ్య జయంతి



ప్రగడ కోటయ్య(ఫైల్)

**విజయవాడ,జులై 17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాబంధు, రాష్ట్ర చేనేత రంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన ప్రగడ కోటయ్య జయంతిని ఇకపై రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నారు. ఈ మేరకు కూటమి ప్రభు త్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్రంలో చేనేత రంగ పటిష్టత ప్రగడ కోటయ్య ఆది నుంచి అలుపెరగని కృషి చేశారు. స్వాతంత్రం రాకముందు, వచ్చిన తరవాత రాష్ట్రంలో నేతన్న జీవన ప్రమా ణాలు మెరుగుపరచడానికి, నూలు సరఫరాకు ఉద్యమాలు నడిపిన చరిత్ర ప్రగడ కోటయ్యది. 1950 ఏప్రిల్ 16 నుంచి జూన్ 30వరకు కోటయ్య సత్యాగ్రహం నిర్వహించారు. పదివేల మంది చేనేత కార్మికులు ఈ సత్యాగ్రహంలో పాల్గొన్నారు.దీంతో ఆనాటి కేంద్రప్రభుత్వం దిగి వచ్చి, ప్రగడ కోటయ్య డిమాండ్లకు అంగీకారం తెలపడంతో 75రోజుల పాటు సాగిన సత్యగ్రహం ఉద్యమాన్ని కోటయ్య విరమించారు. నేతన్నలకు మెరుగైన జీవనం అందించడానికి కోటయ్య జైలు జీవితం సైతం అను భవించారు. నెల్లూరు, చీరాల,రాజమండ్రిలో సహకార నూలు మిల్లుల ఏర్పాటుకు కృషి చేశారు. >>6





# రాజ్యాంగ సవరణ బిల్లుకు బ్రేక్

## ● ప్రభుత్వ ప్రతినిధుల క్రిమినల్ కేసుల వ్యవహారంపై బిల్లు ● వర్షాకాలం సమావేశాల నుంచి మినహాయింపు! ● జెపిసి నివేదిక ఆలస్యమయ్యే అవకాశం

**న్యూఢిల్లీ,జులై 17:** దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు2025కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. రాబోయే వర్షాకాల సమావేశాల్లో ఈ వివాదాస్పద బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టకూడదని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది. బిల్లుపై అధ్యయనం చేస్తున్న సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) తన నివేదిక సమర్పణకు మరికొంత సమయం కావాలని కోరడంతో ఈ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ అనెక్స్‌లో బిజెపి ఎంపీ, జెపిసి ఛైర్‌పర్సన్ అపరాజిత సారంగి అధ్యక్షతన శుక్రవారం కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 130వ రాజ్యాంగ సవరణ బిల్లు2025పై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలు, న్యాయపరమైన చిక్కులు, రాజ్యాంగపరమైన అంశాలను పరిశీలించేందుకు మరింత సమయం అవసరమని కమిటీ అభిప్రాయపడింది. దీంతో అదనపు సమయం కోసం కేంద్రాన్ని కోరింది. ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసులు, అరెస్టుల అంశానికి సంబంధించి కేంద్రం ఈ బిల్లును తీసుకొచ్చింది. బిల్లు ప్రకారం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు వంటి ప్రజాప్రతినిధులు 30 రోజుల పాటు జైలులో ఉండి బెయిల్ పొందలేని పరిస్థితి ఏర్పడితే పదవులు కోల్పోయే విధంగా నిబంధనలు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదన దేశవ్యాప్తంగా రాజకీయవర్గాల్లో తీవ్రచర్చకు కారణమైంది. ప్రతిపక్షాలు ఈబిల్లును తీవ్రంగా వ్యతిరేకించగా అధికార పక్షం మాత్రం పాలనలో పారదర్శకత, నైతికత పెంచేందుకు ఈ మార్పులు అవసరమని వాదిస్తోంది. 130వ సవరణ బిల్లుపై ఏర్పాటైన జెపిసి ఇటీవల సభ్యులకు పంపిణీ చేసిన తన ముసాయిదా నివేదికలో ఐదు సిఫారసులు చేసింది.శుక్రవారం ఒక్కో సిఫారసుపై కమిటీ విడివిడిగా ఓటింగ్ నిర్వహిస్తున్న సమయంలో మరిన్ని సంప్రదింపులు, సభ్యుల మధ్య చర్చ అవసరమని నిర్ణయించారు. ముసాయిదా ఆమోదాన్ని వాయిదా వేయాలని నిర్ణయించడంతో మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ,ఎన్‌సిపి శరద్‌పవార్‌పార్టీ ఎంపి సుప్రియా సూలే తాము సమర్పించిన అసమ్మతి లేఖలను వెనక్కి తీసుకున్నారు.

## బే సిటీ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ

# ప్రణాళిక రూపొందించాలి

- ప్రభుత్వ, ప్రైవేటు భూముల వివరాలతో పక్కా డేటాబేస్ సిద్ధం చేయాలి
- వీఎంఆర్డీఏ, రెవెన్యూ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్



విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త : విశాఖ ఎకనమిక్ రీజియన్ లో భాగంగా అభివృద్ధి చేయనున్న ప్రతిష్ఠాత్మక బే సిటీ ప్రాజెక్టుకు సంబంధించి భూ వినియోగం, ల్యాండ్ పార్సెల్‌ల గుర్తింపు, మౌలిక వసతులు, పెట్టుబడులు, పర్యాటకం, వ్యూహాత్మక కారిడార్లు (తరువాయి 8వ పేజీలో)

## విశాఖ దక్షిణంలో

# ఒక నెల.. ఒక నియోజకవర్గం

### గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

### 64 అర్జీలు స్వీకరణ




విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త : రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సూర్యబాగ్ సౌత్ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన "వన్ మంత్-వన్ కాన్స్టెన్సీ-ఫోర్ విజిట్స్" కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారుల సమక్షంలో నియోజకవర్గ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. నాలుగు వారాల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీల్లో ప్రధానంగా పెన్షన్లు, గృహాల కోసం దరఖాస్తులు ఉన్నాయని చెప్పారు. అందిన ప్రతి సమస్యను పరిష్కరించేలా కార్యాచరణ సిద్ధం చేశామని పేర్కొన్నారు. హౌసింగ్ దరఖాస్తులను పరిశీలించి అర్హులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. జాయింట్ కలెక్టర్, జి. విద్యాధరి మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన రెవెన్యూ గ్రీవెన్స్‌లో దక్షిణ నియోజకవర్గానికి సంబంధించిన 64 దరఖాస్తులు అందాయని తెలిపారు. వినతులపై వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. రాబోయే మూడు శుక్రవారాలు కూడా ఇదే విధంగా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తామని వెల్లడించారు. ఒకే సమస్యపై ప్రజలు పదేపదే కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేకుండా శాశ్వత పరిష్కారం అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ దిలీప్ చక్రవర్తి, ఎమ్మార్వో లచ్చుపాత్రుడు, జోనల్ కమిషనర్ ఎం. మల్లయ్య నాయుడు, రెవెన్యూ శాఖతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అవగాహన కల్పించేలా

# యువగళం యాంటీ డ్రగ్ థీమ్ పార్క్

### ఆగస్టు నెలాఖరికి పార్కు సిద్ధం చేయాలి

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త : మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, యువత ను చైతన్యవంతం చేసేలా ప్రపంచంలోనే మొదటిసారిగా విశాఖ సెంట్రల్ పార్క్ ఆవరణలో నిర్మిస్తున్న యువగళం యాంటీ డ్రగ్ థీమ్ పార్క్ అందరికి అవగాహన కల్పించేలా తీర్చిదిద్దాలని వి ఎంఆర్ డి ఎ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం వి ఎం ఆర్ డి ఎ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ తో కలిసి సెంట్రల్ పార్క్ ఆవరణలో నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారిన పడకుండా వారిని సన్మార్గం పయనించేలా యువగళం యాంటీ డ్రగ్ థీమ్ పార్క్ వినోదం ఆహ్లాదంతో పాటు అవగాహన కలిగించేలా ఆకర్షణీయమైన రీతిలో పార్కు ను సిద్ధం చేయాలని సూచించారు. ఈ పార్కు విశాఖనగరంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా ఉండాలని సూచించారు. ఆకర్షణీయమైన ప్రవేశమార్గం, సంగీతం వచ్చే మెట్లు, ఎల్ ఈ డి దీపాలతో వినూత్నమైన విధంగా పార్కు అన్ని వర్గాల వారి ఆదరణ పొందేలా ఆగస్టు నెలాఖరు నాటికి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. కార్యక్రమంలో మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్, ఓఎస్ డి శ్రీ కృష్ణ నాయక్, ఈ ఈ రామరాజు గారు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బంగాళాఖాతంలో

# అల్పపీడనం

### ఉత్తరాంధ్రకు ఐదు రోజుల వర్ష హెచ్చరిక





విశాఖపట్నం, జులై 17 ప్రభాత వార్త : వాయువ్య బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఉత్తరాంధ్రలో వాతా వరణం మారనున్నట్లు విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ప్రస్తుతం ఈ అల్పపీడ నం ఉత్తర ఒడిశా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతంలో కొనసాగుతోం దని అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో రానున్న 24 గంటల్లో ఒడిశాలో ఒకటి, రెండు చోట్ల... ఉత్తర కోస్తాంధ్రలో కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అలాగే కోస్తాంధ్రలో శుక్ర,, శనివారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కురిసే అవకాశముండగా. ఆదివారం నుంచి రానున్న ఐదు రోజుల పాటు వర్షాలు కొనసాగే సూచనలు ఉన్నాయని వెల్లడించారు. మరోవైపు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మత్స్యకారులు ఒడిశా తీరం వైపు వేటకు వెళ్లవద్దని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## హఠాత్తుగా చెలరేగిన మంటలు..

# ఆందోళన చెందిన గ్రామస్తులు..

### అదుపు చేసిన అధికారులు, సంస్థ ప్రతినిధులు.!





నక్కపల్లి రూరల్ /అడ్డు రోడ్డు/ ప్రభాతవార్త : కొండనాలుకు మందేస్తే.. ఉన్న నాలిక ఉడిపోయింది.. అన్న చందంగా శుక్రవారం మండలంలోని డిఎల్ పురం సమీపంలో ఆర్సెల్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ అభివృద్ధి పనుల్లో భాగంగా భూసేకరణలో తొలగించిన చెట్లకు అగ్గిపెట్టె సమయంలో చోటు చేసుకుంది. అభివృద్ధి పనుల్లో భాగంగా సిబ్బంది చెట్ల కొమ్మలను తగలబెట్టాలని ఉద్దేశ్యముతో డియల్ పురం సమీ పంలో పనులు జరుగుతున్న ప్రదేశంలో అగ్గిపెట్టగా ఆ సమయంలో వీచిన విపరీతమైన గాలులకు మంటలు ఒక్కసారిగా వ్యాపించాయి. వ్యాపించిన మంటలను గుర్తించిన సంఘటనా స్థలంలో ఉన్న స్టీల్ ప్లాంట్ సిబ్బంది అదుపు చేసేందుకు సిద్ధమయ్యారు. ఎప్పటికీ మంటలు అదుపు లోకి రాకపోవడంతో ఈ పరిస్థితి గమనించిన ఇటు డిఎల్ పురం నుంచి అటు బోయపాడు వరకు ఉన్న గ్రామాల (తరువాయి 8వ పేజీలో)

# ఫణిగిరి అక్రమ మైనింగ్‌పై బొడ్డేడ ధ్వజం

### కూటమి నేతల మైనింగ్ మాఫియాతో అన్నీ కలుషితం



అనకాపల్లి, జూలై 17, ప్రభాతవార్త : కూటమి నేతలు, వారి అనుయాయులు పంచదార్ల పుణ్య భూమినీ వదలడం లేదని, అక్కడ కూడా కొండల్ని తవ్వేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ శుక్రవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. మునగపాక పార్టీ కార్యాలయంలో జగనన్న 2.0 సూపర్ యాప్ ను ఆయన ఆవిష్కరించిన అనంతరం బొడ్డేడ మాట్లాడుతూ పంచదార్ల పుణ్యక్షేత్రం (ఫణిగిరి) పర్వతాన్ని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఆయన అనుచరుడు విజయ్ చేరబట్టారని ఆరోపించారు. ఈ అక్రమ మైనింగ్ కు ప్రభ్యత్వ పెద్దలే సహకరిస్తున్నారని, ఎంతో పవిత్రమైన, భక్తుల నమ్మకానికి నిలువెత్తు రూపమైన ఆ ఐదు ధారల నీరు కూటమి నేతల అక్రమ మైనింగ్ రాక్షసత్వానికి బలైపోయిం దన్నారు. ఒకప్పుడు జీవనాడుల్లా స్వచ్ఛంగా ప్రవహించిన ఆ పుణ్య జలాలు అక్రమ మైనింగ్, దోపిడీ, రసాయనాల మిశ్రమంతో పూర్తిగా కలుషితమవడం ప్రతి ఒక్కరి గుండెను పిండేస్తోందన్నారు. ప్రకృతి ప్రసాదించిన పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ ఘోరానికి వ్యతిరేకంగా ప్రభుత్వ మాజీ విప్, యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ సారధ్యంలో అనకాపల్లి జిల్లా వైసీపీ కార్యకర్తలంతా ఐకమత్యంతో పంచదార్ల పరిరక్షణకు ఒక కార్యాచరణ కూడా చేపట్టాలని నిర్ణయించారు.

# 'గ్రేటర్'లో సీఎంహెచ్ఓ కుర్చీపై ప్రతిష్టంభన..!

- బదిలీ ఉత్తర్వులు వచ్చినా బాధ్యతలు వీడని నరేష్ కుమార్..
- కొత్త సీఎంహెచ్ఓకు జాయినింగ్ నిరాకరణ..?
- ప్రజారోగ్య శాఖలో కలకలం



(ప్రభాతవార్త -విశాఖపట్నం) జీవీఎంసీ ప్రజారోగ్య విభాగంలో ప్రధాన వైద్య ఆరోగ్య అధికారి (సీఎంహెచ్ఓ) పదవిని చుట్టుముట్టిన పరిణామాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. శ్రీకాకుళం జిల్లాకు బదిలీ ఉత్తర్వులు జారీ అయినప్పటికీ ప్రస్తుత సీఎంహెచ్ఓ డాక్టర్ ఈ.ఎన్.వి. నరేష్ కుమార్ ఇప్పటికీ ఆ పదవిలోనే కొనసాగుతుండగా, ఆయన స్థానంలో పార్వతీపురం నుంచి బదిలీపై వచ్చిన డాక్టర్ భాస్కరరావును విధుల్లో చేర్చకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. డాక్టర్ భాస్కరరావు శుక్రవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌తో పాటు జీవీఎంసీ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్‌ను కలిసి తనకు బాధ్యతలు అప్పగించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది. అయితే ఇప్పటివరకు ఆయనకు సీఎంహెచ్ఓగా జాయినింగ్ ఇవ్వలేదని సమాచారం. డాక్టర్ నరేష్ కుమార్ గత ఐదేళ్లుగా జీవీఎంసీ ప్రజా రోగ్య శాఖలో కొనసాగుతున్నారు. ఇటీవల ప్రభుత్వం ఆయనను శ్రీకాకుళం జిల్లాకు బదిలీ చేసినప్పటికీ, ఇప్పటికీ బాధ్యతలు అప్పగించకుండా అదే స్థానంలో కొనసాగుతున్నారని ఉద్యోగ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సాధారణంగా బదిలీ ఉత్తర్వులు వచ్చిన వెంటనే బాధ్యతలు



# తల్లికి వందనం

# లబ్ధిదారులకు అలర్ట్

### ఈ నెల 21లోగా ఎన్‌పీసీఐ అనుసంధానం తప్పనిసరి

(ప్రభాతవార్త -విశాఖపట్నం) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న "తల్లికి వందనం" పథకం కింద 2026--27 విద్యా సంవత్సరానికి అర్హులైన విద్యార్థుల తల్లులు తమ బ్యాంకు ఖాతాలను 'జాతీయ చెల్లింపుల సంస్థ (ఎన్‌పీసీఐ)'తో ఈ నెల 21వ తేదీలోగా తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలని విశాఖపట్నం జిల్లా సామాజిక సంక్షేమ శాఖ అధికారి సునీతా రాయపూడి సూచించారు.

ప్రస్తుతం జిల్లాలో 784 మంది లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలు ఎన్‌పీసీఐతో అనుసంధానం కాకపోవడంతో పథకం నిధులు జమ కావడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే ఎన్‌పీసీఐతో అనుసంధానం చేసిన వారు కూడా తమ బ్యాంకు ఖాతా యాక్టివ్ స్థితిలో ఉందో లేదో సంబంధిత బ్యాంకు లేదా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్‌లో ధృవీకరించుకోవాలని సూచించారు.

బ్యాంకు ఖాతా లేని అర్హులైన ఎస్సీ విద్యార్థుల తల్లులు ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్లో రూ.200తో కొత్త ఖాతా ప్రారంభించుకోవచ్చని పేర్కొన్నారు. ఖాతా ప్రారంభానికి మొబైల్ నంబర్, ఆధార్ కార్డు, జనన తేదీ ధ్రువీకరణ పత్రం (పదో తరగతి మార్కుల జాబితా లేదా జనన ధ్రువీకరణ పత్రం) తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు.

జిల్లాలో అత్యధికంగా ఈస్ట్ జోన్‌లో 155, నార్త్ (మాధవధార)లో 150, సౌత్ (సూర్యాబాగ్) లో 121, వెస్ట్ (జ్ఞానాపురం)లో 112, మధురవాడలో 91, గాజువాకలో 71 ఖాతాల అనుసంధానం పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడించారు. జూలై 21లోగా ఎన్‌పీసీఐ అనుసంధానం పూర్తి చేయని లబ్ధిదారులు "తల్లికి వందనం" పథకం ప్రయోజనాలను సకాలంలో పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని జిల్లా సామాజిక సంక్షేమ శాఖ హెచ్చరించింది. అధికారులు సంబంధిత లబ్ధిదారులు వెంటనే సమీప బ్యాంకును సంప్రదించి ప్రక్రియ పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పులగానిపాలెం గ్రామ కంఠం సమస్యల

# పరిష్కారానికి చర్యలు

### గ్రామ కంఠం ప్రాంతాన్ని సందర్శించిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త : పెందుర్తి జోన్ పరిధిలోని 97వ వార్డు పులగవానిపాలెం గ్రామ కంఠం ప్రాంతాన్ని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సందర్శించి అక్కడి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) ఎస్. శ్రీనివాసరావు, పెందుర్తి జోనల్ కమిషనర్ హెచ్. శంకరరావుతో కలిసి గ్రామాన్ని పరిశీలించారు. గ్రామ కంఠంలో ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్నప్పటికీ ఇళ్లకు ఆస్తి పన్ను నమోదు లేకపోవడంతో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు అందడం లేదని గ్రామస్తులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై (తరువాయి 8వ పేజీలో)

# ఆత్మహత్య చేసుకోబోయిన నిరుద్యోగి!

### కాపాడిన వన్ టౌన్ పోలీసులు

### ప్రశంసించిన విశాఖ ఉన్నతాధికారులు



విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త: నిరుద్యోగం, ఆర్థిక సమస్యల కారణంగా విశాఖ బీచ్ లో ఆత్మహత్యకు ప్రయత్నించిన ఒక వ్యక్తిని వన్ టౌన్ పోలీసులు కాపాడగలిగారు. విజయనగరం ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ (42) అనే వ్యక్తి శుక్రవారం విశాఖ బీచ్ లో సూసైడు ప్రయత్నిస్తున్నాడన్న సమాచారంపై సీఐ పూడి వరప్రసాద్ బ్లూకోల్ట్ కానిస్టేబుళ్లు రామకృష్ణా రెడ్డి, సురేష్ను అప్రమత్తం చేశారు. వారు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని శ్రీనివాసను స్టేషన్ కు తరలించారు. సీఐ వరప్రసాద్ ఆయనకు కౌన్సెలింగ్ నిర్వహించి ధైర్యం చెప్పారు. తక్షణ అవసరాల కోసం కొంత మొత్తం సాయం కూడా చేశారు. అనంతరం శ్రీనివాస్ స్నేహితుడ్ని విశాఖ రప్పించి బాధితుడ్ని ఆయనకు అప్పగించారు. ఆర్థిక ఇబ్బందులు, నిరుద్యోగం కారణంగానే తాను ఆత్మహత్య చేసుకోవాలనుకున్నానని, పోలీసులు ధైర్యం చెప్పడంతో మనసు మార్చుకున్నానని, ఎలాగైనా కష్టపడి తనను తాను నిరూపించుకుంటానని బాధితుడు శపథం చేయడం విశేషం. బాధితుడి ప్రాణాలు కాపాడడంలో చురుకుగా వ్యవహరించిన సీఐ పూడి వరప్రసాద్, కానిస్టేబుళ్లు రామకృష్ణారెడ్డి, సురేష్ను పోలీస్ ఉన్నతాధికారులు ఈ సందర్భంగా అభినందించారు.

# క్రమశిక్షణ తప్పిన వారికి పదవులుండవు: గంటా

### మెగాజాబ్ మేళా, ఓటర్ల సవరణ విజయవంతం చేశారని అభినందన

విశాఖపట్నం, జులై 17, ప్రభాతవార్త : భీమిలి మెగా జాబ్ మేళా, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాలను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందించారు. ఎంవీపీ కాలనీ క్యాంప్ ఆఫీస్ లో శుక్రవారం నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశానికి భీమిలి కంచుకోటని చెబుతూ గత ఎన్నికల్లో 93 వేల రీసౌండ్ మెజారిటీ ఇచ్చారని, లక్ష సభ్యత్వాలు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. (తరువాయి 8వ పేజీలో)



### హఠాత్తుగా చెలరేగిన మంటలు..

## ఆందోళన చెందిన గ్రామస్తులు..



(7వ పేజీ తరువాయి)

ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందని పరుగులు పెట్టారు. ఎప్పటి కి పరిస్థితి అదుపులోకి రాదేమో అని గ్రహించిన సిబ్బంది సమీపంలో ఉన్న హెటిరో ఫైర్ ఇంజన్ ను సంఘటన స్థలానికి మంటలను అదుపు చేసేందుకు హుటాహుటిన రప్పించారు. అయినప్పటికీ మంటలు అదుపు లోకి రాకపోవడం సుమారు 80 ఎకరాల వరకు వ్యాపించడంతో పరిస్థితి చేయ దాటి పోతుందేమో అని భావించిన సిబ్బంది సంబంధిత మండల స్థాయి అధికారులకు సమాచారం అందజేశారు. విషయం తెలుసుకున్న అధికారులు మంటలను అదుపు చేసేందుకు ఎలమంచిలి, నక్కపల్లి ప్రాంతాలకు చెందిన ఫైరింజలను సంఘటన స్థలాలకు రప్పించారు. శుక్రవారం ఉదయం వ్యాపించిన మాటలు సాయంత్రం వరకు అదుపులోకి రావడం కష్టమైంది. సాయంత్రానికి పూర్తిస్థాయిలో ఫైర్ ఇంజన్ సిబ్బంది తోపాటు స్టీల్ ప్లాంట్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ పరిస్థితి తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకున్న రెవిన్యూ అధికారి పరిశీలించిన అనంతరం మంటలు అదుపులోకి వచ్చినప్పటికీ ముందు జాగ్రత్త చర్యలో భాగంగా నక్కపల్లి కి చెందిన ఫైర్ ఇంజన్ ను అక్కడే ఉంచేటట్లు చర్యలు చేపట్టారు. వ్యాపించిన ఈ మంటలు చూసిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో అనేది తెలియని పరిస్థితి నెలకొంది. మంటలు అదుపులోకి వచ్చాయి లేకపోతే అదే మంటలు అటు కొబ్బరి తోట వైపుగాని ఇటు గ్రామాలు వైపు గాని వ్యాపించి ఉంటే పెద్ద ప్రమాదం సంభవించి ఉండేది.! అటు స్టీల్ ప్లాంట్ సిబ్బంది ఇటు అధికారులు సకాలంలో స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

## 'గ్రేటర్'లో సీఎంహెచ్ఓ కుర్చీపై ప్రతిష్టంభన..!

(7వ పేజీ తరువాయి)

జరుగుతుండగా, ఈ విషయంలో ఆలస్యం ఎందుకు జరుగుతోందనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రజారోగ్య శాఖపై అవినీతి ఆరోపణలు..**

గత ఐదేళ్లుగా జీవీఎంసీ ప్రజారోగ్య విభాగంలో భారీ స్థాయిలో అవినీతి జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. శానిటరీ ఇన్‌స్పెక్టర్ల నుంచి నెలవారీ మామూళ్లు వసూలు చేశారనే ఆరోపణలతో పాటు, పారిశుధ్య కార్మికులకు అవసరమైన సబ్బులు, నూనె, యూనిఫాంలు, చీపుర్లు, ఇతర సామగ్రి కొనుగోలు టెండర్లలో కాంట్రాక్టర్ల నుంచి భారీగా శాతం వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా ఉద్యోగుల సర్వీస్ సంబంధిత ఫైళ్ల పరిష్కారం కోసం కూడా అక్రమ వసూళ్లు జరిగాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలపై ఇప్పటివరకు అధికారిక విచారణ గానీ, స్పష్టమైన వివరణ గానీ వెలువడలేదు.

కొత్తగా బదిలీపై వచ్చిన అధికారిని విధుల్లో చేర్చకుండా ఆలస్యం చేయడం వెనుక కారణాలేమిటనే అంశంపై ఉద్యోగుల్లో, అధికార వర్గాల్లో చర్చ సాగుతోంది. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఈ అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై ఆసక్తి నెలకొంది.

## క్రమశిక్షణ తప్పిన వారికి పదవులుండవు: గంటా

(7వ పేజీ తరువాయి)

మెగాజాబ్ మేళాలో వివిధ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికైన 1,200 మంది యువతకు త్వరలో అభినందన సభ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ సంస్థలు, కాలేజీల యాజమాన్యాలతో పాటు కూటమి పార్టీ నేతల విస్తృత ప్రచారం కారణంగా 10 వేల మంది యువత మేళాకు హాజరయ్యారని వెల్లడించారు. అమరావతికి ధీటుగా భీమిలిలో వేల కోట్ల పెట్టుబడులు తీసుకువస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా లేని వారిని, క్రమశిక్షణ పాటించని వారిని పదవుల నుంచి తప్పిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, పార్టీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పడు, తాట్రాజు అప్పారావు, కోరాడ రమణ, సరగడ అప్పారావు, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, గంటా నూకరాజు, పీవీ నరసింహం, పంచదార్ల శ్రీనివాస్, గరే గుర్నాథ్, కానూరు అచ్యుతరావు, నాగోతి సత్యనారాయణ, లొడగల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

### కొమ్మాది హౌసింగ్ బోర్డు కాలనీ

## సమస్యలను పరిష్కరిస్తా

**ఐదు బోర్లు మంజూరు..**

**జీవీఎంసీ విలీన ప్రక్రియ త్వరలోనే: గంటా శ్రీనివాసరావు**




పిఎం పాలెం, జూలై 17, ప్రభాతవార్త :

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొమ్మాది హౌసింగ్ బోర్డు కాలనీ వాసులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాలనీని జీవీఎంసీలో విలీనం చేయడం, హెచ్ఐజీ, ఎంఐజీ బ్లాక్‌లకు ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు జనరేటర్లు ఏర్పాటు చేయడం, భవిష్యత్ తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎల్ఐజీ, ఎంఐజీ, హెచ్ఐజీ బ్లాక్‌ల వద్ద హ్యాండ్ బోర్లు ఏర్పాటు చేయాలని కాలనీ ప్రతినిధులు ఎమ్మెల్యేను కోరారు. వినతులపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అక్కడికక్కడే ఐదు హ్యాండ్ బోర్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. కొమ్మాది హౌసింగ్ బోర్డు కాలనీని జీవీఎంసీలో విలీనం చేసే అంశంపై ఇప్పటికే సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు, త్వరలోనే విలీన ప్రక్రియ ముందుకు సాగే అవకాశం ఉందని చెప్పారు. అలాగే హెచ్ఐజీ, ఎంఐజీ బ్లాక్‌లకు జనరేటర్ల ఏర్పాటు విషయాన్ని కూడా సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాలనీ తరఫున ఆనంద్ బాబు గొల్లంగి తదితరులు ఎమ్మెల్యేకు సమస్యలను వివరించి, వాటిపై సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# బే సిటీ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

(7వ పేజీ తరువాయి)

తదితర అంశాలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. బే సిటీ అభివృద్ధికి సంబంధించి ల్యాండ్ పార్సెల్ మ్యాపింగ్, భూ వినియోగం, అభివృద్ధి అవకాశాలు, ప్రాజెక్టుల వారీగా భూముల అవసరం తదితర అంశాలపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షలో పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో బే సిటీ ప్రాంత అభివృద్ధి ప్రణాళిక, అనుబంధ ప్రాజెక్టులు, స్పెషియల్ స్టడీ, భూభాగాల ప్రొఫైలింగ్, బే సిటీ సరిహద్దుల నిర్ధారణ, రహదారి నెట్‌వర్క్, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బే సిటీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు భూములను వేర్వేరుగా గుర్తించి, వాటి విస్తీర్ణం, ప్రస్తుత వినియోగం, యాజమాన్య స్థితి, అభివృద్ధి అవకాశాలు, భవిష్యత్ వినియోగానికి అనుకూలత తదితర వివరాలతో సమగ్ర డేటాబేస్‌ను రూపొందించాలని సూచించారు. భూముల మ్యాపింగ్ ప్రక్రియను పక్కాగా చేపట్టి, ప్రస్తుతం వినియోగంలో ఉన్న భూములు, వినియోగంలో లేని భూములు, భవిష్యత్ అభివృద్ధికి అనువైన భూములను స్పష్టంగా గుర్తించాలన్నారు. రెసిడెన్షియల్, కమర్షియల్, పర్యాటక, పారిశ్రామిక, సంస్థాగత, వినోదం, మౌలిక వసతులు తదితర అవసరాలకు



అనుగుణంగా భూములను వర్గీకరించి, ప్రతి ల్యాండ్ పార్సెల్‌కు సంబంధించిన సమగ్ర వివరాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. దీర్ఘకాలిక, స్వల్పకాలిక ప్రాజెక్టులకు అవసరమైన భూముల లభ్యతపై ప్రత్యేక అధ్యయనం చేపట్టి, ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూములు, అందుబాటులో ఉన్న భూములు, భవిష్యత్‌లో అభివృద్ధి చేయగల భూముల వివరాలను సిద్ధం చేయాలన్నారు.

బే సిటీని విశాఖ ఎకనమిక్ రీజియన్ తో అనుసంధానించేలా సమగ్ర కనెక్టివిటీ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. బే సిటీ అభివృద్ధి భవిష్యత్‌లో నగర విస్తరణ, ఆర్థిక కార్యకలాపాలు, పర్యాటకం, పెట్టుబడులు, మౌలిక వసతుల అభివృద్ధికి అనుగుణంగా ఉండేలా దీర్ఘకాలిక దృష్టితో ప్రణాళికలు రూపొందించాలన్నారు. బే సిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల సామర్థ్యాన్ని బట్టి క్యారెక్టర్ జోన్లను గుర్తించాలని, రానున్న అభివృద్ధి ప్రాజెక్టులను సమన్వయం చేసుకోవాలని సూచించారు. పర్యాటకం, పెట్టుబడులు, గేమింగ్, బ్రౌన్‌ఫీల్డ్ అభివృద్ధి, మౌలిక వసతులు, వ్యూహాత్మక కారిడార్ల అభివృద్ధికి అనువైన ప్రాంతాలను గుర్తించి, వాటి అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. కైలాసగిరిని వెల్‌నెస్, రిక్రియేషన్, అడ్వెంచర్ టూరిజం కేంద్రంగా మరింత అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బే సిటీ అభివృద్ధి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసేందుకు కలెక్టరేట్, జాయింట్ కలెక్టర్, వీఎంఆర్డీఏ, రెవెన్యూ, ఆర్డీఓ, ఎస్టేట్ తదితర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ప్రాజెక్టుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించేందుకు అనువైన ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయడం, అవసరమైన సంస్థాగత ఏర్పాట్లపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

సమావేశంలో వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, ఎస్టేట్ అధికారి దయానిధి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పులగవానిపాలెం గ్రామ కంఠం సమస్యల పరిష్కారానికి చర్యలు

(7వ పేజీ తరువాయి)

స్పందించిన కమిషనర్ కేతన్ గార్గ్, గ్రామ కంఠంలో ఉన్న ఇళ్ల సంఖ్య, కుటుంబాల వివరాలు, నివాస కాలం, సామాజిక–ఆర్థిక పరిస్థితులపై సమగ్ర సర్వే నిర్వహించాలని జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ)లకు ఆదేశించారు. గ్రామ కంఠానికి సంబంధించిన పూర్తి వివరాలతో నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని సూచించారు.

ప్రభుత్వ అనుమతులు లభించిన తర్వాత అర్హత కలిగిన ఇళ్లకు ఆస్తి పన్ను నమోదు ప్రక్రియ చేపడతామని కమిషనర్ తెలిపారు. ఆస్తి పన్ను నమోదు పూర్తయితే భవిష్యత్తులో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు.

పులగవానిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సమయంలో సరైన రికార్డులు నమోదు కాకపోవడం, అనంతరం జీవీఎంసీలో విలీనం అయిన తర్వాత కూడా పూర్తి స్థాయి రికార్డులు లేకపోవడం వల్లే ఆస్తి పన్ను విధించలేకపోయామని కమిషనర్ వివరించారు. ఈ సమస్యను మానవీయ దృష్టితో, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దీక్షితులు తదితర అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో ఉల్లాసం, విలువల పెంపునకు 'బాల గేయాలు' పుస్తకం

**కొమ్మాది మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్ పట్నాయక్ రూపకల్పన**



పిఎం పాలెం, జూలై 17, ప్రభాతవార్త :

పాఠశాల విద్యార్థుల్లో ఆనందం, సృజనాత్మకత, సామాజిక చైతన్యం, నైతిక విలువలు పెంపొందించే లక్ష్యంతో 'బాల గేయాలు' పేరుతో ప్రత్యేక పుస్తకాన్ని రూపొందించినట్లు కొమ్మాది మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.టి.వి. సుదర్శన్ పట్నాయక్ తెలిపారు.

ఈ పుస్తకాన్ని గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ గజకంటరావు ఉషామోహన్‌రావు ఆవిష్కరించి, దీనికి ముందుమాట కూడా రాశారని వెల్లడించారు.

ఈ పుస్తకంలో పిల్లలకు ఆసక్తికరంగా ఉండే అభినయ గేయాలతో పాటు మొత్తం 15 బాల గేయాలు పొందుపరిచినట్లు తెలిపారు. తల్లిప్రేమ, చదువు ప్రాముఖ్యత, మొక్కల సంరక్షణ, నైతిక విలువలు, దేశభక్తి, సామాజిక చైతన్యం వంటి అంశాలపై ఈ గేయాలు రూపొందించినట్లు చెప్పారు.

మొదటి విడతగా 200 ప్రతులను ముద్రించి వివిధ పాఠశాలలకు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు సుదర్శన్ పట్నాయక్ తెలిపారు. విద్యార్థుల్లో మంచి విలువలను పెంపొందించడంలో ఈ పుస్తకం ఉపయుక్తంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

### 'తల్లికి వందనం'లో కోతలు..

## ఎన్నికల హామీలపై సీఎం సమాధానం చెప్పాలి

**కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని బొత్స సత్యనారాయణ విమర్శ**

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త :

కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. నగరంలో వున్న తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'తల్లికి వందనం' పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

ఎన్నికల సమయంలో ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంత మందికి రూ.15 వేల చొప్పున అందజేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.13 వేలకే పరిమితం చేసిందని ఆరోపించారు. పథకానికి అవసరమైన బడ్జెట్‌ను కూడా తగ్గించడం ద్వారా ఎస్సీ, బీసీ విద్యార్థులకు అన్యాయం



జరుగుతోందన్నారు.

రాష్ట్రంలో సుమారు 80 లక్షల మంది విద్యార్థులు ఉండగా, అందరికీ ప్రయోజనం కల్పించేందుకు అవసరమైన నిధులు కేటాయించకుండా బడ్జెట్‌లో కోతలు విధించారని బొత్స పేర్కొన్నారు. విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో పలువురు విద్యార్థులకు ఇప్పటికీ పూర్తి మొత్తం అందలేదని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

విద్యా వ్యవస్థను కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించిన ఆయన, 'నాడు--నేడు' పనులు నిలిచిపోయాయని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, ఇతర అవసరాల కల్పనలో ప్రభుత్వం విఫలమైందన్నారు.

ఉత్తరాంధ్రలో భూ ఆక్రమణలు, మైనింగ్ పేరిట జరుగుతున్న అక్రమాలపై ప్రభుత్వం స్పందించడం లేదని, వరదలు, ప్రమాదాల బాధితులను పరామర్శించేందుకు వెళ్లే ప్రతిపక్ష నాయకులపై రాజకీయ విమర్శలు చేయడం సరికాదని బొత్స అన్నారు.

అలాగే ఓటర్ల జాబితా ధృవీకరణ ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## భీమిలిలో గంజాయి మాస్టర్‌మైండ్ అరెస్ట్

- ఏఓబీ నుంచి గంజాయి తెచ్చి విద్యార్థులు, యువతకు విక్రయం..
- నిందితుడిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త :

భీమిలి మండలంలో విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని గంజాయి సరఫరా చేస్తున్న మాస్టర్‌మైండ్ బర్రి నాగరాజును భీమిలి పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవలే బాధ్యతలు చేపట్టిన భీమిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దివాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం చేపట్టిన ఆపరేషన్‌లో నిందితుడు చిక్కాడు.

పోలీసుల వివరాల ప్రకారం, గతంలో టాస్క్‌ఫోర్స్ దాడి నుంచి తప్పించుకున్న బర్రి నాగరాజు ఆంధ్ర--ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకొచ్చి



భీమిలిలోని పలు కళాశాలల విద్యార్థులు, యువతకు ఒక్కో ప్యాకెట్‌ను రూ.500కు విక్రయిస్తున్నాడు.

సీఐ దివాకర్ యాదవ్ బాధ్యతలు స్వీకరించిన వారం రోజుల్లోనే ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం అతడిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించింది.

ఈ సందర్భంగా భీమిలి పోలీసులు తల్లిదండ్రులకు కీలక సూచనలు చేశారు. పిల్లలు కళాశాలకు వెళ్లి వస్తున్నారనే భావనతో నిర్లక్ష్యం చేయకుండా, వారి స్నేహితులు, అలవాట్లు, రోజువారీ కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగిస్తామని భీమిలి పోలీసులు స్పష్టం చేశారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఫిర్యాదులు

## పరిష్కారానికి ఆదేశించిన గంటా

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త :

ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఎంవీపీ కాలనీ క్యాంప్ ఆఫీస్ లో శుక్రవారం ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. 8 వ వార్డు వికలాంగుల కాలనీలో వికలాంగులైన తమకు కేటాయించిన ఇళ్ల స్థలాలు కొందరు పెద్దలు ఆక్రమించి ప్రశ్నించినందుకు తమపై దౌర్జన్యం చేస్తున్నారని, ప్రత్యామ్నాయ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. 70 గజాల నుంచి 90 గజాల విస్తీర్ణంలో ప్రభుత్వం వికలాంగులకు నివేశన స్థలలివ్వగా.. 200 నుంచి 300 గజాల స్థలాన్ని అధీనంలో ఉంచుకుని భారీ భవనాలు నిర్మించారన్నారు. 5 వ వార్డులో ఒక మహిళ ఇళ్ల పట్టా ఉందంటూ రోడ్డు వేయనివ్వకుండా అడ్డుకోవడం వల్ల అనేక కుటుంబాలకు దారి లేకుండా




పోయిందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మిథిలాపురి కాలనీ గాంధీ బొమ్మ వద్ద ఉన్న 100 గజాల్లో రీడింగ్ రూం, ఆనందపురం మండలం ముచ్చర్లలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ఆయా ప్రాంత వాసులు విజ్ఞప్తి చేశారు. మధురవాడ కో ఆపరేటివ్ బ్యాంకులో ఇద్దరి పేరిట ఉన్న రూ. 1.7 కోట్ల సొత్తు ఉన్న అకౌంట్ నుంచి రూ. 60 లక్షలను ఎలాంటి అనుమతి లేకుండా ఇతర అకౌంట్లకు బదిలీ చేశారని ఫిర్యాదు చేశారు. దీనిపై తక్షణమే విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. 5, 6, 7, 8 వార్డుల్లో నీటిఎద్దడి ఉందని, బోర్లు తవ్వించాలని పార్టీ నాయకులు విన్నవించారు. అలాగే వీధిలైట్లు, డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని విన్నవించారు. పద్మనాభం మండలం కోరాడలో 70 మంది రైతులకు రైతు భరోసా సొమ్ము జమ కావడం లేదని ఫిర్యాదు రాగా, ఎందుకు ఇవ్వడం లేదో పరిశీలించి వెంటనే మంజూరయ్యేలా చూడాలని వ్యవసాయ శాఖ ఏడీ విజయ్ ప్రసాద్ ను ఆదేశించారు. రేవళ్లపాలెంలో పెండింగ్ లో ఉన్న మూడు టీడీఆర్ లు జారీ చేయించాలని, సింహాచలం బీఆర్టీఎస్ పెండింగ్ టీడీఆర్ లకు సేల్ ఆప్షన్ ఇవ్వాలని బాధితులు ఎమ్మెల్యే గంటాను కోరారు.

## భోగాపురం విమానాశ్రయానికి 20 ఎలక్ట్రిక్ బస్సులు

**ఈ నెల 20 నాటికి అన్ని బస్సులు విశాఖకు..**

**త్వరలో ట్రయల్ రన్ ప్రారంభం: ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు**

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త :

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు విశాఖపట్నం నుంచి 20 ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తొలి విడతలో మూడు బస్సులు ఇప్పటికే విశాఖకు చేరుకోగా, మిగిలిన బస్సులు ఈ నెల 20వ తేదీ నాటికి నగరానికి చేరుకుంటాయని ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ బి. అప్పలనాయుడు తెలిపారు. విమానాశ్రయానికి వెళ్లే, వచ్చే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన పేర్కొన్నారు. అన్ని బస్సులు నగరానికి చేరిన అనంతరం వాటితో ట్రయల్ రన్ నిర్వహించి, మార్గాలు, సమయాలు, ప్రయాణ సౌలభ్యంపై పరీక్షలు పూర్తి చేసిన తర్వాత సాధారణ సేవలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి ముందే రవాణా ఏర్పాట్లను సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఈ చర్యలు చేపడుతున్నామని, ప్రయాణికులకు సురక్షితమైన, పర్యావరణహితమైన రవాణా సేవలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి : ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ



ఎలమంచిలి, జూలై 17, ప్రభాతవార్త

ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా శుక్రవారం కొత్తపాలెం జంక్షన్ వద్ద ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారు లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మార్గంలో వెళ్తున్న బైక్‌లను ఆపి, సురక్షిత ప్రయాణంపై పలు సూచనలు చేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల జరిగే అనర్థాలను, ప్రమాదాల తీవ్రతను వారికి వివరించారు. హెల్మెట్ పెట్టుకోవడం పోలీసుల కోసం కాదని, తమ ప్రాణాల రక్షణ కోసమని ప్రతి ఒక్కరూ గుర్తించాల న్నారు. విలువైన ప్రాణాలను కాపాడుకోవడానికి డ్రైవింగ్ సమయంలో నిర్లక్ష్యం వీడాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించకుండా బాధ్యతగా పాటించి, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్సై రామకృష్ణ వాహనదారులను కోరారు. ట్రాఫిక్ పోలీసులు ఫైన్ వేస్తారనే భయంతో కాకుండా, ఇంటి వద్ద తమ కోసం ఎదురుచూసే కుటుంబ సభ్యుల కోసమైనా ప్రయాణంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## పాత వీధిలో విషాదం.. లేఖ రాసి యువతి బలవన్మరణం

ఎలమంచిలి, జూలై 17, ప్రభాతవార్త

పట్టణంలోని పాత వీధిలో శుక్రవారం ఉదయం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. తన మరణానికి ఎవరూ బాధ్యులు కారంటూ లేఖ రాసి ఓ యువతి ఉరివేసుకుని ప్రాణాలు విడిచింది. బాధిత కుటుంబ సభ్యులు పట్టణ పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం పాత వీధికి చెందిన రాము, వరలక్ష్మి దంపతుల చిన్న కుమార్తె బత్తిన లలిత కుమారి (26) శుక్రవారం ఉదయం పది గంటల సమయంలో తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అయితే, తన చావుకు ఎవరినీ నిందించవద్దని, ఎవరూ కారణం కాదని వివరిస్తూ ఆమె బలవన్మరణానికి ముందు రాసిన ఒక లేఖను అక్కడే గుర్తించారు. కూతురి మృతితో కన్నీరుమున్నీరైన తల్లి వరలక్ష్మి ఉదయం పదకొండు గంటల సమయంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా వివరాలు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ సావిత్రి తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ కొనసాగిస్తున్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఆర్థిక సాయం

ఎలమంచిలి, జూలై 17, ప్రభాతవార్త



మండలంలోని రుక్మిణిపురం గ్రామ పంచాయతీ పరిధిలో అగ్నిప్రమాదానికి గురైన బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అండగా నిలిచారు. ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో గ్రామానికి చెందిన శేవ్వేటి చిన్న అప్పారావు, ఏడిద సత్యవతిల ఇళ్లు పూర్తిగా కాలిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయ్ కుమార్ తక్షణ సాయంగా ఒక్కో కుటుంబానికి ఐదు వేల రూపాయల చొప్పున మొత్తం పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. ఎమ్మెల్యే మంజూరు చేసిన ఈ నగదును శుక్రవారం ఎంపీపీ రాజాన సూర్య చంద్ర శేషగిరిరావు (శేషు), తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు బాధితులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ శేషు మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా నష్టపోయిన కుటుంబాలకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఎల్లప్పుడూ అండగా ఉంటారని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కరణం నాగేశ్వరరావు, రాజు నాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కూర్మావతారంలో జగన్నాథ స్వామి



అనకాపల్లి జూలై 17, ప్రభాతవార్త

స్థానిక గవరపాలెం అగ్రిమరిచెట్టు వద్ద కొలువైన శ్రీ సుభద్రా బలభద్ర సమేత జగన్నాథ్ స్వామివారి రథ యాత్ర మహోత్సవ భాగంగా గూడ్స్ రోడ్ వద్ద ఉన్న ఇంద్రజమ్మ హాలు వద్ద కొలువైన సుభద్రా బరభద్ర జగన్నాథ స్వామి వారు శుక్రవారం భక్తులకు కూర్మావ తారంలో దర్శనమిచ్చారు. ఆలయ మండపంలో శ్రీ నారాయణి పారాయణం, శ్రీ గౌరీ పరమేశ్వరి పారాయ ణం జరిగింది. ఆలయం వద్ద గౌరీ పిఎస్ఎస్ అధ్యక్షులు



కర్రి మహాలక్ష్మి నాయుడు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని చైర్మన్ దాడి బుజ్జి, ప్రవచనాలు కర్త కడిపిశెట్టి మాధురి నవీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఆలయ చైర్మన్ దాడి బుజ్జి, ఆలయ కార్య నిర్వహణ అధికారి కే చంద్ర తేజ, బి మురళీకృష్ణ,ఆలయ కమిటీ ధర్మకర్త లు. బుద్ధ ఆదిలక్ష్మి, యల్లబిల్లి ధనలక్ష్మి, కాంద్రేగుల మహాలక్ష్మి, పేకేటి తులసి, భుగాతా కోటేశ్వరరావు, యండపల్లి చంద్రశేఖర్, మంగళపల్లి వివి సుబ్రహ్మణ్యం,బోడ్డేడ వెంకట చలపతిరావు, పాల్గొన్నారు.

## శ్రీకూర్మావతారంలో జగన్నాథుడు



కశింకోట, జూలై 17 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కసింకోటలో శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో గల శ్రీ జగన్నాథ స్వామి వారు శుక్రవారం శ్రీ కూర్మావ తారంలో భక్తులకు దర్శన మిచ్చారు. రేజేటి రామాచార్యులు, రేజేటి కన్నబాబు, రేజేటి మారుతి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు జరిపారు.

## మహిళల భద్రతే సాధికార కారిక లక్ష్యం : ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

కశింకోట, జూలై 17, ప్రభాతవార్త




అనకాపల్లి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో "ఈ భద్రత నా బాధ్యత – అభయ మహిళా భద్రత" ప్రత్యేక అవగాహన కార్యక్రమం అనకాపల్లి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో, కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళల భద్రత, సాధికారత లక్ష్యంగా "ఈ భద్రత నా బాధ్యత – అభయ మహిళా భద్రత" ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మహిళలు, యువతులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో సైబర్ నేరాలు, ఉద్యోగస్థల వేధింపులు, వరకట్న వేధింపులు, మానవ అక్రమ రవాణా, గృహహింస, యాసిడ్ దాడులు వంటి అంశాలపై అవగాహన కల్పిం చారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అలాగే, అభయ యాప్ వినియోగంపై వివరించి, అత్యవసర పరిస్థితుల్లో యాప్ ద్వారా ఎస్ఓఎస్ అలర్ట్ పంపితే పోలీసులు వెంటనే స్పందించి అవసరమైన సహాయం అందిస్తారని తెలిపారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, సీఐ అల్లు స్వామి నాయుడు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మహిళలు, విద్యార్థినులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఆనంద గజపతిరాజు 76వ జయంతి



సింహాచలం జూలై 17, ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం పూర్వపు చైర్మన్, కీర్తిశేషులు డా.పూసపాటి ఆనందగజపతిరాజు 76వ జయంతిని శుక్రవారం స్వామివారి కొండ దిగువనున్న దేవస్థానం పరిపాలన భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకటరావు, ధర్మకర్త మండలి సభ్యులు మధుపాడ సన్యాసిరావు, అధికారులు, ఉద్యోగులు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఆనందగజపతిరాజు స్మారకార్థం ప్రతి సంవత్సరం అందజేస్తున్న విద్యా ప్రోత్సాహక బహుమతిలో భాగంగా దేవస్థానం సంస్కృత ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి రూ.5,000 నగదు బహుమతిని అందజేశారు. ఆలయ ఈవో మాట్లాడుతూ, విద్యావేత్తగా, సింహాచల దేవస్థానం ధర్మకర్తగా డా.పూసపాటి ఆనందగజపతిరాజు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ముఖ్యంగా సింహాచల క్షేత్రానికి సంబంధించిన అనేక సాహిత్య గ్రంథాల ప్రచురణకు విశేష కృషి చేసి భక్తులకు విలువైన ఆధ్యాత్మిక సంపదను అందించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారి వాద్దేవు రమణమూర్తి, డిప్యూటీ ఇంజనీర్ రామరాజు, పర్యవేక్షకులు కంచి మూర్తి, సత్యవాణి, రాజ్యలక్ష్మి, గాయత్రి, రమణ, మూలవాసు, వేదపండితులు, పాల్గొన్నారు.

## అంతర్ జిల్లాల బైకు దొంగతనాల రాకెట్‌ను ఛేదించిన కశింకోట పోలీసులు

### నిందితులు ముగ్గురు మేజర్లు, ఇద్దర మైనర్‌లు అరెస్ట్ -17 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

### -కసింకోట సీఐ పనితీరు అభినందనీయం : అనకాపల్లి ఇన్చార్జ్ డిఎస్పి మోహన్

కసింకోట, జూలై 17, ప్రభాతవార్త



అంతర్ జిల్లాల బైక్ దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి సుమారు 40 లక్షల విలువ గల 17 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు అనకాపల్లి ఇన్చార్జ్ డి ఎస్ పి, జి ఆర్ ఆర్ మోహన్ తెలిపారు. శుక్రవారం కసింకోట పోలీస్ స్టేషన్లో సీఐ అల్లు స్వామినాయుడు, ఎస్ఐలు కే, లక్ష్మణరావు, బి సతీష్‌లతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మోహన్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంవత్సరంలో నమోదైన రెండు ద్విచక్ర వాహనాల చోరీ కేసులను అత్యంత ప్రాధాన్యత తో తీసుకున్న ప్రత్యేక నిఘా ఏర్పాట్లు భాగంగా అనకాపల్లి ఇన్చార్జ్ ఎస్డిపిఓ, జి.ఆర్.ఆర్. మోహన్ ఆధ్వర్యంలో, కశింకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ స్వామి నాయుడు, ఎస్ఎస్ఐ లక్ష్మణరావు, ఎస్ఎస్ఐ సతీష్ మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ఒక బృందాన్ని గోకవరం, రెండో బృందాన్ని రాజమండ్రి, మూడో బృందాన్ని జగ్గంపేట, కోరుకొండ ప్రాంతాలకు పంపించి, విస్తృతంగా దర్యాప్తు చేపట్టారని తెలిపారు. పోలీసులు సమన్వయంతో కూడిన మెరుపు చర్యల ఫలితంగా దొంగతనమునకు వస్తున్న ముగ్గురు నిందితులు కాకినాడ జిల్లా గోకవరం మండలం డ్రైవర్ కాలనీకి చెందిన పాశంశెట్టి సాయికుమార్, మర్రి రవితేజ, మర్రి దుర్గాబాబు ఇద్దరు మైనర్ బాలురు తొండ చరణ్ కుమార్, మామిడి శ్యామ్ సుధీర్ లను ముందస్తు సమాచారం పై అత్యంత చాకచక్యంగా కశింకోట గ్రామ జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకొని, వారు ఇచ్చిన సమాచారంపై వారు దొంగలించిన మోటార్ సైకిల్‌లను వారి గ్రామమైన గోకవరం మండలం డ్రైవరుల కాలనీ వద్ద దాచి ఉంచినట్లు ఇచ్చిన సమాచారం పై మొత్తం 17 ద్విచక్ర వాహనాలైనా అనకాపల్లి జిల్లాకు చెందిన బైకులు-14, విశాఖపట్నంకు చెందిన బైకు-01, విజయవాడకు చెందిన బైకులు-02 స్వాధీనం చేసుకొని నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచగా, రిమాండ్కు తరలించడం జరిగిందనీ తెలిపారు. ఆదేవిధంగా మైనర్ బాలురు జువెనైల్ హోమ్‌కు అప్పగించామని చెప్పారు. ఈ కేసును వేగవంతంగా ఛేదించి, చోరీకి గురైన వాహనాలను స్వాధీనం చేసుకున్న కసింకోట పోలీసులైన సిఐ స్వామి నాయుడు, ఎస్ఐలు కె.లక్ష్మణ రావు, బి.సతీష్, పోలీస్ సిబ్బంది అయిన హెచ్ సి జి. మధుబాబు, కానిస్టేబుల్లు డి.గోపి, జి.శ్రీనివాసరావు, ఏం.బాలకృష్ణ, ఏం.అప్పలరాజు, బి.మహేశ్వరరావు, వై. లక్ష్మణ్, ఏం.శ్రీను, హెచ్‌జీ కె.బ్రహ్మా రాజుల పనితీరును జిల్లా ఎస్పీ, అనకాపల్లి ఇన్చార్జ్ ఎస్డిపిఓ మోహన్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వీరికి నగదు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. విధి నిర్వహణలో చూపిన చొరవ, నిబద్ధత, సమర్థతకు గుర్తింపుగా కసింకోట పోలీసు సిబ్బందిని ఘనంగా అభినందించారు.

## పోలీస్ సిబ్బంది సంక్షేమమే మా ధ్యేయం

### ఫిర్యాదులపై తక్షణ ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, జూలై 17 ప్రభాతవార్త



జిల్లా పోలీసు శాఖలో పనిచేస్తున్న సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రవేశపెట్టిన ఫోన్-ఇన్ కార్యక్రమం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి శుక్రవారం విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్వయంగా ఫోన్ లైన్ ద్వారా సిబ్బంది సమస్యలను ఆలకించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టారు. ఉన్నతాధి కారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి మధ్య దూరాన్ని తగ్గించి, సిబ్బంది తమ వ్యక్తిగత లేదా వృత్తిపరమైన ఇబ్బందులను ఎటువంటి సంకోచం లేకుండా నేరుగా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చేలా ఈ సరికొత్త వేదికను రూపొందించారు. జిల్లావ్యాప్తంగా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బంది 93469 12011 నంబర్ ద్వారా నేరుగా ఎస్పీతో మాట్లాడి తమ సమస్యలను వివరించారు. సిబ్బంది ప్రధానంగా సర్వీస్ పరమైన పోస్టింగ్స్, బదిలీలు, సెలవులు, కుటుంబ ఆరోగ్య సమస్యలను ఎస్పీ దృష్టికి తెచ్చారు. ప్రతి సమస్యను లోతుగా విశ్లేషించిన ఎస్పీ, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. వచ్చే ప్రతి ఫిర్యాదును డిజిటల్ రిజిస్టర్‌లో నమోదు చేసి, అది పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. దూర ప్రాంతాల నుండి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, సిబ్బంది తమ సమస్యలను నేరుగా నాతో పంచుకోవచ్చు. ప్రతి సమస్యను పూర్తి గోప్యంగా ఉంచుతూ త్వరితగతిన పరిష్కారం చూపుతామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సి.హెచ్.తిలక్ బాబు, ఆఫీస్ సూపరింటెండెంట్ ప్రతాప్ శేషయ్య, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో దళిత వాడలు..

### సామాజిక శంఖారావం పర్యటన -దళితవాడలో మౌలిక వసతులు కల్పించాలి: సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త



మండలంలోని చందనాడ గ్రామంలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ కంచె వేసి అన్ని దారులను మూసివేస్తున్నారని, ఉపాధి హామీ పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇక్కడ అధికారులు, అధికార పార్టీ కి చెందిన వారు కార్పొరేట్ కంపెనీల సేవల్లో మునిగి దళితుల సమస్యలు పంపించడం లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. సామాజిక శంఖారావం కార్యక్రమంలో భాగంగా మండలంలోని చందనాడ దళిత వాడల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా దళితులతో మాట్లాడిన అనంతరం స్వాతంత్ర్యం వచ్చి డబై తొమ్మిది సంవత్సరాలు అవుతున్నా దళిత కాలనీలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు కేటాయింపులు చేసి ఖర్చు చేయడం లేదని, ఇది ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. దళితులు సమస్యలు ఎజెండా కావాలని అందుకే సామాజిక శంఖారావం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు క్రృషి చేస్తున్నాయని దానికి అందరూ సహాకరించాలని కోరారు. సీపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ ఏళ్ల తరబడి చందనాడ దళితులు చేతుల్లో ఉన్న డి.పట్టా భూములు, గుల్ల బట్టీల భూములకు, స్మశానం భూములకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చందనాడ ఎస్సీ, బీసీ కాలనీలను వెంటనే ఆర్ అండ్ ఆర్ కాలనీ కి తరలించాలని, అర్హులైన 18 ఏళ్ళు నిండిన వారికి ప్యాకేజీ ఇవ్వాలనీ కోరారు. ఆర్ కార్డులు ఇచ్చి ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ కంపెనీలో శాస్వత ప్రాతిపదికన ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. చందనాడ ఎస్సీ, బీసీ కాలనీ ని తరలించే వరకు ఈ కాలనీ చుట్టూ ఎటువంటి పనులు చేపట్టరాదని డిమాండ్ చేశారు.



### నల్లమట్టి పాలెంలో కాళీ బిందెలతో నిరసన

మండలంలోని బుచ్చిరాజు పేట గ్రామ పంచాయతీ శివారు నల్ల మట్ట పాలెం గ్రామంలో గత పది రోజులుగా మంచి నీరు రాక ఇబ్బందుకు గురవుతున్నారు. ఆ గ్రామంలో వీధి లైట్లు నెలల తరబడి వెలగక దళితులు ఇబ్బందు పడుతున్న దళిత ప్రజా ప్రతినిధిగా మంత్రిగా ఉన్న అనిత గారికి కనిపించ లేదా అని ప్రశ్నించారు. హెటిరో కు ఐదు వందల మీటర్ల దూరంలో ఉన్నా సిఎస్ఆర్ నిధులు కానీ ప్రభుత్వం నిధులతో ఖర్చు పెట్ట లేరా అని అడిగారు. ఈ గ్రామంలో వెంటనే మంచి నీరు అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే మంత్రి ఇల్లు వద్దకు రావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ పర్యటనలో సీపీఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, జిల్లా కమిటీ సభ్యులు వివి శ్రీనివాసరావు, ఎం.సత్యనారాయణ, ఎం.రాజేష్, స్థానికులు వై.మన్నియ్య, పి.రమణ,వై దేముడు, వై.పోతురాజు, ఎన్.కాసు, ఎన్.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర్ణిలో శివపార్వతుల విగ్రహాలు ఏర్పాటుకు ఐదు లక్షలు విరాళం

చోడవరం, జూలై 17, ప్రభాతవార్త:



చోడవరం స్వయంభూ శ్రీ గౌరీశ్వర స్వామి సన్నిధిలో జరుగుతున్న ఆలయ పుష్కరిణి అభివృద్ధి నిమిత్తం గునూరు మల్లునాయుడు శ్రీదేవి దంపతులు పుష్కరిణి మధ్యలో శివపార్వతుల విగ్రహం ద్వాదశ జ్యోతిర్లింగాలు నిమిత్తం 500000 ఐదు లక్షలు రూపాయలు విరాళం ప్రకటించారు. దానిలో భాగంగా శుక్రవారం శాసనసభ్యులు కే ఎస్ ఎన్ రాజు చేతుల మీదుగా ఒక లక్ష రూపాయల అందించారు. పుష్కరిణి పూర్తి అయ్యే లోపు 5 లక్షలు విరాళం ఇవ్వడానికి అంగీకరించారు. వారిని ఎమ్మెల్యే అభినందించారు.




## ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటమే ఏపీటీఎఫ్ లక్ష్యం : రాష్ట్ర నాయకులు వేణు

నక్కపల్లి/ అడ్డురోడ్డు, ప్రభాతవార్త



పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వంతో రాజీలేని పోరాటం చేయడమే ఏపీటీఎఫ్ లక్ష్యమని రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.వెంకటపతిరాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నక్కపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం మండలం లోని పలు పాఠశాలలో రెండో రోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించిన ఉపాధ్యాయులు పలు సమస్యలు తెలుసుకొని, ఉపాధ్యాయ సమస్యలపై ఏపీటీఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని సభ్యత నమోదు సందర్భంగా తెలిపారు. ఈ మేరకు సభ్యత్వ నమోదు రాష్ట్ర నాయకత్వం నుంచి హాజరైన రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.వేంకటపతి రాజు (వేణు) పలు ఉపాధ్యాయ సమస్యలపై మాట్లాడారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా రాష్ట్రపతి ఉత్తర్వులు మేరకు నష్టపోతున్న జూనియర్ ఉపాధ్యాయులకు ప్రభుత్వం న్యాయం చేకూర్చాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఎన్.విజయ శ్రీ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న డిఏ, ఎరియర్లు విడుదల చేయాలని, పిఆర్సి కమీషన్ నియమించాలని, ఐఆర్‌ను తక్షణం ప్రకటించి ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ డి.కొండల రావు, నక్కపల్లి మండలశాఖ అధ్యక్షులు ఏడిద కృష్ణ, జిల్లా అడిట్ కమిటీ సభ్యులు బి.శ్రీనివాసరావు, కార్యకర్తలు కాకినాడ నాగేశ్వరరావు, కె.చిన్నారావు, పి.వెంకటరావు, ఉదయభాను, అనిత, రేవతి, బి.సురేష్, కె. జగదీశ్, ఎస్.శ్రీను, సిహెచ్. సతీష్ తదితరులు ఉన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పన ప్రభుత్వ ధ్యేయం





చోడవరం, జూలై 17, ప్రభాతవార్త

ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి, విద్యాల యాలకు మౌలిక సదుపాయాలు కల్పించ డమే ప్రభుత్వ ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు చెప్పారు. చోడవరం కోపరేటివ్ కాలనీలో నూతనంగా నిర్మించిన అంగనవాడి కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే రాజు ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ చిన్నారుల సౌలభ్యం కోసం ఈ పక్క భవనాలు ఎంతో ఉపయోగపడతాయని, వాటిని సద్వినియోగపరచు కోవాలని సూచించారు. ఎమ్మెల్యే పిల్లలతో ముచ్చటించారు. అనంతరం ప్రాజెక్ట్ ఆఫీసర్ మంగతాయారు, అంగన్వాడి వర్కర్లు, పిల్లల తల్లులు ఎమ్మెల్యే రాజును సత్కరించారు. అంగన్వాడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ మంగతాయారు, అంగన్వాడి సూపర్వైజర్ శాంతి ప్రియ, పంచాయతీ వార్డు మెంబర్ టి.శ్రీనివాస్, పిఎసిఎస్ అధ్యక్షులు గూనురు మోలినాయుడు, హాస్పిటల్ కమిటీ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, హాస్పిటల్ కమిటీ డైరెక్టర్ పప్పు శ్రీను, బాలి బోయిన పార్వతీదేముడు, టిడిపి యువ నాయకులు నౌడు సుధాకర్, పార్థు, విస్సు, బాలికోనత పాఠశాల చైర్మన్ గుమ్మడి సత్య సత్తిబాబు, పనసా రెడ్డి, నేమాలహరి, వీరనాల చినబాబు మాస్టారు, గొర్లె మూర్తి, సిరికి దేవానంద్, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, అంగన్వాడి టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత విముక్తి ఆధ్వర్యంలో కారంచేడు దళిత అమరవీరులకు సంస్మరణ

చోడవరం, జూలై 17, ప్రభాతవార్త



ప్రకాశం జిల్లా కారంచేడు దళితులపై జరిగిన మారణ కాండ ఇప్పటికీ మానని గాయంగానే ఉందని దళిత విముక్తి రాష్ట్ర కన్వీనర్ సుర్ల వెంకటరమణ తెలిపారు. శుక్రవారం చోడవరం ద్వారక నగర్‌లో దళిత విముక్తి ఆధ్వర్యంలో కారంచేడు దళిత అమరవీరుల సంస్కరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విప్లవ కళాకారుడు, అరుణోదయ నాగన్నకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుర్ల వెంకటరమణ మాట్లాడారు. దళితుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ దేశవ్యాప్తంగా ముందుకొచ్చిందని ఫలితంగా ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం 1989 అమల్లోకి వచ్చింది అన్నారు. దళితులు చదువుకుని ,ఆత్మగౌరవంతో బతుకుతూ ఆధిపత్య కులాల దురాగతాలను ప్రశ్నిస్తుంటే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆ తర్వాత చుండూరు మొదలుకొని శ్రీకాకుళం జిల్లా లచ్చంపేట వరకు ఈ దాడుల పరంపర కొనసాగుతూనే ఉందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టం అమల్లో ఉన్నప్పటికీ ఆ చట్టం కింద పెట్టిన కేసుల్లో ఐదు శాతానికి మించి శిక్షలు పడటం లేదని చెప్పారు. కొన్ని కేసులు 30 ఏళ్ళుగా కోర్టులలో విచారంలో ఉండటం ప్రభుత్వ వైఫల్యం అని తెలిపారు. దళిత విముక్తి ప్రతినిధులు బంకపల్లి అప్పారావు,బి సన్యామ్మ, యన్ వరలక్ష్మి, బోనెల అప్పారావు, అప్పయ్యమ్మ, హుస్సేన్,బోదయ్య, రాజబాబు,రహిమాన్, చిన్నారావు, మోతి, తారబీ,జైనాభి, జ్యోతి, దావీదు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ ఉద్యోగ సంఘాలతో సీఈవో సమావేశం



(నక్కపల్లి, ప్రభాతవార్త)

జిల్లాల ప్రాతిపదికన జరిగే పునర్విభజన సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా సీఈవో నారాయణ మూర్తి గురువారం రాత్రి జడ్పీలో పంచాయతీరాజ్ మినిస్ట్రీలు ఉద్యోగుల సంఘాలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పునర్విభజనపై పలు విషయాలు చర్చించారు. ఈ సమావేశాల్లో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సత్తిబాబు, దెందుకూరు సీతారామరాజు తోపాటు పలువురు జిల్లా నాయకులు ఉన్నారు.

## డ్రైడే-ఫ్రైడే కార్యక్రమంలో డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీలు

### కణితి, పెదగంట్యాడ ఆరోగ్య కేంద్రాల్లో సేవలపై సమీక్ష.. నిర్లక్ష్యంపై అధికారుల ఆగ్రహం

పిఎం పాలెం, జూలై 17, ప్రభాతవార్త



డ్రైడే-ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తిరుమలనగర్ సచివాలయం, వడ్లపూడి ప్రాంతాలను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.పి. జగదీశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెండు లార్వా కంటైనర్లను పరిశీలించి, ఇళ్ల పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపీ సేవల సమయంలో విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏఎన్ఎంపై డీఎంహెచ్‌వో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పెదగంట్యాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, అక్కడ అందుతున్న ఓపీ సేవలను పరిశీలించారు. రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఓపీ సేవలను పెంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. సీనియర్ అసిస్టెంట్ గైర్హాజరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన డీఎంహెచ్‌వో, ఈహెచ్‌ఆర్, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య గుర్తింపు (ఏబీహెచ్‌ఏ) నమోదు, ఐవీఆర్ఎస్ ద్వారా ఆసుపత్రి సేవలపై ప్రజల అభిప్రాయాలు, పనితీరు సూచికలు, ఆర్‌బీఎస్‌కే సేవలు, ఓపీ--ఐపీ సేవలు, ప్రయోగశాల పరీక్షలు, మందుల లభ్యత, ఎఫ్ఆర్ఎస్ హాజరు తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఆరోగ్య కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజారోగ్య సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డా. స్వరూప, అసిస్టెంట్ మలేరియా అధికారి బి. నాగభూషణరావు, ఎం.పీ.హెచ్.ఈ.ఓ, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# పంచదార్ల పుణ్యక్షేత్రం ఫణిగిరిపై అక్రమ మైనింగ్ రాక్షసత్వం

## పవిత్ర జలాలు కలుషితం-వైసీపీ రిలే నిరాహార దీక్షలు



(రాంబిల్లి జులై 17 ప్రభాతవార్త)

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం పంచదార్ల పుణ్యక్షేత్రం ఫణిగిరి పర్వతం అక్రమ మైనింగ్ రాక్షసత్వానికి బలైపోతుందని వైసీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా పార్లమెంట్ సభ్యుడు సీఎం రమేష్ అండదండల తో సర్వేనెంబర్1లో 2.153 హెక్టార్ల విస్తీర్ణంలో కంకర తవ్వకాలకు మైనింగ్ శాఖ అనుమతి ఇవ్వడంతో కొంతకాలంగా తవ్వకాలు జరుగుతున్నాయని ఆరోపించారు, కొండపై నిర్దేశించిన లోతుకు మించి తవ్వడంతో భారీగా బురద నీరు ఊరుతుందని పంచదార్ల పుణ్యక్షేత్రంలో సహజసిద్ధంగా ప్రవహించే భూగర్భ జలాదారులు కనుమరుగైపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు, అన్ని కాలాలలోనూ స్వచ్ఛమైన ఐదు దారుల ద్వారా నిత్యం నీరు వస్తుండగా అక్రమ తవ్వకాల వల్ల ఆ నీరు బురద నీరుగా మారిపోయిందని అన్నారు, శతాబ్దాల చరిత్ర ఉన్న ఉమా ధర్మ లింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు స్వచ్ఛమైన నీరుకు బదులు కలుషిత బురద నీరు రావడంతో భక్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ పుణ్య జలాలు కలుషితం కావడానికి అక్రమ మైనింగే కారణమని వారు ఆరోపించారు, భక్తుల భావోద్వేగాలను ప్రకృతి ప్రసాదించిన పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ సారధ్యంలో వెంకటాపురం వద్ద రెండు రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు, రోజుకు వందల లారీల్లో గ్రావెల్ తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు, అక్రమ మైనింగ్ పర్మిషన్లు కారకులైన మైనింగ్ ఏడి డి. శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మార్వో పి. సత్యనారాయణను సస్పెండ్ చేయాలని ధర్మ శ్రీ డిమాండ్ చేశారు, దేశంలో భారతీయ జనతా పార్టీ హిందూ ధర్మాన్ని కాపాడే ప్రయత్నాలు చేస్తుంటే కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులు వేల సంవత్సరాల చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రాన్ని మైనింగ్ పేరుతో అక్రమంగా తవ్వి కొండను చదును చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, రిత్విక్ కన్స్ట్రక్షన్, లక్ష్మీనరసింహ మినరల్స్ వారి మైనింగ్ ఆర్డర్లు రద్దు చేయాలని అప్పటివరకు ఈ పోరాటం ఆగదని వైసీపీ నాయకులు స్పష్టం చేశారు, అక్రమ మైనింగ్ ను ఆపకపోతే పోరాటం ఉధృతం చేస్తామని అనకాపల్లి జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ సభ్యుడు బొడ్డేటి ప్రసాద్ అన్నారు, వచ్చే రెండు రోజుల్లో మైనింగ్ ఆర్డర్లును రద్దు చేయకపోతే ఆర్డీవో ఆఫీసును, కలెక్టరేట్ ను ముట్టడిస్తామని ధర్మశ్రీ హెచ్చరించారు, వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు, వెస్ట్ గోదావరి రీజనల్ కోఆర్డినేటర్ గుడివాడ అమర్నాథ్ రేపు దీక్షలో పాల్గొంటారని తెలిపారు, ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వెంకటాపురం గ్రామంలో మంచినీటి బోర్లలో కలుషిత నీటిపై ఆందోళన చెందుతున్న ప్రజలు



పద్మనాభం, జూలై 17, ప్రభాతవార్త

మండలంలో వెంకటాపురం గ్రామంలో ఉన్న మంచినీటి బోర్లలో కలుషిత నీటి రావడం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో పలు చోట్ల సుమారు ఐదు మంచినీటి బోర్లను గత పాలకులు ప్రజలు దాహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేశారు. అయితే ఈ బోర్లు నుండి కలుషిత నీటి రావడంతో ప్రజలు తాగునీటికి నానా అవస్థలు పడుతున్నారు. ఈ బోర్లు నుండి వస్తున్న నీటిని తాగడం వల్ల గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, వృద్ధులు జ్వరాల బారిన పడుతున్నారని గ్రామ ప్రజలు వాపోయారు. అలాగే ఈ నీటిని పడుతున్న బిందులు, బక్కెట్లు అడుగుభాగమున నల్లగా తయారవుతున్నాయని ప్రజలు తెలిపారు. గత ఆరు నెలల నుంచి గ్రామ గ్రామ సచివాలయ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. కనీసం చూడడానికైనా రాలేదని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే గ్రామంలో అసంపూర్తిగా నిర్మించిన రక్షిత మంచినీటి పథకం పూర్తి కాకపోవడంతో ఇల్లులు ముందేసిన కుళాయిలు నిరుపయోగంగా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి తమ గ్రామానికి స్వచ్ఛమైన మంచినీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యను పట్టించుకోకపోతే జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తారని వారు అన్నారు.

# బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక ప్రవచన సభకు అధికారులు సహకరించాలి

పద్మనాభం, జూలై 17, ప్రభాతవార్త



పద్మనాభ మండల కాంప్లెక్స్‌లో ఈ నెల 21వ తేదీన సాయంత్రం జరగనున్న బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక సభకు అన్ని శాఖల అధికారుల సహాసాకారాలు అందించాలని ఎండిఓ చిన్నారావు, తహసిల్దార్ డి శైలజ కోరారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం లో మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో వారు మాట్లాడు తూ అన్ని శాఖల అధికారులు సమన్వయతో పనిచేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారు అన్నారు. సభా ప్రాంగణంలో పారిశుధ్య లోపం, తాగునీటి కొరత రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారన్నారు. అన్ని శాఖల అధికారులు బాధ్యతగా పనిచేసి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎం చంద్రమౌళి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హెల్మెట్‌తోనే ప్రాణరక్షణ: ఏసీపీ భవ్య



గాజువాక,జులై 17,ప్రభాతవార్త

కన్నతల్లి ప్రసాదించిన ప్రాణాన్ని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని సౌత్ సబ్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ భవ్య అన్నారు. యువనేత శ్యామ్ చౌదరి జన్మదినాన్ని పురస్కరించు కుని పాత గాజువాక కూడలిలో ట్రాఫిక్ సీఐ హుస్సేన్, ఎస్ఐ రాధాకృష్ణ, సిబ్బందితో కలిసి శనివారం వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం మరణాలకు హెల్మెట్ ధరించకపోవడమే ప్రధాన కారణమని ఆందోళన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. శ్యామ్ చౌదరి జన్మదిన వేడుకలను ఆర్భాటాలకు పోకుండా, సమాజానికి మేలు చేకూర్చేలా వినూత్నంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రాధాకృష్ణ, కాపు యువనేత తిమిరెడ్డి వెంకటేష్, తెదేపా నాయకుడు రతన్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వంద శాతం నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశం



పాడేరు,జూలై 17,ప్రభాతవార్త:

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఓటర్ల వివరాల పరిశీలనను వంద శాతం వేగంగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని మండల తహసిల్దార్లు, ఏఆర్వోలు, సూపర్వైజర్లు, బిఎల్ఓలతో ఆమె టెలికాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం ూుణ కింద మొత్తం 64,196 ఓటర్ల వివరాలు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. నియోజకవర్గాల వారీగా పెండింగ్ వివరాలు, అరకు నియోజకవర్గం, 34,540 ఓటర్లు ఉండగా పాడేరు నియోజకవర్గంలో 29,656 ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో ప్రతి ఒక్క ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో పరిశీలించాలని తప్పు ఒప్పులను క్షుణ్ణంగా సరిచూసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఇందులో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని తిరుమాని శ్రీ పూజ, జాయింట్ కలెక్టర్ బీఎల్ఓలు, ఏఆర్వోలు క్షేత్రస్థాయిలో పర్యటించి, ఓటర్ల స్థితిగతులను ప్రత్యక్షంగా పరిశీలించాలని శని, ఆదివారం కూడ పనిచేసి ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా వంద శాతం పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్ఓ ఏం వి ఎస్ లోకేశ్వరరావు జిల్లాలోని పలువురు అదనపు ఏఆర్వోలు, తహసిల్దార్లు, బిఎల్వోలు, ఎన్నికల విభాగం సిబ్బంది, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# రూ.21 లక్షల కోరమాండల్ సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభం



గాజువాక,జులై 17,ప్రభాతవార్త

కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ యాజమాన్యం నిర్మించిన పలు అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) ప్రారంభించారు. శ్రీహరిపురం జీవీఎంసీ హైస్కూల్ ఆవరణలో రూ.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక లైబ్రరీని, గుల్లలపాలెం కుంచమ్మ కాలనీలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం గుల్లల పాలెం కమ్యూనిటీ హాల్ ఆవరణలో రూ.6 లక్షలతో నిర్మించిన కిచెన్ షెడ్‌ను ప్రారంభించి మాట్లాడారు. స్థానిక ప్రాంతాల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు సీఎస్ఆర్ నిధులు కేటాయించిన కోరమాండల్ యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# యువత కలల సాకారానికి కృషి చేయాలి

గాజువాక,జులై 17,ప్రభాతవార్త



నాణ్యమైన విద్య, ఉపాధి, సమాన అవకాశాలు, వివక్ష లేని ఆదర్శ సమాజమే నేటి యువత కలలని.. వాటిని సాకారం చేయాల్సిన బాధ్యత నాయకులు, అధ్యాపకులపై ఉందని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో శుక్రవారం విద్యార్థినుల అభినందన సమావేశం నిర్వహించారు. ఇటీవల విశాఖలో మానవ హక్కుల కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో 'యువత కలల సాకారం' అనే అంశంపై ప్రసంగించి ప్రతిభ చాటిన కళాశాల విద్యార్థినులు శ్రేయ, సాక్షి, అఫ్రీన్‌లను ఆమె అభినందించారు. విద్యార్థినులకు ఎన్ఎస్ఎస్ ద్వారా ఈ అవకాశం కల్పించిన జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయ దేవిలను శ్లాఘించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

# సాలిగ్రామపురంలో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర



విశాఖపట్నం, జులై 17,ప్రభాతవార్త

సాలిగ్రామపురంలోని శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో జూలై 16వ తేదీ సాయంత్రం 4:00 గంటలకు శ్రీ జగన్నాథ స్వామి రథయాత్రను ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రాంగణం నుండి ప్రారంభమైన రథయాత్ర కుడివైపు తిరిగి ఇనార్బిట్ మాల్ ప్రహరీ గోడకు ఆనుకుని ఉన్న రహదారి మీదుగా మాల్ ముందు భాగానికి చేరుకుని, అక్కడి నుంచి పోర్ట్ గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రి రహదారి మీదుగా జాతీయ రహదారి–16కు చేరుకుని, ఎడమవైపు తిరిగి ఇండియన్ ఆయిల్ వరకు ప్రయాణించి, అక్కడ నుంచి మళ్లీ ఎడమవైపు తిరిగి పోర్ట్ శ్రీ సీతారామ కళ్యాణ మండపానికి చేరుకుంది. ఇక్కడే శ్రీ జగన్నాథ స్వామివారు తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక ఉత్సవాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ సందర్భంగా జూలై 17 నుండి 23, 2026 వరకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత సుసంపన్నం చేసేందుకు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. విశాఖపట్నం నగర ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రథయాత్రను విజయవంతం చేయడంతో ఆలయ కమిటీ ఆనందం వ్యక్తం చేసింది.

# 6వ రోజుకు చేరిన మాజీ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి భద్రాచలం పాదయాత్ర

గాజువాక,జులై 17,ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డ్ మాజీ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి వార్డులోని తుంగ్లాం నుంచి చేపట్టిన భద్రాచలం పాదయాత్ర శుక్రవారం నాటికి 6వ రోజుకు చేరుకుంది. యాత్ర జగ్గంపేటకు చేరుకున్న సందర్భంగా అన్నవరం దేవస్థానం పాలకవర్గ సభ్యుడు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆయనను కలిసి సన్మానించారు. ఈ యాత్ర విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. మరోవైపు తుంగ్లాం గ్రామానికి చెందిన ఎస్‌కేఎస్ఎమ్ క్యాటరింగ్ అధినేత రాము బృందం దారి మధ్యలో పాదయాత్ర బృందాన్ని కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.



# గంటాను కలిసిన ఫీజు రెగ్యులేటరీ కమిటీ సభ్యుడు హరిప్రకాష్

విశాఖపట్నం, జులై 17ప్రభాత వార్త

ఏపీ ఫీజు రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నియమితులైన ప్రొఫెసర్ హరిప్రకాష్ శుక్రవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఎంవీపీ కాలనీలోని క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రా యూనివర్సిటీ దూర విద్యా విభాగం డైరక్టర్‌గా పని చేసిన హరిప్రకాష్ కొత్త బాధ్యతల్లో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని గంటా ఆకాంక్షించారు.

# మహిళలకు సైబర్ భద్రతపై అవగాహన

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో 150 మంది మహిళలకు సైబర్ భద్రత సూచనలు చేసిన పోలీస్ కమిషనర్

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త

సైబర్ నేరాలపై మహిళల్లో అవగాహన పెంపొందించేందుకు విశాఖపట్నం నగర భద్రతా మండలి, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సంయుక్తంగా శుక్రవారం సైబర్ భద్రత అవగాహన సదస్సు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సదస్సుకు విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ముఖ్య అతిథిగా హాజరై సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగే మోసాలు, పెట్టుబడుల పేరుతో మోసాలు, ఓటీపీ మోసాలు, ఫిషింగ్, క్యూఆర్ కోడ్ మోసాలు, సామాజిక మాధ్యమాల ద్వారా జరిగే మోసాల గురించి మహిళలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను ఎలా మోసగిస్తున్నారో పోలీసులు ఛేదించిన పలు వాస్తవ ఘటనలను ఉదాహరణగా వివరించారు. అలాగే ఇటీవల పెరుగుతున్న మధ్యవర్తి బ్యాంకు ఖాతాల (మ్యూల్ బ్యాంక్ ఖాతాలు) ప్రమాదంపై హెచ్చరిస్తూ, ఇతరులు తమ బ్యాంకు ఖాతాలను డబ్బు లావాదేవీల కోసం ఉపయోగించుకునేందుకు అనుమతించవద్దని సూచించారు. అలా చేస్తే చట్టపరమైన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 జాతీయ సైబర్ నేరాల సహాయ కేంద్రంకు ఫోన్ చేయడంతో పాటు, జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదు పోర్టల్‌లో వెంటనే ఫిర్యాదు చేయాలని కమిషనర్ సూచించారు. సకాలంలో ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును నిలిపివేసి తిరిగి పొందే అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. సదస్సులో మహిళలు ఉత్సాహంగా పాల్గొని సైబర్ భద్రతకు సంబంధించిన పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. తమను, తమ కుటుంబ సభ్యులను సైబర్ నేరాల నుంచి ఎలా రక్షించుకోవాలనే అంశాలపై ఆచరణాత్మక సూచనలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి వేదిక కల్పించిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రధాన కార్యనిర్వాహక అధికారి రవి ఈ., మహిళల సంఘం వ్యవస్థాపకులు వాఫిరా, సిమృతి, కార్యక్రమ సమన్వయకర్తలు కిషోర్ దాసరి, సీమా సిక్రిల సేవలను నగర భద్రతా మండలి అభినందించింది. విద్యాసంస్థలు, కార్పొరేట్ సంస్థలు, సామాజిక సంఘాల్లో ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ సైబర్ భద్రతపై చైతన్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి కొనసాగిస్తామని నగర భద్రతా మండలి తెలిపింది.



# హైకోర్టు ఆదేశాల అమలు..

## అమ్మతల్లి ఎస్టేట్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత



విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త

హైకోర్టు ఉత్తర్వుల అమలు నేపథ్యంలో జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు శుక్రవారం ఎల్లమ్మతోటలోని అమ్మతల్లి ఎస్టేట్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. జీవీఎంసీ సౌత్ జోన్ 31వ వార్డు పరిధిలోని ఎల్లమ్మతోటలో ఉన్న అమ్మతల్లి ఎస్టేట్ భవనంలో అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన సెల్లార్‌లోని షాపులు, భవనం పైభాగంలో నిర్మించిన పెంట్‌హౌస్‌లను తొలగించే చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని సిటీ ప్లానర్ ధనంజయ రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ హరిదాస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఝాన్సీ లక్ష్మి ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది నిర్వహించారు. అమ్మతల్లి ఎస్టేట్‌లో జరిగిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరుతూ ఎర్రంశెట్టి షావుకారు వరప్రసాద్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో డబ్ల్యూపీ నెం. 27492/2021పై విచారణ జరిపిన హైకోర్టు అక్రమ నిర్మాణాలను తొలగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఆ ఉత్తర్వులు అమలులో జాప్యం జరగడంతో సంబంధిత అధికారులు కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని పేర్కొంటూ దాఖలైన కాంటెంప్ట్ ఆఫ్ కోర్టు కేసు నెం. 2555/2025లో వచ్చిన ఉత్తర్వుల మేరకు తాజాగా కూల్చివేత చర్యలు చేపట్టినట్లు టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు. హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే అక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగించి, న్యాయస్థానం ఉత్తర్వులను అమలు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# జీవీఎంసీ ఎంప్లాయీస్ గ్రీవెన్స్ డేకు 67 వినతులు

## ఉద్యోగుల సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు : అదనపు కమిషనర్ పి.ఎం.సత్యవేణి

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శుక్రవారం నిర్వహిస్తున్న "ఎంప్లాయీస్ గ్రీవెన్స్ డే" కార్యక్రమాన్ని జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ (జనరల్) పి.ఎం.సత్యవేణి ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు ఉద్యోగుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు వ్యక్తిగత, సేవా సంబంధిత సమస్యలపై మొత్తం 67 వినతులు సమర్పించారు. ఉద్యోగుల సంక్షేమానికి జీవీఎంసీ యాజమాన్యం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖాధిపతులు నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అదనపు కమిషనర్ అధికారులను ఆదేశించారు. అందిన వినతుల్లో ఇంజినీరింగ్ విభాగానికి 34, సి అండ్ డి విభాగానికి 15, మానిటరింగ్ సెల్‌కు 9, యూసీడీ విభాగానికి 4, టౌన్ ప్లానింగ్ విభాగానికి 2, ప్రజారోగ్య విభాగానికి 2, ఏఓ (డీ అండ్ ఏ) విభాగానికి 1 వినతి వచ్చినట్లు ఆమె తెలిపారు. ప్రతి నెల మూడో శుక్రవారం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని అధికారులు, ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని పి.ఎం.సత్యవేణి సూచించారు. ఉద్యోగులకు ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులు ఉంటే వాటిని వ్రాతపూర్వకంగా సమర్పిస్తే పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి. నరేష్ కుమార్, వ్యయ పరిశీలకులు సి. వాసుదేవరెడ్డి, జోనల్ కమిషనర్లు బి.ఆర్.ఎస్. శేషాద్రి, బి.హేమవతి, నారాయణరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 19 వినతులు

## నిర్ణీత గడువులోగా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు: చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకరరావు

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త :



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ (జీవీఎంసీ)లో నిర్వహించిన టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో మొత్తం 19 వినతులు స్వీకరించినట్లు జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకరరావు తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో చీఫ్ సిటీ ప్లానర్ ఎ. ప్రభాకరరావు ఆధ్వర్యంలో సిటీ ప్లానర్లు, డిప్యూటీ సిటీ ప్లానర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈసారి అందిన 19 వినతుల్లో మధురవాడ జోన్ నుంచి 4, నార్త్ జోన్ నుంచి 4, గాజువాక జోన్ నుంచి 3, ఈస్ట్ జోన్ నుంచి 2, సౌత్ జోన్ నుంచి 2, అనకాపల్లి జోన్ నుంచి 2, వెస్ట్ జోన్ నుంచి 1, పెందుర్తి జోన్ నుంచి 1 వినతులు అందినట్లు వెల్లడించారు. ప్రజల నుంచి స్వీకరించిన వినతులు, ఫిర్యాదులపై సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్ణీత గడువులోగా స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని చీఫ్ సిటీ ప్లానర్ ఆదేశించారు. పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించిన ఫిర్యాదులు, అర్జీలు, ఇతర సమస్యలను ప్రతి శుక్రవారం నిర్వహించే టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ ద్వారా ప్రజలు నేరుగా నమోదు చేసుకోవచ్చని ఎ.ప్రభాకరరావు తెలిపారు.

# 27వ వార్డులో బావి స్థలాన్ని ప్రజావసరాలకు ఉపయోగించాలి

## జేసీకి స్థానికులు వినతిపత్రం అందజేత



విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధి 27వ వార్డులో కుమ్మరి వీధిలో వున్న బావి స్థలాన్ని వార్డు ప్రజావస రాలకు ఉపయోగించాలని కోరుతూ జీవీఎంసీ సౌత్ జోన్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌కు బిజెపి నాయకులు చొక్కా యాదగిరి రెడ్డి స్థానికులతో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డు మాజీ కార్పొరేటర్ గొలగాని బుజ్జి, జనసేన వార్డు ప్రెసిడెంట్ చంటి, మాజీ కార్పొరేటర్ టాక్సీ రాజు, అన్నపూర్ణ, కే లక్ష్మి, జి రవీంద్ర, వి రాము, గణేష్, నాయుడు, రాజేష్, టైలర్ నిర్మల, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో నేడు 'భాజెన్ జ్యామింగ్ 2.0' కార్యక్రమం

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త

ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ యువ వాలంటీర్ల ఆధ్వర్యంలో 'భాజెన్ జ్యామింగ్ 2.0' కార్యక్రమం శనివారం సాయంత్రం 5 గంటలకు విశాఖపట్నం పోర్ట్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో 'ది నిర్వాణ స్టేషన్' బృందం ప్రత్యక్ష సంగీత ప్రదర్శన ఇవ్వనుండగా, పాల్గొనేవారికి మార్గదర్శక ధ్యానం కూడా నిర్వహించనున్నారు. అలాగే 'గ్రీన్ వైజాగ్' కార్యక్రమంలో భాగంగా 13 వేల స్థానిక జాతుల మొక్కల నాటడం, వాటి సంరక్షణ కోసం నిధుల సేకరణ చేపట్టనున్నారు. నగరవాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. మిగతా వివరాలకు ఫోన్ నంబర్: 7013753804లో సంప్రదించాలని కోరారు.


## సబ్ ఎడిటర్స్ కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. వార్తలో సబ్ ఎడిటర్స్‌గా పనిచేయుటకు అర్హులైన అభ్యర్థులు కావలెను.

## అభ్యర్థులకు కావలసిన అర్హతలు

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో 20-07-2026 సోమవారం ఉదయం 10గం.కు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

## వార్త కార్యాలయం

జీవీఎంసీ ఎలిమెంటరీ స్కూలు ఎదురుగా, దుర్గా గణపతి గుడి వెనుక రోడ్డు, సీతమ్మపేట, విశాఖపట్నం, ఫోన్ నెం. 9848306312

18skl13:18skl13.qxd 17-07-2026 20:59 Page 1



## పారదర్శకంగా ప్రతీ రైతుకు యూరియా అందిస్తాం

### మండల వ్యవసాయాధికారి అప్పారావు



**సంతబొమ్మాళి, జూలై 17, ప్రభాతవార్త :**

మండలంలో ప్రతి రైతుకు ఆధార్ కార్డులో ఉన్న భూ ప్రాప్తికి పారదర్శకంగా యూరియా అందిస్తామని మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు స్పష్టం చేశారు. సంతబొమ్మాళి మండలంలోని నౌపడ, చిన్న తుంగాం, దండు గోపాలపురం, గోవిందపురం రైతు సేవా కేంద్రాలలో యూరియా పంపిణీని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఐదేకర వరి పంట మొదటి డోసు నిమిత్తం అందుబాటులో ఉంచిన 6 వేల పైచిలుకు యూరియా బస్తాలు పంపిణీ చేశామన్నారు. ఇప్పటి వరకు మర్రిపాడు, కె.నౌపడ2, దండుగోపాలపురం, వడ్డితాండ్ర, చిన్నతుంగాం, సంతబొమ్మాళి-1, సంతబొమ్మాళి-2 మరియు గోవిందపురం రైతుసేవాకేంద్రాల్లో రైతుల భూ కమతాలను బట్టి ప్రభుత్వం నిర్దేశించిన ఏ.పి.ఐ.ఎం.ఎస్ అప్లికేషన్ ద్వారా పారదర్శకంగా పంపిణీ చేశామన్నారు. ఇదే విధంగా మండలంలోని మిగిలిన రైతు సేవా కేంద్రాలలో కూడా త్వరలో మొదటి విడత యూరియా పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ పంపిణీలో వ్యవసాయ శాఖ సిబ్బందితో పాటు పిఏసిఎస్ సిబ్బంది కూడా పూర్తి సహకారం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏ.ఈ.ఓ లు గొండు శ్రీధర్, మెండ పావని, పి.ఏ.సి.ఎస్ సి.ఈ.ఓ ఇచ్ఛాపురం మాధురి, వి.ఏ.ఏ లు బాకి స్నేహారెడ్డి, పొన్నాడ మృదుల, ప్రధాన శివ, గణేష్, యమున, జయశ్రీ, అనిల్, శశిభూషణరావు, మోహిని, పి.ఏ.సి.ఎస్ సిబ్బంది నరేష్, మధు, రాము, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలల్లో డ్రై డే-ఫ్రైడే కార్యక్రమం



**టెక్కలి, జూలై 17, ప్రభాతవార్త :**

ప్రతి శుక్రవారం డ్రై డే-ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం టెక్కలి గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎం.రేణుక ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థినిలకు దోమలు ద్వారా వ్యాపించే వ్యాధులను తెలిపారు. పాఠశాల పరిధిలో ఉన్న ఆర్.ఓ ప్లాంట్లను, వాటర్ ట్యాంకులను, మరుగుదొడ్ల పరిశుభ్రతను పరిశీలించారు. సదరు పాఠశాలల వంటగది నుంచి వచ్చే తడి చెత్తను ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌కు అందజేసే విధంగా తగు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. మధ్యాహ్న భోజన ఆహార పదార్థాల పరిశుభ్రతను పరిశీలించారు. స్వచ్ఛభారత్ మిషన్ నిధులతో చేపడుతున్న నూతన మరుగుదొడ్ల నిర్మాణాలను పర్యవేక్షించారు. విద్యార్థినిల ఆరోగ్య భద్రతకై తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కె.సింహాద్రి, సదరు పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, హెల్త్ సిబ్బంది , పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో పరామర్శ



**కంచిలి, జూలై 17 ప్రభాతవార్త :**

మండలం నారాయణపురం గ్రామంలో మరణించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దిల బాలాజీ అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పరామర్శించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాదిన రామారావు, యువత మద్దిల ఆనంద్, బొద్ద హరిబాబు, మద్దిల భాస్కరరావు, నారాయణపురం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మత్స్య అవతారంలో జగన్నాథుడు

**కంచిలి, జూలై 17, ప్రభాతవార్త :**

స్థానిక మఠం కంచిలి గ్రామంలో కొలువై ఉన్న జగన్నాథస్వామి సోమవారం మత్స్య అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. జగన్నాథ, బలభద్ర, సుభద్ర రథయాత్రలో భాగంగా దేవతామూర్తులు గుడించా మందిరంలో ప్రజలకు దర్శనం కల్పించడంతో వందలాది మంది ప్రజలు భగవంతుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే కేసులు

**ఆమదాలవలస, జూలై 17, (ప్రభాతవార్త) :**



మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు ఆరవ్ వర్మపై పోలీసులు తప్పుడు కేసులు రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని వైకాపా నియోజవర్గం ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ ఆరోపించారు. శుక్రవారం వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 18 ఏళ్ల యువకుడిపై హత్యాయత్నంతో సహా పలు తీవ్రమైన నేరపూరితమైన సెక్షన్‌లో కేసులు నమోదు చేసి జైలుకు తరలించడం దారుణమన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం పోలీసులు వ్యవస్థలను తారుమారు చేయడం అన్యాయమన్నారు. చదువుతున్న విద్యార్థిపై రాజకీయ కక్షతో ఇలాంటి తప్పుడు సెక్షన్లు నమోదు చేసి జైలుకు పంపించడం రాజకీయ కోణంలో భాగమేనని అన్నారు. ఎరువులు కోసం నిలబడి కాంతమ్మ మరణిస్తే ఏ ఒక్కరూ పరామర్శించలేదన్నారు. కాంతమ్మది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని అన్నారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సురవరపు నాగేశ్వరరావు, మెట్ట వసంతరావు, వైకాపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు వద్దు.. విద్యే ముద్దు




**వీరఘట్టం, జూలై 17, ప్రభాతవార్త :**

మత్తు పదార్థాలు వద్దు.. విద్యే ముద్దు అంటూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, సిబ్బంది శుక్రవారం ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. మాదకద్రవ్యాలు, గంజాయి, మద్యం, ఇతర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు వ్యతిరేకంగా ఉండాలని వారు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ పాఠశాల ప్రాంగణం నుండి ప్రారంభమై వీరఘట్టం ప్రధాన కూడలి వరకు కొనసాగింది. ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని 'మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి–ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపండి', 'గంజాయికి నో చెప్పండి', 'మద్యం మానండి–కుటుంబాన్ని కాపాడండి', 'యువతే దేశ భవిష్యత్తు–వ్యసనాలకు బానిసలు కావద్దు' వంటి నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. మండల విద్యాశాఖ అధికారులు డి.గౌరునాయుడు, ఆర్.ఆనందరావులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సోంబర, జిల్లా సైన్స్ అధికారి జి.లక్ష్మణరావు, సీనియర్ ఉపాధ్యాయులు అన్ను వెంకటరావు, గర్భాన శ్రీనివాసరావు, క్రిష్ణకుమారి, గంగాధర్ , తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకే ఎన్నికలు

**కోటబొమ్మాళి, జూలై 17, ప్రభాతవార్త :**




విద్యార్థి నాయకత్వాన్ని పెంపొందించడం, ప్రజాస్వామ్య విలువలను విద్యార్థులకు పరిచయం చేయడం, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంకోసమే ఎస్పీఎల్, ఏఎస్పీఎల్ ఎన్నికలు నిర్వహించామని స్థానిక ఆదిత్య పాఠశాల కరస్పాండెంట్ అప్పన్న అన్నారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులకు ఎస్పీఎల్, ఏఎస్పీఎస్ ఎన్నికలు నిర్వహించామని ఈ ఎన్నికల ద్వారా విద్యార్థులకు ప్రజాస్వామ్య ఎన్నికల విధానం గురించి ప్రత్యక్ష అవగాహన కల్పించబడిందన్నారు. అభ్యర్థుల నామినేషన్లు, ప్రచారం, ఓటింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు వంటి ప్రతి దశను నిజమైన ఎన్నికల తరహాలో నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. ఎన్నికలో విజయం సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఐతంలో డిప్లొమా తరగతులు ప్రారంభం



**టెక్కలి, జూలై 17, ప్రభాతవార్త :**

టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (ఐతం)లో 2026–27 విద్యా సంవత్సరానికి తొలి సంవత్సరం డిప్లొమా విద్యార్థుల తరగతులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరావు మాట్లాడుతూ సాంకేతిక విద్యతో పాటు క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసానికి విద్యార్థులు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కళాశాలలోని ఆధునిక ప్రయోగశాలలు, గ్రంథాలయం, శిక్షణ, ప్లేస్‌మెంట్ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు కళాశాల విద్యా విధానం, అకాడమిక్ నిబంధనలు, శిక్షణ కార్యక్రమాలు, కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కె.మధుకుమార్, టి.నాగరాజు, డిప్లొమా డైరెక్టర్ డా. బి.శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. తొలి సంవత్సరం డిప్లొమా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ప్రజాదర్బార్‌తో సమస్యలు పరిష్కారం : కూన

**ఆమదాలవలస, జూలై 17, (ప్రభాతవార్త):**



ప్రజాదర్బార్‌తో ప్రజా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతివారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. టిడిపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని అన్నారు. ప్రజా పాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. ప్రజల నుండి వచ్చిన పలు వినతులు తెలుసుకొని సంబంధిత శాఖల అధికారులతో వెంటనే మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ముఖ్యంగా నియోజకవర్గంలో త్రాగునీరు, పారిశుధ్య, రోడ్లు, విద్యుత్, పింఛన్లు, గృహ నిర్మాణం వంటి సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, మండల పార్టీ నాయకులు నూకరాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు సంపదరావు మురళీధర్, రెడ్డి రాంబాబు, నాగళ్ళ మురళీధర్, పివికే రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఇలా అయితే చదువు చెప్పేదెలా..!

### గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎంలు లేక ఇబ్బందులు



**వీరఘట్టం, జూలై 17, ప్రభాతవార్త :**

విద్యార్థులకు పాఠాలు బోధించేందుకే ఉపాధ్యాయులు. కానీ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో మాత్రం వారు విద్యార్థులకు సరిగా పాఠాలు చెప్పే విధంగా సమయం లేకపోవడంతో వారంతా సతమతమవుతూ ఇలా అయితే... చదువులు ఎలా... అంటూ వారికి వారే ప్రశ్నించుకున్న సందర్భాలు ఎదురవుతున్నాయి. ప్రతి గిరిజన సంక్షేమం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఏఎనఎంలు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వీరు 24 గంటలు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంది. అటువంటిది ఆశ్రమ పాఠశాలల్లో వీరిని నియమించకపోవడంలో ఆంతర్యం ఏమిటి అని గిరిజన సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. వీరు లేకపోవడంతో విద్యార్థులకు ఏమైనా రోగాలు వచ్చేటప్పుడు పాఠాలు బోధించవలసిన ఉపాధ్యాయులే వీరిని సమీప ఆసుపత్రులకు తీసుకు వెళ్ళవలసిన ఆగత్యం ఏర్పడింది. దీంతో ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు దాపురిస్తున్నాయి. దీని కారణంగా సకాలంలో సిలబస్ పూర్తి కాకపోవడమే కాకుండా, వెనుకబడిన విద్యార్థులపై కూడా ప్రత్యేక దృష్టిని కనబరచలేకపోతున్నారు. విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణకు ఏఎనఎంలు నియమించాలని కూడా ఇటీవల రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సందర్భాలు కూడా ఉన్నాయి. బిసి, సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఏఎనఎం లను నియమిస్తున్నప్పుడు ఇక్కడ ఎందుకు నియమించడం లేదని కూడా ప్రశ్నించింది. అంతేకాకుండా రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కూడా గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో నియమిస్తామంటూ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తొలి సంతకం కూడా చేశారు. అయితే రెండేళ్లు పూర్తయినప్పటికీ దాన్ని అమలు చేసిన దాఖలాలు కనిపించడం లేదని గిరిజన సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఇప్పటికే ఉపాధ్యాయులకు విద్యా వ్యవస్థలో పనిభారం ఎక్కువైనప్పటికీ అదనంగా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు వీరు కొంత సమయాన్ని వెచ్చించడంతో విద్యాబోధనలో వెనుకబడిపోతామేమోనని వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఏఎనఎంలను నియమించాలని గిరిజన సంఘాలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## రిజిస్ట్రేషన్ సేవలను ప్రైవేట్ పరం చేసే జీఓ ఉపసంహరించుకోవాలి

**ఇచ్ఛాపురం, జూలై 17, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన సేవలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తూ జారీ చేసిన జీఓ నెంబర్ 396ను వెంటనే ఉపసంహరించుకోవాలని దస్తావేజు లేఖరులు, సహాయకులు, స్టాంప్ వెండర్లు ప్రభుత్వాన్ని కోరారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఫ్రంట్ ఆఫీసులను ఏర్పాటు చేసి వాటిని కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తే దస్తావేజు లేఖరులు, వారి సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు జీవనోపాధి కోల్పోవల్సి వస్తోందని అన్నారు. ప్రభుత్వం విజ్ఞతతో ఆలోచించి పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్య విధానం ప్రతిపాదనను విరమించుకోవాలని కోరుతూ మకుమ్మడిగా ఈ నెల 20 నుంచి 31వ తేదీ వరకు పెన్‌డౌన్ చేయడానికి నిర్ణయించినట్లు తెలిపారు.

## షైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపికైన స్వర్ణభారతి విద్యార్థులు



**ఇచ్ఛాపురం, జూలై 17, ప్రభాతవార్త :**

స్థానిక స్వర్ణభారతి ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్‌లో పదవ తరగతి చదివిన విద్యార్థులు వి.వెంకట జీవన్, పి.లయ షైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపికవ్వడం పట్ల విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ ఇద్దరు విద్యార్థులు ఎంపికవ్వడం చాలా ఆనందించదగ్గ విషయమని ఈ సందర్భంగా విద్యార్థులన" చైర్మన్ తులసీదాస్‌రెడ్డి, ఎంఈఓ 1 కె.సూర్యారావు, ఎంఈఓ2 విశ్వనాథం, ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ అభినందించారు.

## జిల్లా పరిషత్ సమావేశంలో మండల సమస్యలు

**కంచిలి, జూలై 17, ప్రభాతవార్త :**



శ్రీకాకుళం జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి కంచిలి మండల సమస్యలను ప్రస్తావించారు. గంగాసాగరంకు కొత్త షట్టర్లు బిగించాలి. పైడిగాం ఆయకట్ట వద్ద తాత్కాలిక మరామ్మత్తులు చేపట్టాలి. కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకు రైతులకు సబ్సిడీ ద్వారా పనిముట్లు అనగా ట్రాక్టర్లు, నూర్పు మిషన్లు, దమ్ము, దుక్కు సెట్లు, స్ప్రే పంప్‌లు వగైరా ఇవ్వలేదు. ఈ సీజన్‌లో ఇస్తారా ఇవ్వరా చెప్పాలి. కంచిలి మండల ఏఈఆరఓ (తహసీల్దార్) బిఎలఓ మరియు బిఎలఏ లతో మరల సమావేశం ఏర్పాటు చెయ్యాలి. గురువారం ఏఈఆరఓ పనితీరుపై కలెక్టర్‌కు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. పెద్ద శ్రీరాంపురం పంచాయతీ గ్రామంలో 11 ఓట్లు ఎన్యుమరేషన్ ఫార్మ్ ఇవ్వనందుకు గాను, వారి యొక్క ఓట్లు గల్లంతుపై వివరాలు కావాలని కోరారు.

## షైనింగ్ స్టార్ అవార్డులకు జెఎంజె విద్యార్థుల ఎంపిక

**కంచిలి, జూలై 17, ప్రభాతవార్త :**

కంచిలి జెఎంజె ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ శౌరి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డులకు ఎంపిక చేస్తుందని ఇందులో భాగంగా కంచిలి జేఎంజే ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు 2025–26వ సంవత్సరం గాను స్టేట్ థర్డ్ ర్యాంక్ టెక్కలి డివిజన్‌లో ఫస్ట్ ర్యాంక్ సాధించిన దీక్షిత రౌళో 600 మార్కులు గాను 597, శ్రీవిద్య 600 మార్కులు గాను 591, దీపికా బ్రదర్ 600 మార్కులకు 587 సాధించడంతో వీరికి రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుకి ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. సందర్భంగా ముగ్గురు విద్యార్థులకు కరస్పాండెంట్ ఫాతిమా మేరి, సిస్టర్ శౌరీతోపాటు అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఇరిగేషన్ ప్రాజెక్టుల ఆలస్యానికి ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యమే

### -ఎమ్మెల్యే, పీయూసీ కమిటీ చైర్మన్ కూన

**ఆమదాలవలస, జూలై 17, (ప్రభాతవార్త) :**



ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి ఇంజనీరింగ్ అధికారులే కారణమని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ ఆరోపించారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సకాలంలో చేరవేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే రవికుమార్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీటి సమస్యల పరిష్కారం, విద్యా మరియు వైద్య సేవల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, వాటిని అధికారులు ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తే ప్రభుత్వ లక్ష్యాలు వేగంగా ప్రజలకు చేరువవుతాయని ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## పవన్‌కల్యాణ్ ఆరోగ్యంగా ఉండాలని దుర్గమ్మకు పూజలు

**రాజాం, జూలై 17, ప్రభాతవార్త :**



జన సేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న జనసేన నాయకుడు మీసేవ వ్యవస్థాపకుడు గండి చిరంజీవిలు నవదుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చిరంజీవులు మాట్లాడుతూ మా అధినేత పవన్ కళ్యాణ్ ఆరోగ్యంగా ఉండి ప్రజలకు సేవ చేసే విధంగా చూడాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయం బయట ఉన్న బిక్షాటన చేసే వాళ్లకు పండ్లు పంపిణీ చేశారు. ఆయనతోపాటు బాడీ బిల్డింగ్ జిల్లా సెక్రెటరీ కారు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ ప్రదేశాల్లో ఆక్రమణ బోర్డులు ఏర్పాటు చేస్తున్న కమిషనర్



**రాజాం, జూలై 17, ప్రభాతవార్త :**

రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని వార్డుల్లో జన నివాసాల మధ్య ఉండే ఖాళీ ప్రాంతాల్లో ఉన్న భూముల్లో ఈ భూమి మున్సిపాలిటీకి చెందినదని నోటీసు బోర్డులు పెడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జన నివాసాల మధ్య ఉన్న ఖాళీ ప్రాంత భూమి యజమానులు భూమిని కొనుగోలు చేసి ఖాళీగా వదిలేయడంతో ఆ ప్రాంతంలో పిచ్చి మొక్కలు దట్టంగా పెరగడంతో పాటు విష సర్పాలు, డ్రైనేజీ సమస్యలతో చుట్టుపక్కల చాలా ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి ఈ విధంగా బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ విషయాన్ని భూమి యజమానులు గ్రహించి ఖాళీ ప్రాంతంలో ఉన్న పిచ్చి మొక్క తొలగించి చుట్టుపక్కల వరకు ఇబ్బందులు పడకుండా చేయాలని తెలిపారు. ఈ విధంగా చేయని యెడల వారిపై తమ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గిరిజన గ్రామాలను జీవవైవిధ్య గ్రామాలుగా తీర్చిదిద్దాలి

**కొత్తూరు, జూలై 17, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని మహాసింగి వెలుగు సంఘ కార్యాలయంలో ఈడి బాబురావు నాయుడు ఆధ్వర్యంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని మండలాల సహజ వ్యవసాయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ అధికారి ప్రకాష్ మాట్లాడుతూ సిబ్బంది ఇప్పట వరకు సాధించిన ప్రగతిని అభినందిస్తూ, రాబోయే రోజుల్లో నిర్దేశించిన లక్ష్యాలను మరింత సమర్థంగా సాధించాలని సూచించారు. అనంతరం బాబురావు నాయుడు మాట్లాడుతూ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని అన్ని గిరిజన గ్రామాలను దశలవారీగా జీవవైవిధ్య గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపు నిచ్చారు. 2026 సంవత్సరాన్ని విత్తనం నుంచి విత్తనం వరకు అనే లక్ష్య సంవత్సరంగా నిర్ణయించిన నేపథ్యంలో రైతులందరినీ ఆ దిశగా చైతన్యపరచాలని సూచించారు. ప్రతి సిబ్బంది తమ స్వంత పొలాన్ని ఆదర్శ వ్యవసాయ క్షేత్రంగా అభివృద్ధి చేసి రైతులకు ఆదర్శంగా నిలవాలని, గిరిజన గ్రామాల్లో పండించే స్థానిక పంటల విత్తనాలను సంరక్షించేందుకు గ్రామ స్థాయిలో విత్తన నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. వెలుగు సంఘం సంచాలకుడు సంజీవరావు మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో ఈ ఏడాది నుంచి విత్తనోత్సవాలను ప్రారంభించినట్లు తెలిపారు. స్థానిక విత్తనాల పరిరక్షణ, వినియోగంపై రైతుల్లో అవగాహన పెంపొందించేందుకు కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని చెప్పారు. బాబురావు నాయుడు, ప్రాంతీయ అధికారి ప్రకాష్, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ జిల్లా ప్రాజెక్టు నిర్వాహకురాలు స్వర్ణలత, సహజ వ్యవసాయ విభాగం ప్రతినిధులు, వెలుగు సంఘం సంచాలకుడు సంజీవరావు, ఏడు మండలాల క్షేత్ర నిర్వహణ బృందాలు, గ్రామవనరుల వ్యక్తులు, రైతు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## డిజిటల్ విధానంతో పారదర్శకంగా ఎరువుల పంపిణీ



### - రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

**కోటబొమ్మాళి, జులై 17, ప్రభాతవార్త :**

కూటమి ప్రభుత్వం అన్నదాతలకు అండగా ఉండేందుకు, ఖరీఫ్‌లో ఎరువుల కొరత అన్నది రాకుండా ఉండేందుకు డిజిటల్ విధానాన్ని అందుకుని, బ్లాక్ మార్కెట్లకు ఎరువులు తరలి పోకుండా డిజిటల్ విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నేతృత్వంలో పారదర్శకతే ప్రాధాన్యమని భావిస్తూ నిరంతరం సంబంధిత ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు, గతంలో మాదిరిగా కాకుండా ఎవ్వరికీ ఏ ఇబ్బందీ లేకుండా (అపైమ్స్ 2.0) అనే డిజిటల్ విధానాన్ని తీసుకుని వచ్చి అర్హులయిన ప్రతి ఒక్కరికీ ఎరువులు పంపిణీ చేస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ముఖ్యంగా ప్రస్తుత ఖరీఫ్ కు శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి 37 వేల టన్నులకు పైగా (37,707) యూరియా అవసరం కాగా సిద్ధంగా ఉన్నాయని, ఇప్పటికే (20,966) యూరియా జిల్లాకు చేరుకుందని అధికారులు స్పష్టం చేశారు. రైతుల భూ వివరాలు, పంట రకం, సాగు విస్తీర్ణాన్ని అనుసరించి శాస్త్రీయ సిఫారసుల మేరకే ఈ డిజిటల్ వ్యవస్థ ద్వారా ఎరువుల అర్హతను లెక్కించి పంపిణీ చేస్తున్నామని, ఒకవేళ ఎవ్వరైనా ఆన్లైన్లో నమోదు కాకపోతే ఆందోళన చెందాల్సిన పని లేదని భరోసా ఇచ్చారు. ఈ అత్యాధునిక సాంకేతికత ద్వారా నిల్వలు, విక్రయాలను ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తుందని, దీనివల్ల బ్లాక్ మార్కెట్ నియంత్రణకు, అక్రమ మళ్లింపులకు పూర్తిగా అడ్డుకట్ట పడుతుందని మంత్రి భరోసా ఇచ్చారు.

## ఎస్‌విఎం విద్యార్థి షైనింగ్ స్టార్ అవార్డ్‌కు ఎంపిక

**కోటబొమ్మాళి, జూలై 17, ప్రభాతవార్త :**



కొత్తపల్లి ఎస్‌విఎం ఉన్నత పాఠశాలకు చెందిన ముదిలి రమ్య (దంత) 2025–26 సంవత్సరంలో జరిగిన పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచింది. ఈ మేరకు 560 మార్కులు సాధించి ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్ అవార్డ్‌కు ఎంపికైనట్లు పాఠశాల కరెస్పాండెంట్ నౌపడ రామారావు తెలిపారు. అయితే ఈ అవార్డ్ వచ్చినందుకు తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు మంచి గౌరవం తీసుకొచ్చిందని పాఠశాల డైరెక్టర్ శివాజీ నాయుడు, సలహాదారు నౌపడ సింహాచలం, ప్రిన్సిపల్ కర్రి రామగోపాలరావు విద్యార్థినిని అభినందించారు.

## రైతులకు అన్నివిధాలా ప్రభుత్వం ఆదుకోవాలి



**సరుబుజ్జిలి, జూలై 17, ప్రభాతవార్త :**

చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు, నూనె గింజలు, వాణిజ్య పంటలు సాగును ప్రోత్సహించాలని, రైతులకు 100% సబ్సిడీతో విత్తనాలు పంపిణీ చేయాలని, సరిపడా ఎరువులు అందజేయాలని, ప్రాజెక్టులు, చెరువుల్లో నీరు పొలాలకు అందేలా చూడాలని, సహజ ఎరువుల తయారీపై రైతులకు శిక్షణ ఇవ్వాలని, ప్రకృతి వ్యవసాయాన్ని పెంచాలని బిజెపి మండల మహిళా అధ్యక్షురాలు బాడాన యమను కోరారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మండంలో ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయ అనుబంధ శాఖలకు చెందిన అధికారులు రైతులకు తక్కువ నీటితో, నీరు లేకుండా పంటలు పండించే (పి.ఎం.డి.ఎస్.) వంటి పంటల విధానంపై అవగాహన కల్పించాలని కోరారు.

## 'ఇండస్' స్కూల్ సరికొత్త చరిత్ర

**ఎచ్చెర్ల, జూలై 17, ప్రభాతవార్త :**

ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్ మే 2026లో జరిగిన ఇంటర్నేషనల్ బాకలారియేట్ డిప్లొమా ప్రోగ్రామ్ (ఐబీడీపీ) పరీక్షలలో చరిత్ర సృష్టించింది. ఈ స్కూల్‌కు చెందిన విద్యార్థులు రుహాన్ గుదేలి, సుజయ్ రెడ్డి సురుకుంట ప్రపంచ వ్యాప్తంగా అత్యంత అరుదైన 45కి 45 పర్ఫెక్ట్ స్కోర్ సాధించి గ్లోబల్ టాపర్స్‌గా నిలిచారు. వీరితో పాటు మరో 12 మంది విద్యార్థులు 40కి పైగా పాయింట్లతో అద్భుత ప్రతిభ కనబరిచారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం చాలా స్వల్ప శాతం మంది ఐబీ అభ్యర్థులు మాత్రమే ఈ పర్ఫెక్ట్ 45 స్కోరును సాధించగలుగుతారు. అలాంటిది ఒకే బ్యాచ్‌కి చెందిన ఇద్దరు విద్యార్థులు ఒకే సంవత్సరంలో ఈ మైలురాయిని అందుకోవడం విశేషం. ఇది ఇండస్ స్కూల్‌లోని విద్యా ప్రమాణాలకు నిదర్శనం. టాపర్లలో ఒకరైన రుహాన్ గుదేలి నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్ లో మ్యాథమెటిక్స్ ప్రవేశం పొందారు. సుజయ్ రెడ్డి సురుకుంట ఎన్‌వైయూ స్టెర్న్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఫైనాన్స్ చదివేందుకు అడ్మిషన్ సంపాదించారు. ఈ ఫలితాల పరంపర కేవలం టాపర్లకే పరిమితం కాలేదు. ఈ గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ నుంచి మొత్తం 12 మంది విద్యార్థులు 40 అంతకంటే ఎక్కువ పాయింట్లు సాధించారు.

18vzm15:18vzm15.qxd 17-07-2026 21:51 Page 1



విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## పలు గ్రామాల్లో విబిజి రామ్ జి పనులు పరిశీలించిన సెంట్రల్ టీమ్ మెంబర్




గరుగుబిల్లి, జూలై 17, ప్రభాతవార్త:

వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ పథకం నిధుల తో పంట పొలాల్లో రైతులు పెంపకం చేపడుతున్న మొక్కల చుట్టూ కందకాలు నిర్మించడం వల్ల ఎంతో ఉపయోగమని వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా (మిషన్ వి బి జి రాంజీ)పథకము సెంట్రల్ మెంబర్ సుగుణాకరరావు అన్నారు. మండల పరిధిలోని పెద్దూరు, చిలకాము, రావివలస,ఉద్దవోలు గ్రామాల్లో వికసిత్తు భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ (వి బి జి రాంజీ) పథకంలో మొక్కల చుట్టూ చేపడుతున్న కందకాల పనుల ను సెంట్రల్ టీమ్ మెంబర్ సుగుణాకర రావు గురువారం అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ త్రివిక్రమరావుతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా మండల విబిజి రాంజీ పథకం అధికారులకు ప్రస్తుతం చేపడుతున్న పనులకు సంబంధించి సెంట్రల్ టీమ్ మెంబర్ సుగుణాకరరావు తగు సూచనలు సలహాలను అందజేశారు. అనంతరం సెంట్రల్ టీమ్ మెంబర్ సుగుణాకర రావు మాట్లాడుతూ ప్రస్తుతం చేపడుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో ఈనెల 1వ తేదీ నుంచి కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన వికషిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ పథకంపై వేతనదారులకు మరింత అవగాహన కల్పించాల్సి ఉందని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు 125 రోజులు పాటు పనులు కల్పించడంతో పాటు పల్లెలకు దీర్ఘకాలిక ఆసులను సృష్టించేందుకు కేంద్ర ప్రభుత్వం వి బి జి రామ్ జి పథకమును తీసుకురావడం జరిగింద న్నారు. డుమా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ టి త్రివిక్రమరావు మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ప్రస్తుతం చేపడుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సాంకేతిక సహాయకులు మరియు క్షేత్ర సహాయకులకు సూచించారు. కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు బలగ మల్లేశ్వరరావు, గంట వంశీ, తెర్లి చిన్నమ్మలు, జి దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## భైరిపురంలో పారిశుధ్య పనులు షురూ



మెరకముడిదాం, జూలై 17, ప్రభాతవార్త,:

భైరిపురంలో మాజీ సర్పంచ్ కెంగువ ధనుంజయ ఆధ్వర్యంలో కాలువల్లో పూడికలు తీయడంతో పాటు బ్లీచింగ్ జల్లడం జరిగింది. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, పారిశు ధ్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు చీపురుపల్లి వాసి ఎంపిక



చీపురుపల్లి ,జూలై 17, ప్రభాతవార్త :

పవర్ లిఫ్టింగ్ ఇండియా నేషనల్ మాస్టర్స్ ఛాంపియన్షిప్ కు చీపురుపల్లి కి చెందిన వైవి ప్రసాద్ ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.చీపురుపల్లికి చెందిన వై.వి. ప్రసాద్, 19-07-2026న ఛత్రపతి సంభాజీనగర్‌లో జరగనున్న పవర్‌లిఫ్టింగ్ ఇండియా నేషనల్ మాస్టర్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనడం చీపురుపల్లికి తగిన గుర్తింపు లభించిందని పలు అభినందిస్తున్నారు. జాతీయస్థాయిలో చీపురుపల్లి పేరు వినపడడానికి చీపురుపల్లి వాసి ప్రసాద్ ప్రతిదీ కావడం హర్షనీయమంటూ పరువు అభినందనలు తెలుపుతున్నారు.వారి కృషి, క్రమశిక్షణ, అంకితభావం చీపురుపల్లిలో ఏర్పాటుచేసిన రెప్‌ఎక్స్‌ట్రీమ్ జిమ్ కు కూడా ఎంతో గౌరవాన్ని గౌరవాన్ని తీసుకొచ్చాయి అంటూ పరువు ప్రసంశిస్తున్నారు. జాతీయస్థాయి పోటీల్లో కూడా ప్రసాద్ పథకాన్ని సాధించి చీపురుపల్లికి తిరుగు రావాలని పలువురు స్వాగతం పలుకుతున్నారు.

## నలుగురు పేకాట జూదరుల అరెస్ట్

శృంగవరపుకోట,జూలై17,ప్రభాతవార్త :

నలుగురు పేకాట జూదరులను అరెస్ట్ చేశామని ఎస్ఐ నవీన్ పడాల్ తెలిపారు.మండలంలోని జెడ్ కుమరాం గ్రామ శివారు ఒక మామిడితోటలో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేశామని నలుగురును అరెస్ట్ చేసి వారివద్ద నున్న 5,130నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ నవీన్ పడాల్ తెలిపారు.

## నెల్లిమర్లలో ఘనంగా వారాహి అమ్మవారి నవరాత్రులు



నెల్లిమర్ల, జూలై 17, ప్రభాతవార్త :

పట్టణ పరిధిలోని బృందావన్ వ్యాలీ లేఅవుట్లో ఉన్న శ్రీ వారాహి అమ్మవారి పీఠంలో గుప్త నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. అర్చకులు పి. సంతోష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఈ నెల 15న ఆషాఢ శుద్ధ పాడ్యమి రోజున ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రతిరోజూ ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చనలు, హోమాలు నిర్వహిస్తున్నారు. రాత్రి 11 నుంచి వేకువ జామున 4 గంటల వరకు పంచామృత సహిత ఫలోదకాలతో అభిషేకం, అలంకరణ జరిపిస్తున్నట్లు అర్చకులు తెలిపారు. ఈ నెల 24వ తేదీ దశమి వరకు ఉత్సవాలు కొనసాగుతాయని చెప్పారు. ఆ రోజున ఉదయం 9.59కి మహా పూర్ణాహుతి కార్యక్రమం, అనంతరం భారీ అన్న సమారాధన ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారి అనుగ్రహం పొందాలని కోరారు.

## ప్రతీ కార్యకర్తకు అండగా నిలుస్తాం : ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట,జూలై17,ప్రభాతవార్త :

టీడీపీ పార్టీని నమ్ముకున్న ప్రతీ కార్యకర్తకు అండగా నిలుస్తామని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన టీడీపీ పార్టీ కార్యకర్త పంచముఖ అప్పారావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.ఈమేరకు ఎమ్మెల్యే కోళ్ల శుక్రవారం ధర్మవరంలోని మృతిని కంటుంభాన్ని పరామర్శించి పార్టీ తరుపునుంచి ఐదు లక్షల రూపాయల భీమా చెక్కును అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు నియోజకవర్గంలో తొమ్మిది మంది కార్యకర్తలు మరణాంచారని 45 లక్షల రూపాయల చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు.అలాగే ధర్మవరం గ్రామంలో జల్ జీవన్ మిషన్ నిధులు ద్వారా మంజూరైన ఐదు లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన తాగునీటి కుళాయిలను ఎమ్మెల్యే కోళ్ల ప్రారంభించారు.అదేవిధంగా గ్రామంలో కృష్ణా ఆలయం నిర్మాణానికి పదివేల రూపాయలు తమ విరాళంగా అందజేశారు.కార్యక్రమంలో ఏస్.కోట పీఏసీఎస్ ఛైర్మన్ జీఎస్ నాయుడు,పీఏసీఎస్ ఛైర్మన్ మేడపురెడ్డి శ్రీను,మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్, పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకూడదు..
## అధికారులకు సూచించిన ఎమ్మెల్యే



చీపురుపల్లి, జూలై 17, ప్రభాతవార్త:

ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా అధికారులు ఎప్పటికప్పుడే పరిష్కారం జరపాలని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అధికారులకు సూచించారు. శుక్రవారం నాడు చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం ప్రారంభంలో ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పలువురు లబ్ధిదారుల నుండి ఫిర్యాదులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పరిష్కారం కాని సమస్యలు ఎక్కువ అయినందుక కారణంగా ప్రస్తుతం ఫిర్యాదుల విభాగం పెరిగిందని అధికారులు దృష్టి సారించి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు... ఈ సందర్భంగా చీపురుపల్లి గరివిడి మేరకముదుదాం గుర్ల మండలాల నుండి అర్జీదారులు సమర్పించిన సుమారు 136 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. ప్రత్యేకించి రెవెన్యూ విభాగానికి సంబంధించి 55 ఫిర్యాదులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖకు సంబంధించి 20 ఫిర్యాదులు, పంచాయతీ రజ్ సంబంధించి 11 ఫిర్యాదులు, అధిక సంఖ్యలో అధికారులకు చేరాయి. డిడిఓ కే హేమ్సుందర్, ఆర్డిఓ, ఎంపీడీవో ఐ సురేష్, తాసిల్దార్ సంతోష్ కుమార్, చీపురుపల్లి గరివిడి మెరకముదుదాం గుర్ల మండలాల ఎంపీడీవోలు తాసిల్దార్లు వివిధ శాఖల అధికారులతో తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు, గవిడి నాగరాజు, దన్నాన రామచంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

## తడి , పొడి చెత్త విధానంపై అవగాహన

రామభద్రపురం, జులై 17, ప్రభాత వార్త :

పంచాయతీ రాజ్ కమీషనర్ ఆదేశాల మేరకు ఘన వ్యర్థాల నిర్వహణ కొరకు 45 రోజుల ప్రణాళిక సూచించారు. దానిలో భాగంగా గౌరవ ఎంపీడీవో ఈరోజు తారాపురం, కొట్టక్కి గ్రామపంచాయతీల కార్యక్రమంలో పాల్గొన్నారు.45.డేస్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా బిన్ -బ్యాగ్. విధానం పై పబ్లిక్ కి అవగాహన కల్పించారు. తడి చెత్త డైలీ గ్రీన్ అంబాసిడర్‌కి పొడి చెత్త స్వచ్ఛ రథం నకు అందచేసేలా ప్రాక్టికల్‌గా అవగాహన కల్పించారు. స్వచ్ఛ రథం దానికి అందజేసి తద్వారా వచ్చిన ఆదాయంలో నిత్యవసర వస్తువులు సంపాదించుకోవచ్చు అని తెలియజేసియున్నారు. డిప్యూటీ ఎంపీడీవో రత్నం, ఏవో పాల్గొన్నారు.

## పక్కా ఓటర్ల జాబితా తయారీలో భాగస్వాములు కావాలి



నెల్లిమర్ల, జూలై 17, ప్రభాతవార్త :

పక్కా ఓటర్ల జాబితా తయారీలో రాజకీయ పక్షాలు భాగస్వాములు కావాలని నెల్లిమర్ల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి ఆశయ్య సూచించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆయన శుక్రవారం పలు రాజకీయ పక్షాల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆశయ్య మాట్లాడారు. సర్ ప్రక్రియ ను నియోజకవర్గంలో పకడ్బందీగా నిర్వహించినట్లు వెల్లడించారు. అర్హత ఉన్న ఏ ఓటర్ కు నష్టం జరగకుండా, ఒకే పేరు రెండుసార్లు రాకుండా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఓటర్ల జాబితా తయారీలో గ్రామాల్లో రాజకీయ పక్షాల ప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు తమ సిబ్బందికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో తాసిల్దారు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కే శ్రీకాంత్, ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ కీర్తన, సిబ్బంది సత్తిబాబు, భాస్కర రావు, రాజకీయ పక్షాల ప్రతినిధులు గేదెల రాజారావు, సముద్రపు రామారావు, అప్పికొండ రవికుమార్, చందక గోవిందరావు, ఎడ్ల గోవిందరావు, మహంతి శ్రీనివాసరావు, కనకల పద్మనాభం, కిల్లంపల్లి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి మెప్పుకోసం మంత్రి ఫేక్ టీడీపీ చేరికలు



సాలూరు, జూలై 17, ప్రభాతవార్త :

సాలూరు నియోజకవర్గంలో వైసీపీని వీడి టీడీపీలోకి వందలకుటుంబాలు చేరుతున్నాయని వార్తల్లో నిజం ఎంతో తాడోపేడో తేల్చడానికి మంత్రి సంధ్యారాణి, మండల టీడీపీ నాయకులు కానీ బహిరంగ చర్చకు సిద్ధమా అని మాజీ డిప్యూటీ సీఎం ఛాలెంజ్ చేశారు.శుక్రవారం రాజన్నదొర నివాసం వద్ద మీడియా ప్రెస్మీట్ ఏర్పాటు చేసి గిరిజన మంత్రిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎం చంద్రబాబు అలాగే మంత్రి నారా లోకేష్ మెప్పుకోసం మీటింగ్లు ఏర్పాటుచేసి కొందరు టీడీపీ వారికే టీడీపీకండువాలు కప్పి వైసీపీ కుటుంబాలని చెప్పి ఆర్భాటం చేయడం మంత్రి సంధ్యారాణికి వెన్నతోపెట్టిన విద్యని విమర్శించారు.అలాగే వైసీపీలో ఉన్న టీడీపీ గూఢచారులతో ఆ సమావేశాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వదిలి తెలుగుదేశం పార్టీలోకి గిరిజన వందల కుటుంబాలు చేరుతున్నట్టు డప్పుకొట్టి పచ్చి అబద్ధాలు చెప్పించడం ఆ పంచాయతీ మాజీ ప్రెసిడెంట్లు ఇంకా కాగిరిజనులు తీవ్రంగా ఖండిస్తు న్నారని స్పష్టం చేశారు. అందువలన రేపో ఎల్లుండో విలేకరుల సమక్షంలో మంత్రి లేక టీడీపీ నాయకులకు దమ్ముంటే ఆ పంచాయతీ గ్రామాల్లో దీనిపై చర్చించి ఏది నిజమో ఏది అబద్దమో తేల్చుకుందామని సవాల్ విసిరారు.అలాగే మంత్రి మా గిరిజన మహిళ కాబట్టి గౌరవం ఇస్తూ నేను తగ్గుతున్నానని అలాగే బరితెగించి మాట్లాడడం నా నైజం కాదని మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర స్పష్టం చేశారు.వైసీపీ మాజీ ఎంపీపీ ప్రమీల,ముత్యాలనాయుడు,పెద్దిబాబు,గణపతి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరికాతోటలో పల్లె నిద్ర : రూరల్ సీఐ



రామభద్రపురం, జులై 17,ప్రభాత వార్త :

విజయనగరం జిల్లా ఎస్పి ఆర్. దామోదర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు అరికతోట గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్న బొబ్బిలి రూరల్ సీఐ , రామభద్రపురం ఎస్ఐ, విజయనగరం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆర్. దామోదర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న “పల్లె నిద్ర” కార్యక్రమంలో భాగంగా నేడు బొబ్బిలి రూరల్ సర్కిల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఆర్. మల్లికార్జున రావు, రామభద్రపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి. జ్ఞాన ప్రసాద్ కలిసి అరికతోట గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి, రాత్రి గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో గంజాయి, ఇతర మత్తుపదార్థాల దుష్పరిణామాలు, యువత వాటికి ఎలా ఆకర్షితులవుతున్నారో, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి యువతను చెడు మార్గంలో వెళ్లకుండా పర్యవేక్షించాలని సూచించారు.అదేవిధంగా మహిళలపై నేరాల నివారణ, మహిళలు, బాలికల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుమానాస్పద సంఘటనలు వెంటనే పోలీసులకు తెలియజేయాల్సిన అవసరాన్ని వివరించారు.సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ మోసాలు, వాటి బారిన పడకుండా ఉండేందుకు వ్యక్తిగత, బ్యాంకింగ్ మరియు డిజిటల్ సమాచారం గోప్యంగా ఉంచడం, అపరిచిత లింకులు, ఓటీపీలు, క్యూఆర్ కోడ్‌లు, నకిలీ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## పంటల బీమాను నమోదు చేసుకోవాలి : ఏవో



శృంగవరపుకోట,జూలై17, ప్రభాతవార్త :

రైతులు పంటల బీమాను నమోదు చేసుకోవాలని ఏఓ రవీంద్ర తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని ప్రతీ రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రకృతిలో హెచ్చుతగ్గులు వలన సకాలంలో వర్షాలు కురవకపోవడం రైతులు పండించే పంటలకు నష్టం వాటిల్లడం తరువాత రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తుందన్నారు.అందువలన పంటల బీమా నమోదు చేసుకోవాలని తెలిపారు.వరి పంటకు ఎకరానికి 200,మొక్కజొన్న 165, నువ్వులు 65 రూపాయలు చెల్లించాలన్నారు. వరి పంటకు ఆగస్టు15, మొక్కజొన్న,నువ్వుల పంటలకు జూలై 31వ తేదీ వరకు చెల్లించాలని ప్రభుత్వం ప్రకటించిందన్నారు.ప్రస్తుతం మండలంలో పదివేల ఎకరాలు రైతులు వరి సాగుచేస్తున్నారని ఏఓ రవీంద్ర తెలిపారు.

## భాగ్యలక్ష్మి సేవాసంస్థ వలంటీర్లతో నిత్యవసరాలు పంపిణీ



సాలూరు, జూలై17, ప్రభాతవార్త :

మన్యం జిల్లా పరిధిలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలకు నిత్యావసర సరుకులు భాగ్యలక్ష్మి స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తామని సంస్థ సెక్రటరీ భాగ్యలక్ష్మి తెలిపారు శుక్రవారం ఉదయం బంగారమ్మ కాలనీలో ఉన్న ఆమె ఆఫీసులో విలేకరుల తో మాట్లాడుతు వెల్ఫేర్ ఫౌండేషన్ జార్ఖండ్ సంస్థ ఆర్థిక సహకారంతో వాలంటీర్ల ద్వారా పేదలకు ఉచితంగా నిత్యావసర సరుకులు అందిస్తామన్నారు. దీనికిగాను వాలంటీర్ గా చేరే ఆసక్తి ఉన్నవారు ఇంటర్మీడి యట్ చదువుకొని అలాగే ఆండ్రాయిడ్ సెల్ ఫోన్ కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవ చ్చన్నారు.అంతేకాకుండా వాలంటీర్లకు శ్రమకుతగిన నెలకు గౌరవ వేతనం సంస్థ ద్వారా చెల్లిస్తామన్నారు.అలాగే ఎవరికైన ఇంట్రెస్ట్ ఉంటే 8985175138 ఈ నెంబర్‌ను సంప్రదించాలని భాగ్యలక్ష్మి తెలిపారు.

## బెల్ట్ షాపులపై దాడి .. ఆరు మద్యం సీసాలు స్వాధీనం



కురుపాం, జూలై17, ప్రభాతవార్త :

అక్రమంగా మద్యం నిల్వ ఉంచి బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదు చేయటం జరుగుతుంది ఎస్ఐ పి. రమేష్ నాయుడు అన్నారు. శుక్రవారం నీలకంఠాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల నీలకంఠపురం గ్రామ శివారులో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న పోకిరి గ్రామానికి చెందిన బిద్దీక పాల్గుణ వద్ద 180 మి.లీ. సామర్థ్యం గల 6 ఐఎంఎఫ్ సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.ఇతని పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏపిడీఈఈ సెట్‌లో కురుపాం విద్యార్థినులకు స్టేట్ రాంక్

కురుపాం, జూలై17, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ డిప్లమో ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2026 లో కురుపాం ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివిన ఇద్దరు విద్యార్థులు స్టేట్ ర్యాంకులు వరుసగా జె. పవిత్ర 80 వ ర్యాంకు, పి తేజస్వి 182 వ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపల్ రామలక్ష్మి తెలిపారు. రాష్ట్రస్థాయి పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు విద్యార్థుల కు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ , సిబ్బంది శుభాభినందనలు తెలియజేసురు.

## గిరిజన బిడ్డలకు నాణ్యమైన విద్యను అందిస్తాం



### డీసీఎంఎస్ చైర్మన్ గొంప క్రిష్ణ

శృంగవరపుకోట,జూలై17, ప్రభాతవార్త :

గిరిజన బిడ్డలకు నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఉమ్మడి విజయనగరం డీసీఎంఎస్ చైర్మన్ గొంప క్రిష్ణ తెలిపారు.శుక్రవారం మండలంలోని దారపర్తి పంచాయతీ కురిడి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో గొంప క్రిష్ణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కురిడి గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేయాలని గ్రామస్థులు,గిరిజన సంఘం నాయకులు తమ ద్వారా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు,ఎంపీ శ్రీభరత్,జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేయడంతో మంత్రి లోకేష్ బాబు స్పందించి గ్రామంలో వెంటనే పాఠలను ఏర్పాటు చేయాలని ఆదేశించారన్నారు. ఈమేరకు కురిడి గ్రామంలో పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు,ఉపాధ్యాయులు,గిరిజన కుటుంబాలు పాల్గొన్నారు.

## జగన్ 2.0 సూపర్ యాప్ ఆవిష్కరణ




పార్వతీపురం, జూలై, ప్రభాతవార్త:

రాష్ట్రంలో అరాచక పాలనతో సోషల్ మీడియా వేదికలో ప్రభుత్వాన్ని విమర్శించినా, దౌర్జన్యాలను, అవినీతిని, అన్యాయాలను, కనీసం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అడిగినా వారిని తీవ్రంగా వేధిస్తూ, సోషల్ మీడియా వేదికలో ఆ సమాచారాన్ని తొలగించడం వంటి అన్యాయాలను ధీటుగా ఎదుర్కొనేందుకు మన పార్టీ కార్యక్రమాలు, కార్యకర్తల కోసం జగన్ 2.0 సూపర్ యాప్ పార్టీ అధినేత తీసుకురావడం జరిగినది అన్నారు. శుక్రవారం నాడు నియోజకవర్గ స్థాయిలో నియోజకవర్గ సమన్వయకర్త అలజంగి జోగారావు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి క్యాంప్ కార్యాలయంలో జగన్ 2.0 సూపర్ యాప్ ను ఆవిష్కరించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ యాప్ ను గురువారం పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది అని అన్నారు. ప్రతి కార్యకర్త తన అభిప్రాయాన్ని యాప్ లో నేరుగా చెప్పుకోవచ్చు. పార్టీ నేతలంతా నేరుగా కార్యకర్తలతో టచ్ ఉండేలా యాప్ రూపకల్పన. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఇందులో నిరభ్యంతరంగా చెప్పుకోవచ్చు. తమపై అన్యాయంగా, అక్రమంగా పెట్టిన కేసుల వివరాలు మన కార్యకర్తలు పంచుకోవచ్చు అని అన్నారు. వేధింపులకు గురైన వారు యాప్ లో వివరాలు తెలపవచ్చు అని తెలుపుతూ పార్టీ శ్రేణులు అందరూ తప్పకుండా ఈ యాప్ ను మీ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకుని వినియోగంలోకి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మూడు మండలాలు, పురపాలక సంఘం పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పాత గౌరీ శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేయాలి : కలెక్టర్



విజయనగరం, జులై 17, ప్రభాతవార్త:

జిల్లాలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి సానుకూల వాతావరణం ఉందని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి స్పష్టం చేశారు. భూసేకరణను త్వరగా పూర్తి చేసి, ప్రతిపాదిత పరిశ్రమలకు అందజేయాలని, అవసరమైన అనుమతులను వెంటవెంటనే మంజూరు చేయాలని ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన సమావేశంలో, జిల్లాలో ప్రతిపాదిత పరిశ్రమలు, వాటి స్థితిగతులపై కలెక్టర్ సమీక్షించారు. ముఖ్యంగా విశాఖలో జరిగిన ఇండస్ట్రియల్ సమ్మిట్‌లో ఎంఓయు కుదిరిన పరిశ్రమలపై ప్రధానంగా దృష్టి సారించి, ఆయా పరిశ్రమల వారీగా సమీక్షించారు. ఎంఓయుల జరిగిన స్టీల్ ఎక్సేంజ్ ఆఫ్ ఇండియా, స్టీల్ ఎక్సేంజ్ ఇన్‌ఫ్రా లాజిస్టిక్స్, అన్నుమి స్పేస్ కార్పొరేషన్, వైశాఖి గ్రోత్ కారిడార్, రుషి డెకర్స్, ఎలైట్‌లాజిక్స్ ఎగ్జిమ్ ఏజెన్సీ తదితర కంపెనీల ప్రతినిధులతో ఆన్‌లైన్లో మాట్లాడి, ఆయా పరిశ్రమల స్థాపన పురోగతిని తెలుసుకున్నారు. జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సహకారాన్ని అందిస్తుందని, వీలైనంత త్వరగా పరిశ్రమలను ఏర్పాటు చేయాలని కోరారు. నిర్దేశిత గడువులోగా భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి పారిశ్రామికవేత్తలకు భూములను అప్పగించాలని ఆర్‌డిఓలను ఆదేశించారు. అదేవిధంగా పూసపాటిరేగ మండలం జి.చోడవరంలో 155.92 ఎకరాల్లో టాయ్ పార్క్, బొండపల్లి మండలం అంబటివలసలో 50 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్, గరివిడి మండలం కాపుసంభాంలో 26.71 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్క్, గజపతినగరం మండలం మరుపల్లిలో 100 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్, ఎల్.కోట మండలం శ్రీరాంపురం, మల్లివీడువద్ద 74.59 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్టీల్‌ప్లాంట్, బాడంగి మండలం ఆకులకట్టవద్ద 208.69 ఎకరాల్లో ఫుడ్‌పార్క్, ఎస్.కోటలో జెఎస్డబ్ల్యు ఇండస్ట్రియల్ పార్క్, గంట్యాడ మండలం నందాంలో ప్రతిపాదిత పరిశ్రమల ప్రగతిని, భూసేకరణకు సంబంధించిన అంశాలను కలెక్టర్ సమీక్షించారు. సమావేశంలో పరిశ్రమలశాఖ జిఎం కరుణాకర్, ఆర్డీవోలు సుధాసాగర్, సుధారాణి, రామ్మోహన్, ఏపిఐఐసి అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం : ఎమ్మెల్యే

కురుపాం, జూలై17,ప్రభాతవార్త :

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం గుమ్మలక్ష్మీపురంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి వినతిని స్వయంగా పరిశీలించిన సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రజా దర్బార్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ప్రజలు ధైర్యంగా తమ సమస్యలను తెలియజేస్తే వాటి పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో కురుపాం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్ పర్సన్ కడ్రక కళావతి, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదన్ రావు, రాష్ట్ర నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబు, గరుగుబిల్లి ఎంపీపీ ఉరిటి రామారావు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్, గుమ్మలక్ష్మీపురం, గరుగుబిల్లి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, మరడాన నారాయణ స్వామి, క్లస్టర్ ఇన్ ఛార్జ్ సుకేష్ చంద్ర పండా, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెదపెంకిలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన బృందం

బలిజిపేట ,జూలై 17, ప్రభాతవార్త :

బలిజపేట మండలం పెదపెంకి గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద సుమారు ఐదు కోట్ల 80 లక్షల రూపాయలు బియ్యంతో అభివృద్ధి పనులను నిర్వహించారు గ్రామంలో ప్రత్యేకంగా డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరిచే విధంగా శ్రద్ధ తీసుకున్నారు డ్రైనేజీ పనులను కొత్తరకం డ్రైనేజీ వ్యవస్థను తీసుకొచ్చి మ్యాజిక్ డ్రైన్ ఏర్పాటు చేయడం జరిగింది అదేవిధంగా గ్రామంలో వివిధ రకాల సిసి రోడ్లను నిర్మాణం జరిగాయి ఈ పనులను పరిశీలించడానికి ప్రత్యేక పరిశీలన బృందం వచ్చి పరిశీలించారు. కార్యక్రమంలో ప్రత్యేక పరిశీలన బృందం, ఏపీవో కేశ్వర, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు విన్న మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు



భోగాపురం, జూలై 17, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఏపీ మార్క్‌ఫెడ్ ఛైర్మన్, నెల్లిమర్ల టీడీపీ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలోని తన స్వగృహంలో “ప్రజా దర్బార్” కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజలు భూ సమస్యలు, సీసీ రోడ్ల నిర్మాణం, కాలువల అభివృద్ధి, విద్యుత్ సమస్యలు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, గత ప్రభుత్వ హయాంలో రీ-సర్వే కారణంగా ఏర్పడిన సమస్యలు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని కోరుతూ వినతులు సమర్పించారు.వినతులను స్వీకరించిన కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని, ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భోగాపురం మండల టీడీపీ అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఆకిరి ప్రసాద్, అధికార ప్రతినిధి నీలాపు అప్పలరామిరెడ్డి, కవులవాడ ఎంపీటీసీ ప్రతినిధి కోరాడ రాము, టీడీపీ నాయకుడు రీసు రమణతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డీ పట్టా భూములకు వన్‌బి మంజూరు కోరుతూ ఎమ్మెల్యేకి వినతి

గరివిడి, జూలై 17, ప్రభాత వార్త:

మండలంలోని కాపు శంబాం రైతులు తమ డి పట్టా భూములకు వన్ బి మంజూరు చేయాలని చీపురుపల్లి లో ఎమ్మెల్యే కళా వెంకట రావు నిర్వహించిన పి జి ఆర్ ఎస్ లో ఆయనకు వినతిపత్రం సమర్పించారు. తమ సమస్య పరిష్కరించాలని వారు విన్నవించారు. డి పట్టా కింద భూముల కేటాయించారు కానీ రెవెన్యూ రికార్డులైన వన్ బి రిజిస్టర్ లో పేర్లు నమోదు కాలేదని వారు తమ గోడు వెళ్లగక్కారు. పంట రుణాలు, ప్రభుత్వ పథకాలు పొందలేక పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అధికారులు కి సూచించారు.కాగా జనసేన నాయకుడు చందక బాల కృష్ణ రైతుల తరపున ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశారు.

# మెస్సీ మ్యాజిక్ ఫైనల్లోనూ కొనసాగేనా?

## చివరి నిమిషం గోల్స్‌తో చెలరేగుతున్న అర్జెంటీనా * వరుసగా రెండో కప్‌తో చరిత్ర సృష్టించే దిశగా మెస్సీ సేన



**అట్లాంటా, జులై 17:** సాకర్ వరల్డ్‌కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా చివరి నిమిషం గోల్స్‌తో చెలరేగుతోంది. వరుసగా రెండో కప్ అందు కోవడంపై దృష్టి సారించింది. ఫైనల్లో యూరోపియన్ ఛాంపియన్ స్పెయిన్ తో తలపడనుంది. ఫైనల్లోనూ నెగ్గి చరిత్ర సాధించాలని మెస్సీ సేన పట్టుదలతో ఉంది. అట్లాంటా వేదికగా జరిగిన రెండో సెమీఫైనల్లో నూ ఇంగ్లాండ్‌ను చివరి నిమిషాల గోల్స్‌తో అర్జెంటీనా చిత్తుచేసింది. బ్రెజిల్ తర్వాత వరుసగా రెండు సార్లు ప్రపంచకప్ గెలిచిన జట్టుగా రికార్డు సృష్టించే దిశగా అర్జెంటీనా ఫైనల్లోకి దూసుకెళ్లింది. క్వార్టర్ ఫైనల్, సెమీఫైనల్లో మెస్సీని ఆపడంపైనే ప్రత్యర్థి జట్లు దృష్టి పెట్టగా, అర్జెంటీనా ఆ అవకాశంగా మల్చుకుని గెలుపొందింది. వరుసగా రెండో ఫైనల్ సమరానికి సిద్ధమైంది.

**ఇంగ్లాండ్ ఆధిక్యం చాటినా..**

ఫుట్‌బాల్‌లో దిగ్గజాల ప్రత్యర్థుల మధ్య జరిగిన సెమీఫైనల్ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. దీంతో తొలిఅర్థభాగం గోల్ లెస్‌గా ముగిసింది. 55వ నిమిషంలో అంథోని గోర్డాన్ ఇంగ్లాండ్‌కు మెరుపు గోల్ అందించి ఆ జట్టును 1–0తో ఆధిక్యంలో నిలిపాడు. మ్యాచ్ చివరి దశకు వచ్చే వరకు కూడా అర్జెంటీనా గోల్స్ సమం చేయడంలో విఫలమవడంతో అందరూ ఇంగ్లాండ్ గెలుస్తుందని భావించారు. ఇంగ్లాండ్ శిబిరంలో సంబరాలు కూడా మొదలయ్యాయి. 1966 తర్వాత తొలిసారి వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరువయ్యామని ఇంగ్లాండ్ ప్లేయర్లు కూడా అతివిశ్వాసానికి పోయారు.

**కొంపముంచిన అతి**

గోల్ కొట్టిన తర్వాత ఇంగ్లాండ్ చేసిన వ్యూహాత్మక తప్పిదమే మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసింది. రెండో గోల్ కోసం ప్రయత్నించి అర్జెంటీనాను కోలుకోలేని దెబ్బ తీయాల్సింది పోయి, ఇంగ్లాండ్ ఆటగాళ్లు డిఫెన్స్‌తో కాలయాపన చేయాలని చూశారు. బంతిని తమ ఆధీనంలో ఉంచుకుని మ్యాచ్‌ను ముగించాలనే అతి జాగ్రత్తతో ఇంగ్లాండ్ ఆట డిఫెన్సివ్‌గా మారింది. ఇక్కడే మరోసారి డిఫెండింగ్ ఛాంపియన్ అద్భుతం చేసింది.

**మెస్సీ మ్యాజిక్, మెరుపు గోల్స్**

గత మ్యాచ్‌ల్లోలాగే చివరి నిమిషం గోల్స్‌తో చెలరేగింది. మెస్సీతో పాటు కోచ్ థామస్ టుచెల్ పన్నిన వ్యూహాలు అద్భుతంగా పనిచేశాయి.గోల్ వెనుకబడినప్పటికీ అర్జెంటీనా తమ ఆట తీరును మార్చలేదు. మైదానంలో తన ఆలోచనలు, వ్యూహాలతో మ్యాచ్‌ను శాసించగలనని మెస్సీ మరోసారి నిరూపించాడు. మెస్సీని గోల్స్ చేయకుండా ఆపగలిగింది కానీ, అతను మ్యాచ్‌ను నడిపించకుండా ఇంగ్లాండ్ అడ్డుకోలేక పోయింది. 85వ నిమిషంలో మెస్సీ ప్లానింగ్‌తో ఎంజో ఫెర్నాండెజ్ గోల్ చేశాడు. ఇక ఇంజ్యూరీ టైమ్‌లో మెస్సీ ఆ మ్యాజిక్ పాస్‌తో ఇంగ్లాండ్ డిఫెన్స్‌ను గందరగోళంలో పడేస్తూ వచ్చిన ఆ బంతిని లౌటారో మార్టినెజ్ గోల్‌గా మలిచాడు. మెస్సీ గత రెండు మ్యాచ్‌ల్లో స్వయంగా గోల్ చేయకపోయినా, సహచరులకు అసిస్ట్‌లు అందించి మ్యాచ్ డిసైడర్‌గా నిలిచాడు. అర్జెంటీనా కేవలం లియోనెల్ మెస్సీపైనే ఆధారపడే జట్టు కాదని... ఫెర్నాండెజ్, మార్టినెజ్, అల్వారెజ్ వంటి యువ ఆటగాళ్లతో కూడిన ఛాంపియన్ల సైన్యమని గత మ్యాచ్‌లతో స్పష్టమైంది.

**ఛాంపియన్ టీమ్**

ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ తన స్థాయికి తగ్గ ఆటతీరుతో చెలరేగుతూ ఫైనల్ వరకు వచ్చింది. చాలా మ్యాచ్‌ల్లో ప్రత్యర్థి జట్టు ఆధిక్యం చాటినా చివరి క్షణాల్లో సరికొత్త ఛాంపియన్ ఆటతీరుతో గెలుస్తూ వస్తోంది. రౌండ్32లో కేప్ వెర్డే, ఆతర్వాత ఈజిప్ట్, క్వార్టర్ ఫైనల్లో స్విట్జర్లాండ్ జట్లు అర్జెంటీనాను గట్టిగానే ఢీకొట్టాయి. కానీ ఒత్తిడిని ఎలా జయించాలో తెలిసిన అర్జెంటీనా ప్రతిసారీ విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లోనూ అదే పునరావృతమవుతే మాత్రం అర్జెంటీనాకు రెండో కప్ ఖాయం.




# జపాన్ ఓపెన్ సెమీస్‌లో సింధు

## ఈసీజన్‌లో మూడో సెమీస్ * పత్యర్థి వాకోవర్

**టోక్యో, జులై 17:** భారత ఏస్ షట్లర్ పీవీ సింధు... జపాన్ ఓపెన్ సెమీ ఫైనల్స్‌కి దూసుకెళ్లింది. మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో జపాన్ స్టార్ ప్లేయర్ నొజోమి ఒకుహరాతో పీవీ సింధు తలపడాల్సి ఉంది. అయితే గాయంతో ఒకుహర వైదొలగడంతో సింధుకు వాకోవర్ లభించింది. దీంతో తొలిసారి జపాన్ ఓపెన్‌కు చేరుకుంది. ఈ సీజన్‌లో సింధుకు ఇది మూడో సెమీఫైనల్. దీనికి ముందు మలేషియా సూపర్100, ఆస్ట్రేలియా సూపర్ 500 ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో సెమీస్ వరకు వెళ్లింది. కాగా 2023 డెన్మార్క్ ఓపెన్ తర్వాత మళ్లీ మూడేళ్లకు సూపర్ 750 ఓపెన్ బ్యాడ్మింటన్ సెమీఫైనల్ చేరింది. రెండుసార్లు ఒలింపిక్ మెడలిస్ట్ అయిన సింధు... సెమీఫైనల్లో చైనాకు చెందిన చెన్ యుఫైతో తలపడనుంది. సింధు, యు ఫై ముఖాముఖిలో 6–8 తో ఉంది. సెమీఫైనల్లో యు ఫైపై గెలుపొందితే జపాన్ ఓపెన్ లో ఫైనల్ చేరిన తొలి భారత షట్లర్‌గా సింధు నిలవనుంది. కాగా భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీకి ప్రి క్వార్టర్ ఫైనల్లో చుక్కెదురైంది. ధృవ్ కపిల, తనీషా క్రాస్టో జోడీ 20–22, 17–21తోవరుస గేమ్‌ల్లో చైనా జోడీ చేతిలో పరాజయం పొందింది.



# విండీస్ దిగ్గజం గ్యారీ సోబర్స్ కన్నుమూత

**బార్బడోస్, జులై 17:** వెస్టిండీస్ దిగ్గజ ఆల్‌రౌండర్ సర్ గ్యారీ సోబర్స్(89) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత ఆరోగ్య సమస్యలతో బార్బడోస్‌లోని తన స్వగృహంలో మృతిచెందారు. క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమ ఆల్‌రౌండర్‌గా, అత్యంత ప్రతిభావంతుడైన క్రికెటర్‌గా సోబర్స్ పేరు గాంచారు. ఎడమచేతి వాటం పేస్‌తో పాటు ఆర్థడాక్స్, రిస్ట్‌స్పిన్ బౌలింగ్ కూడా సోబర్స్ చేయగలరు. 16వ ఏట ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ప్రవేశించిన సోబర్స్.. 1954 నుండి 1974 మధ్య వెస్టిండీస్ తరఫున 93 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 57.78 సగటుతో 8032 పరుగులు సాధించారు. అలాగే 34.03 సగటుతో 235 వికెట్లు పడగొట్టారు. 1958లో పాకిస్థాన్‌పై 365 పరుగులు చేశాడు.ఈ రికార్డును 1994లో బ్రియాన్ లారా అధిగమించాడు. కౌంటీల్లో మాల్కం నాష్ బౌలింగ్‌లో ఒకే ఓవర్‌లో ఆరు సిక్సర్లు కొట్టిన తొలి క్రికెటర్‌గా నిలిచాడు. పురుషుల క్రికెట్‌లో ఐసీసీ ఇచ్చే అత్యున్నత వార్షిక పురస్కారం సర్ గార్ఫీల్డ్ సోబర్స్ అవార్డు ఆయన గౌరవార్థం పెట్టబడింది. ఈ పురస్కారం అన్ని ఫార్మాట్లలో పురుషుల అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాడిని అందజేస్తారు. సోబర్స్ మృతి పట్ల ఐసీసీ, బీసీసీఐతో పాటు పలువురు క్రికెటర్లు సంతాపం తెలిపారు.

# రోహిత్ రిటైర్మెంట్ పక్కానా?



**లండన్, జులై 17:** ఇంగ్లాండ్‌తో లార్డ్స్ వేదికగా జరిగే మూడో వన్డేనే హిట్‌మ్యాన్ రోహిత్‌శర్మకు చివరి మ్యాచ్ కానుందని, అతని రిటైర్మెంట్ పక్కా అన్న వార్తలు మీడియాలో షికారు చేస్తున్నాయి. రోహిత్ రిటైర్మెంట్ సందర్భాన్ని ప్రత్యక్షంగా వీక్షి ంచేందుకు అతని తల్లిదండ్రులు గురునాథ్ శర్మ, తల్లి పూర్ణిమ శర్మ లండన్‌కు చేరుకున్నారని తెలు స్తోంది. అంతర్జాతీయ క్రికెట్‌లో తన భవిష్య త్తుకు సంబంధించిన ఈ విషయంపై రోహిత్‌కు ముందే అవగాహన ఉందని, అందుకే తన ఫేర్‌వెల్ మ్యాచ్ సమయంలో కుటుంబ సభ్యులు స్టేడియంలో ఉండేలా ఏర్పాట్లు చేసుకున్నాడని సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే దాదాపు రెండు దశాబ్దాల పాటు సాగిన ఈ రోహిత్ కెరీర్‌లో ఈ పరిణామం అత్యంత భావోద్వేగం తో ఉండడం ఖాయం.

2027 వన్డే ప్రపంచ కప్ దృష్ట్యా భవిష్యత్తు ప్రణాళికలను పరిగణన లోకి ఉంచుకొని, ఇంగ్లాండ్ పర్యటన తర్వాత వన్డే ఫార్మాట్‌లో రోహిత్‌ను ఎంపిక చేయకూడదని బీసీసీఐ సెలక్షన్ కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని రోహిత్‌కు మేనేజ్‌మెంట్ ఇప్పటికే వివరించిందని సమాచారం. 2027 వన్డే వరల్డ్ కప్ ప్లాన్స్ లో తన పేరు లేదని, ఆ టోర్నీ కోసం యువ క్రికెటర్లను ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు చెప్పారని తెలిస్తోంది. అయితే దీనిపై అటు బీసీసీఐ నుంచి కానీ, ఇటు రోహిత్ శర్మ నుంచి గానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన లేదు. ఈ ప్రచారాలకు లార్డ్స్‌లో ఆదివారం జరిగే మూడో వన్డేలో సమాధానం దొరికే ఛాన్స్ ఉంది.

# విరాట్ కోహ్లిని వెనక్కి నెట్టిన జో రూట్



**కార్డిఫ్, జులై 17:** రెండో వన్డేలో ఇంగ్లాండ్‌కు విజయాన్ని అందించిన జో రూట్..విరాట్ కోహ్లి రికార్డును అధిగమించాడు.ఛేజింగ్‌లో అజేయంగా 99 పరుగులతో నిలిచి రెండో వన్డేలో ఇంగ్లాండ్‌కు 4 వికెట్ల విజయాన్ని అందించాడు. ఈ క్రమంలో వన్డే లక్ష్యఛేధనలతో జో రూట్ 2వేల పరుగులకు పైగా చేసి.. అత్యధిక సగటు కలిగిన ప్లేయర్‌గా నిలిచాడు. విరాట్ కోహ్లిని వెనక్కి నెట్టి రెండో స్థానానికి చేరాడు. ఈ జాబితాలో టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని అగ్రస్థానంలో ఉన్నాడు. ధోని 75 ఇన్నింగ్స్‌ల్లో 102.71 సగటుతో 2876రన్స్ చేయగా..జోరూట్ 47ఇన్నింగ్స్‌ల్లో 91.59 సగటుతో 2473 రన్స్ చేశాడు. విరాట్ కోహ్లి 105 ఇన్నింగ్స్‌ల్లో 6235 రన్స్ సాధించగా, అతని సగటు 89.07. వన్డేల్లోకి తిరిగి వచ్చిన జో రూట్... భారత్‌తో సిరీస్‌లో చెలరేగి ఆడుతున్నాడు. తొలి వన్డేలో 76 పరుగులతో అజేయంగా నిలిచాడు. రెండో వన్డేలోనూ 99 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మొత్తంగా అజేయంగా 175 రన్స్ సాధించాడు.

234 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లండ్ ఆరంభంలోనే 2 వికెట్లు కోల్పోయినా, రూట్ నిలకడగా బ్యాటింగ్ చేస్తూ హ్యారీ బ్రూక్, సామ్ కరన్, జోస్ బట్లర్, విల్ జాక్స్‌లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పి ఇంగ్లాండ్‌ను విజయ తీరాలకు చేర్చాడు. 45వ ఓవర్ తొలి బంతికే అట్కిన్సన్ బౌండరీ కొట్టడంతో జో రూట్ 99 నాటౌట్‌గా నిలిచిపోయాడు. వన్డే చరిత్రలో 99 నాటౌట్‌తో అజేయంగా నిలిచిన తొలి ఇంగ్లండ్ బ్యాటర్‌గా రూట్ మరో రికార్డు నెలకొల్పాడు. అలాగే భారత్‌పై 1000 వన్డే పరుగులు పూర్తి చేసిన మూడో ఇంగ్లండ్ బ్యాటర్‌గా నిలిచాడు.




# రూ.7764 కోట్లతో లాభాల్లో జియో జోష్

**ముంబయి,జులై 17:** ముకేష్ అంబాని ఆధ్వర్యంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ తొలిత్రైమాసికంలో రూ.20,946 కోట్ల నికరలాభం ఆర్జించింది. గతఏడాది 26,994కోట్లతో పోలిస్తే నికరలాభం 22శాతం తగ్గింది. గత ఏడాది తొలి ప్రత్రైమాసికంలో ఏసియన్‌పెయింట్స్‌లో రూ.8924కోట్లు రిలయన్స్ తన వాటాలు విక్రయించడంవల్ల వన్‌టైమ్ లబ్దికింద లాభంలో వృద్ధిని చూపింది. ఆయిల్‌టు కెమికల్స్, రిటైల్, డిజిటల్ వ్యాపారాలు రాణించడంతో మెరుగైన ఫలితాలు కంపెనీ ప్రకటించింది.కంపెనీ రాబడులు 25శాతం వృద్ధిచెంది రూ.2.48 లక్షలకోట్లునుంచి 3.11లక్షల కోట్లకు పెరిగింది. రిలయన్స్ డిజిటల్ విబాగం జియో ఈసారి భారీ లాభాలునమోదుచేసింది.గతఏడాదితోపోలిస్తే 9శాతం వృద్ధితో రూ.7764 కోట్లు ఆర్జించింది. 12శాతం వృద్ధితో రూ.39,173 కోట్లు రాబడులు సాధించింది.సమీక్షా త్రైమాసికంలో ప్రతి కస్టమరునుంచి సగటు ఆదాయం రూ.215.6కి పెరిగితే సగటు డేటా వినియోగం నెలకు 43.7 జిబికి చేరిందని కంపెనీ ప్రకటించింది. ఈ త్రైమాసికంలోనే కంపెనీ 89 లక్షలమంది కొత్త చందాదారులను చేర్చుకోగలిగింది. జియో ఫైనాన్షియల్స్ షేర్లు ఇంట్రాడేలో ఆరుశాతంపెరిగింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబయి,జులై 17:** మిశ్రమ అంతర్జాతీయ సంకేతాలు ఉన్నప్పటికీ శుక్రవారం దేశీయ ఈక్విటీ మార్కెట్లు భారీ లాభాలతో ముగిశాయి. ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో బలమైన కొనుగోళ్లు నమోదవడంతో పాటు టెక్ మహీంద్రా, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ త్రైమాసిక ఫలితాలు అంచనాలకు మించి రావడం మార్కెట్లకు ఊతమిచ్చింది.రిలయన్స్ ఇండస్ట్రీస్ జూన్ త్రైమాసికఫలితాలపై నెలకొన్న సానుకూల అంచనాలు కూడా భారీ షేర్లలో కొనుగోళ్లను పెంచాయి.

మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు నష్టాల్లో ముగియడం వల్ల లాభాలు ప్రధానంగా లార్జ్‌క్యాప్ షేర్లకే పరిమితమైనట్లు స్పష్టమైంది.ఎస్అండ్‌పీ బీఎస్ఈ సెన్సెక్స్ 964.58పాయింట్లు పెరిగి 78,151.45 వద్ద ముగిసింది. నిఫ్టీ50 సూచీ 261.55పాయింట్లు ఎగసి 24,334.30వద్ద స్థిరపడింది. ఐసీఐసీఐ బ్యాంక్ షేరు 2.52 శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.48 శాతం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.55 శాతం లాభపడి నిఫ్టీ ర్యాలీకి ప్రధానంగా దోహదపడ్డాయి. విస్తృత మార్కెట్ బలహీనమేబీఎస్ఈ మిడ్‌క్యాప్ సూచీ 0.19 శాతం క్షీణించింది. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 0.76 శాతం పడిపోయాయి. బీఎస్ఈలో 1,722 షేర్లు లాభపడగా, 2,500 షేర్లు నష్టపోయాయి. 193 షేర్లు మార్పులేకుండా ముగిశాయి.రూపాయి, బంగారం, ముడి చమురువిదేశీ మారకద్రవ్య మార్కెట్లో డాలర్‌తో పోలిస్తే రూపాయి స్వల్పంగా బలపడింది. పాక్షికంగా మార్పిడి రేటున్న రూపాయి విలువ గత ముగింపు 96.4200తో పోలిస్తే 96.2800 వద్ద ట్రేడైంది.ఎంసీఎక్స్‌లో ఆగస్టు 5, 2026 డెలివరీ గోల్డ్ ఫ్యూచర్స్ 0.24 శాతం పెరిగి రూ.1,40,687 వద్దకు చేరాయి.అంతర్జాతీయ మార్కెట్లో సెప్టెంబర్ 2026 డెలివరీ బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 1.66 డాలర్లు (1.97 శాతం) పెరిగి 85.89 డాలర్లకు చేరుకుంది.

ఫెడరల్ బ్యాంక్ షేరు 6.55 శాతం ఎగిసింది. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ 2.99 శాతం లాభపడింది. తొలి త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ నికర లాభం రూ.830 కోట్లకు పెరిగింది. టెక్ మహీంద్రా 3.96 శాతం ఎగసింది. జూన్ 30తో ముగిసిన త్రైమాసికానికి కంపెనీ స్థిరమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. విప్రో షేరు 1.04 శాతం పడిపోయింది. కంపెనీ నికర లాభం 4.69 శాతం తగ్గి రూ.3,356.3 కోట్లుగా నమోదైంది.

అమల్ షేరు బలమైన త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో 20 శాతం అప్పర్ సర్క్యూట్‌ను తాకింది.సియట్ షేరు 7.28 శాతం క్షీణించింది. వీవర్క్ ఇండియా మేనేజ్‌మెంట్ షేరు 6.68 శాతం పడిపోయింది. ఇండోబెల్ ఇన్సులేషన్స్ షేరు 14.82 శాతం ఎగిసింది. సుందరం బ్రేక్ లైనింగ్స్ నుంచి మొత్తం రూ.14.75 కోట్ల విలువైన నాలుగు దేశీయ ఆర్డర్లు పొందినట్లు కంపెనీ వెల్లడించింది. పాలీక్యాబ్ ఇండియా షేరు 3.99 శాతం క్షీణించింది. కాలిబర్ మైనింగ్ అండ్ లాజిస్టిక్స్ ఐపీఓకు తొలి రోజే మంచి స్పందన లభించింది. శుక్రవారం సాయంత్రం 4:36 గంటల నాటికి ఎన్ఎస్ఈ గణాంకాల ప్రకారం, ఆఫర్ చేసిన 78.35 లక్షల షేర్లకు గాను 92.02 లక్షల షేర్లకు బిడ్లు వచ్చాయి. దీంతో ఇష్యూ 1.17 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది.ఈ ఐపీఓ జూలై 17న ప్రారంభమై జూలై 21న ముగియనుంది. ఒక్కో షేరు ధర బ్యాండ్‌ను రూ.402 నుంచి రూ.424 మధ్య నిర్ణయించారు.

# రూ.12వేల కోట్ల నిధుల సమీకరణకు ఎన్టీపీసీ

**న్యూఢిల్లీ,జులై 17:** ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎన్టీపీసీ రూ.12వేల కోట్ల వరకు నాన్‌కన్వర్టిబుల్ డిబెంచర్ల జారీ ద్వారా నిధులు సమీకరించే ప్రతిపాదనను ఈ నెల 24న జరిగే బోర్డు సమావేశంలో పరిశీలించనుంది. ఈ మేరకు సంస్థ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు సమాచారం అందించింది. జూన్ 30 ముగిసిన తొలి త్రైమాసికానికి సంబంధించిన ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను కూడా ఆడిట్ కమిటీ సమీక్ష అనంతరం ఇదే సమావేశంలో బోర్డు ఆమోదించనుంది. నిధుల సమీకరణలో భాగంగా భద్రత కలిగిన లేదా భద్రతలేని, రీడీమ్ చేయగల, పన్ను విధించే లేదా పన్ను మినహాయింపు కలిగిన, క్యుములేటివ్ లేదా నాన్‌క్యుములేటివ్ నాన్‌కన్వర్టిబుల్ డిబెంచర్లు జారీ చేయాలని సంస్థ ప్రతిపాదించింది. మొత్తం సమీకరణ పరిమితి రూ.12వేల కోట్ల వరకు ఉండనుంది. ఈ ప్రతిపాదనకు కంపెనీ రానున్న వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారుల ఆమోదం అవసరమని ఎన్టీపీసీ వెల్లడించింది. దేశంలో అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి సంస్థగా ఉన్న ఎన్టీపీసీ ప్రస్తుతం



సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తితో పాటు పునరుత్పాదక ఇంధన రంగంలోనూ భారీ పెట్టుబడులు పెడుతున్నందున మూలధన అవసరాలకోసం ఈ నిధుల సమీకరణ చేపడుతోంది.

ఈ ఏడాది ప్రారంభంలో, విద్యుత్ గ్రిడ్‌కు మరింత సౌలభ్యం కల్పించేందుకు కేవలం 25 శాతం లోడ్‌తో కూడా పనిచేసే సబ్‌క్రిటికల్ బొగ్గు ఆధారిత విద్యుత్ యూనిట్లను పునరుద్ధరించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు ఎన్టీపీసీ తెలిపింది. జలవిద్యుత్, గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి, బ్యాటరీ నిల్వ సామర్థ్యం తగిన స్థాయిలో లేకపోవడంతో గ్రిడ్ సమతుల్యత బాధ్యత ప్రధానంగా బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలపైనే ఉందని కంపెనీ పేర్కొంది. ఎన్టీపీసీకి చెందిన మొత్తం థర్మల్ విద్యుత్ ప్లాంట్లు విద్యుత్ డిమాండ్ తక్కువగా ఉన్న సమయంలో కూడా కనిష్ఠంగా 55 శాతం లోడ్‌తో పనిచేసే సాంకేతిక సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని, గత మే నెలలో ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ రూ.ఐదువేల కోట్ల వరకు ఎన్‌సీడీల ద్వారా నిధులు సమీకరించేందుకు ఆమోదం తెలిపింది.

డేటా సెంటర్స్తో కలిసి సంయుక్త సంస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ నాలుగో త్రైమాసికంలో నికర లాభం వార్షిక ప్రాతిపదికన 15.5 శాతం తగ్గి రూ.197 కోట్లకు చేరగా, ఆదాయం మాత్రం 46.7 శాతం పెరిగి రూ.912.6 కోట్లకు చేరింది.ఇక నిధుల సమీకరణ ప్రతిపాదన ప్రకటనకు ముందు, ఎన్టీపీసీ షేరు ఎన్ఎస్ఈలో 0.16 శాతం క్షీణించి రూ.341.90 వద్ద ముగిసింది.




# ఫెడరల్ బ్యాంకు లాభాలు రూ.1177 కోట్లు

**ముంబై,జులై 17:** ప్రైవేట్ రంగ ఫెడరల్ బ్యాంక్ తొలి త్రైమాసికంలో నికరలాభాన్ని పెంచుకోవడంతో బ్యాంక్ భవిష్యత్ రుణ వృద్ధి, నికర వడ్డీ మార్జిను, ప్రొవిజనింగ్ ధోరణి, యాజమాన్యం ఇచ్చిన మార్గదర్శకత్వంపై పెట్టుబడిదారులు దృష్టిసారించారు.ఎన్ఎస్ఈలో ఫెడరల్ బ్యాంక్ షేరుధర రూ.326.60 వద్ద గత ముగింపుతో పోలిస్తే దాదాపు 5 శాతం పెరిగి రూ.341.50 వద్ద ట్రేడైంది. జూన్ త్రైమాసికంలో ఫెడరల్ బ్యాంక్ రూ.1,177 కోట్ల నికర లాభం నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన రూ.862 కోట్లతో పోలిస్తే ఇది 36.6 శాతం వృద్ధి.ఎన్ఐఐ అంచనాలను మించిబ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 26.1 శాతం పెరిగి 2,946 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే కాలంలో ఇది 2,337 కోట్లు. మార్కెట్ అంచనా రూ.2,851 కోట్లు కాగా, బ్యాంక్ దానిని అధిగమించింది. ప్రొవిజన్లు తగ్గింపు బ్యాంక్ ప్రొవిజన్లను గత ఏడాది రూ.400 కోట్ల నుంచి రూ.317 కోట్లకు తగ్గించింది. మరోవైపు పన్ను వ్యయం రూ.294.4 కోట్ల నుంచి రూ.402.7 కోట్లకు పెరిగింది. స్థూల ఎన్‌పీఏ నిష్పత్తి 1.62 శాతం నుంచి 1.52 శాతానికి తగ్గింది.నెట్ ఎన్‌పీఏ నిష్పత్తి 0.20 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గింది. ప్రొవిజన్ల తగ్గింపు, ఎన్‌పీఏ నిష్పత్తుల మెరుగుదల బ్యాంక్ రుణ బుక్ నాణ్యత బలపడుతున్నట్లు సూచిస్తున్నాయని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఫెడరల్ బ్యాంక్ షేర్లు గత 12 నెలల్లో 61 శాతానికి పైగా లాభపడ్డాయి.ఈ ఏడాది ఇప్పటివరకు 28 శాతానికి పైగా పెరిగాయి.

# ఆర్‌బీఎల్ బ్యాంక్ తొలి త్రైమాసిక లాభం 26.6 పెరుగుదల

**ముంబై,జులై 17:** ప్రైవేట్ రంగ ఆర్‌బీఎల్ బ్యాంక్ తొలి త్రైమాసికంలో నికర లాభం 26.6 శాతం పెరిగి రూ.254 కోట్లకు చేరుకుంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఈ లాభం రూ.200 కోట్లుగా ఉంది.బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 12 శాతం పెరిగి రూ.1,654 కోట్లకు చేరుకుంది. నిర్వహణలాభాలు 31.3శాతం పెరిగి రూ.923 కోట్లకు చేరగా, గత ఏడాది ఇదే కాలంలో ఇది రూ.703 కోట్లుగా నమోదైంది. బ్యాంక్ ప్రొవిజన్లు వార్షిక ప్రాతిపదికన రూ.442 కోట్ల నుంచి రూ.599 కోట్లకు పెరిగాయి.

త్రైమాసిక ప్రాతిపదికన చూస్తే గత త్రైమాసికంలోని రూ.678 కోట్లతో పోలిస్తే తగ్గాయి. ఆస్తుల నాణ్యత కూడా మెరుగుపడింది. గ్రాస్ ఎన్‌పిఎ గత త్రైమాసికంలోని 1.45 శాతం నుంచి 1.30 శాతానికి తగ్గగా, నెట్ ఎన్‌పీఏ 0.39 శాతం నుంచి 0.37 శాతానికి తగ్గింది. బ్యాంక్ నెట్ ఇంటరెస్ట్ మార్జిన్ మాత్రం 4.41 శాతం నుంచి 4.13 శాతానికి తగ్గింది. అంటే 28 బేసిస్ పాయింట్లు క్షీణించింది. బ్యాంక్ డైరెక్టర్ల బోర్డు డెట్ ఇన్‌స్ట్రుమెంట్ల ద్వారా రూ.10వేల కోట్ల వరకు నిధులు సమీకరించేం దుకు ఆమోదం తెలిపింది. అలాగే మొత్తం రుణ పరిమితిని రూ.40,000 కోట్ల వరకు పెంచేందుకు కూడా అనుమతి ఇచ్చింది.

ఎమిరేట్స్ ఎన్‌బీడీ ప్రతినిధులకు బోర్డులో స్థానంఎమిరేట్స్ ఎన్‌బీడీ కొనుగోలు ప్రక్రియ తర్వాత ఎన్బీడీ ప్రతినిధులను బ్యాంక్ బోర్డులో నియమించాలని ప్రతిపాదించింది. ఇందులో సూర్యనారాయణన్ సుబ్రహ్మణియన్‌ను స్వతంత్ర డైరెక్టర్‌గా, షేన్ కీత్ నెల్సన్, పాట్రిక్ జాన్ సుల్లివన్‌లను నాన్‌ఇండిపెండెంట్ డైరెక్టర్లుగా నియమించనున్నట్లు వెల్లడించింది.






# పూనావాలా ఫిన్‌కార్ప్ నికరలాభం రూ.308 కోట్లు

**ముంబై,జులై 17:** పూనావాలా ఫిన్‌కార్ప్ తొలి త్రైమాసికం ఆదాయంలో బలమైన వృద్ధి, మార్జిన్ల మెరుగుదల, ఆస్తుల నాణ్యత స్థిరంగా కొనసాగడం వల్ల కంపెనీ నికర లాభం గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే దాదాపు ఐదు రెట్లు పెరిగింది. రూ.308 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో రూ.62.6కోట్లు మాత్రమే. వరుస త్రైమాసిక ప్రాతిపదికన కూడా మార్చి త్రైమాసికంలోని రూ.255 కోట్ల నుంచి లాభం పెరిగింది.కంపెనీ మొత్తం ఆదాయం సంవత్సర ప్రాతిపదికన 77.8శాతం పెరిగి 2,337 కోట్లకు చేరుకుంది.గతఏడాది ఇదే కాలంలో ఇది 1,314 కోట్లు. 2026 జూన్ 30నాటికి కంపెనీ అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ 67,054 కోట్లుగా నమోదైంది. నెట్ ఇంటరెస్ట్ ఇన్‌కమ్ వరుస త్రైమాసికంతో పోలిస్తే 10.9 శాతం పెరిగి రూ.1,415 కోట్లకు చేరుకుంది. నెట్ ఇంటరెస్ట్ మార్జిన్ కూడా 9.05 శాతం నుంచి 9.10శాతానికి మెరుగుపడింది. ప్రీప్రొవిజన్ ఆపరేటింగ్ ప్రాఫిట్ 12.9 శాతం పెరిగి రూ.785 కోట్లకు చేరుకుంది. లాభదాయకత సూచికల్లోనూ కంపెనీ పురోగతి సాధించింది. రిటర్న్ ఆన్ అసెట్స్ గత త్రైమాసికంలోని 1.81 శాతం నుంచి 1.98 శాతానికి పెరగగా, గతఏడాది ఇదేకాలంలో ఇది0.68శాతంగాఉంది. ఆస్తుల నాణ్యత కూడా మరింత మెరుగుపడింది. స్థూల నిరర్థక ఆస్తులు 1.44శాతం నుంచి 1.37 శాతానికి,నెట్ నిరర్థక ఆస్తులు0.74శాతం నుంచి 0.70శాతానికి తగ్గాయి.కంపెనీ రుణ పుస్తకంలో స్టేజ్1 ఆస్తుల వాటా 97.6 శాతానికి పెరిగింది. కంపెనీ సెక్యూర్డ్ అన్‌సెక్యూర్డ్ రుణాల నిష్పత్తి 53:47గా కొనసాగింది. పూనావాలా ఫిన్‌కార్ప్ మూలధన పరంగా కూడా బలమైన స్థితిలో ఉంది. కంపెనీ క్యాపిటల్ అడిక్వసీ రేషియో 19.46 శాతం, జూన్ 30 నాటికి కంపెనీ వద్ద రూ.4,012 కోట్ల లిక్విడిటీబఫర్ ఉంది.రుణాల సమీకరణ వ్యయం 7.72 శాతానికి చేరుకుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.